Vol. III
No. 6

7th March, 1980.
(Friday)
17 Phalgun, 1901 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	Pages
Oral Answers to Questions.	.. 509
Short Notice Questions and Answers.	.. 536
Matters Under Rule 329 :	
re : (1) Mis-appropriation in Purchase of Books in connection with the International Year for Children in Guntur District.	.. 538
re : (2) Agitation by the Students of Post-Graduate Centre, Anantapur.	.. 541
re : (3) Boycotting Examinations by Girl Students of Osmania University as a protest against in-human behaviour of Students against them on Holi Festival.	.. 544
re : (4) Strike by the Workers of Singareni Collieries demanding Regularisation of their Services.	.. 549
Business of the House.	.. 551
Calling Attention to Matters of Urgent Public Importance:	
re : (1) Non-availability of Drinking Water in Bobbili Municipality.	.. 552
re : (2) Serving of Notice by the National Tobbacco Company to the Workers, reducing their Wages.	.. 554

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1981

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Eighteenth Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 7th March, 1980.

The House met at Half-past Eight of the Clock.

(MR. SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS.

Legal Aid to the Poor

205—

*4665 Q.-Sarvasri K B. Siddaiah (Puttur), A. Venkateswarlu (Vinukonda) and V. Sobhanadreeswararao (Vuyyur):— Will the Minister for Agriculture and Law be pleased to state:

(a) whether there is any proposal to constitute Legal Aid and Advice Boards at the State, District and Taluk levels to provide free legal aid advice to the poor and weaker sections;

(b) the time by which the Boards are likely to be constituted;

(c) the proposed names of the Members of the boards; and

(d) the amounts that are likely to be given to the Boards at each level;

వ్యవసాయ మరియు న్యాయశాఖ మంత్రి (శ్రీ వై. వెంకటరావు):—

(ఎ) అవునండి.

(బి, సి, డి) ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ కె. బి. సిద్దయ్య :—అధ్యక్షా, ప్రభుత్వానికి గవర్నమెంటు ప్లీడరు 8-30 a.m. వున్నట్లుగానే బలహీనవర్గాలవారి కేసులు తీసుకునేదానికి బలహీనవర్గాల నుండి ఇంటరెస్టు వున్న ఏడ్వొకేట్స్‌ను తాలూకా స్థాయిలో పర్మనెంటుగా ఎపాయింటు చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా ?

శ్రీ వై. వెంకటరావు :—ఉంది. 66వ సంవత్సరములోనే రూల్సు ఫ్రేం అయినవి. 1-4-78 నుండి కొత్త రూల్సు వచ్చినవి. ఏడ్ అండ్ ఎడ్వయిస్ అని. కోర్టుకు వస్తే ఏడ్ వుంటుంది, బయట ఎడ్వయిస్ వుంటుంది. డిస్ట్రిక్టు కమిటీ వుంది, తాలూకా కౌన్సిల్‌ను ఫార్మ్ చేసే వుద్దేశముతో రూల్సు ఫ్రేం చేయడం

*An asterisk before the name indicates confirmation by the Member.

జరిగింది. అయితే హైకోర్టు నుండి వాటిని రివైజ్ చేయమని చెప్పడం వల్ల ఆగింది. గత సంవత్సరం రెండు లక్షల 40 వేలు ఇందుకుగాను కేటాయించడం జరిగింది.

శ్రీ పూల సుబ్బయ్య :—'డి'కి సమాధానము ఇస్తూ అది ఆలోచనలో వుంది అన్నారు. ఇటీవల కేంద్ర న్యాయ శాఖ మంత్రిగారు మన స్టేటు గవర్నమెంటు కొంత ఎమౌంట్ కేటాయిస్తే కేంద్రము నుండి మ్యాచింగ్ గ్రాంటు ఇస్తామన్నారు. చీఫ్ జస్టిస్ గారు కూడ 25 లక్షలు కేటాయింపు చేయిస్తే కేంద్రము నుండి 25 లక్షలు వచ్చేట్లు చూస్తామని చెప్పడం జరిగింది పేపర్లో చదివాము. మంత్రివర్యుల దృష్టికి రాలేదా?

శ్రీ వై. వెంకటరావు :—తప్పనిసరిగా దృష్టికి వచ్చింది. కేంద్ర లా మినిస్టరుగారు మాట్లాడారు. మనం ఎంత ప్రొవైడ్ చేస్తే అంత వారు ప్రొవైడ్ చేస్తామనేది ఇంతకు ముందే జరిగింది. ఇంతకు ముందు ఎలాట్‌మెంటు జరిగింది. ఏది ఏమైనా గౌరవ సభ్యులు చెప్పింది దృష్టిలో పెట్టుకొని-లీగల్ ఏడ్ టు ది పూర్ ఈజ్ ది రెస్పాన్సిబులిటీ ఆఫ్ ది గవర్నమెంటు—తప్పనిసరిగా చేయాలని వుంది, త్వరితగతిని చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి) :—అధ్యక్షా, లీగల్ ఏడ్ టు ది పూర్ అనేది సోషల్ జస్టిస్ ఎచీవ్ చేసేటటువంటిది. కేంద్ర లా మినిస్టరు శివశంకర్ గారు చెప్పారు. లీగల్ ఏడ్ ఇస్తామన్నారు. ఇంతవరకు ఎంత ఎలాట్ చేశారు? ఎంత వుపయోగించారు, ఎంత మిగిలింది, ఎంత ల్యాప్స్ అయింది? కేటాయించిన ఎమౌంటు ఎలా స్పెండ్ చేయబోతున్నారు?

శ్రీ వై. వెంకటరావు :—66 నుండి కూడ జరుగుతున్నది. ఒక సంవత్సరం 88 వేలు కేటాయించారు, తరువాత లక్ష, ఇట్లా కేటాయింపులు ఎక్కువ చేస్తూ రావడం జరిగింది. గత సంవత్సరం రెండు లక్షల 40 వేలు కేటాయించడం జరిగింది రూల్సు రివైజ్ చేయవలసిన అవసరం ఏర్పడింది. హైకోర్టు జడ్జిని ఒక ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా వేయాలంటే హైకోర్టు ఒప్పుకోలేదు. దాని గురించి చర్చలు జరుగుతున్నాయి. ఎక్కువ డబ్బు ఎలాట్ చేసి ఖర్చు పెట్టాలని వుంది. వచ్చే సంవత్సరానికి ఇంతకన్నా ఎక్కువ ఎలాట్‌మెంట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఖర్చు పెట్టలేదు. 2 లక్షల 61 వేలు అట్లాగే వుంది.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి (విశాఖపట్నం-II):—అధ్యక్షా, పేదలకు న్యాయ సహాయం అనేది ఐటెమ్ క్రింద వుంది. న్యాయ సలహాల గురించి అడిగితే ఎవరు ఇవ్వడం లేదు. ఏడ్వొకేట్సు సక్రమంగా హాజరు కావడం లేదు. ఫీజు సక్రమంగా చెల్లిస్తున్నారా? ఫీజు తీసుకొని సలహాలు ఇవ్వనప్పుడు అతని మీద చర్య తీసుకోడానికి అవకాశం వుందా. సరైన ఫీజు చెల్లించి తగిన సహాయం ఇవ్వగలమని మంత్రిగారు హామీ ఇస్తారా?

శ్రీ వై. వెంకటరావు :—క్రింది లెవలలో ఎక్స్ అఫిషియోస్ నామినేటెడ్ గాకుండా లెజిస్లేటర్సు కొంత మంది వుంటున్నారు షెడ్యూల్ కాస్టు, షెడ్యూల్డ్ ట్రైబ్స్, వుమెన్, లీగల్ ఎకాడమీస్‌కు సంబంధించిన వారు, ఇట్లా అన్ని వాక్స్ ఆఫ్ లైఫ్ నుండి తీసుకొని ఆ కమిటీని కట్టుదిట్టంగా ఏర్పాటు

చేసి బాగా అమలు జరపాలనే వుద్దేశముతో చేస్తున్నాము. గౌరవ సభ్యులు చూపిన ఆవేదన, పట్టుదల, మాకూ వున్నాయి.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) :—తాలూకా లెవలులో వున్న లీగల్ ఏడ్ కమిటీలో శాసనసభ్యులు ఎవరు లేరు. శాసనసభ్యులు వుండేట్లు అన్ని రాజకీయ పార్టీల వ్యక్తులు వుండేట్లు చూస్తారా?

శ్రీ వై. వెంకటరావు:—తాలూకాలో నాన్ అఫీషియల్ నామినేటెడ్ మెంబర్స్ representing the Scheduled Castes, or Scheduled Tribes, a representative from Legal Academic Community, a Member of the Taluk Bar Association, a Lawyer to be recommended by the Executive Chairman in consultation with the Chairman, a Lady and Social Worker.. వారు అడిగినట్లు పై స్థాయిలో వున్నారు, క్రింది స్థాయిలో లెజిస్లేటర్స్ లేరు. అవసరమైతే ఆలోచన చేసి తప్పకుండా చూస్తాం.

శ్రీ కె.బి. సిద్దయ్య :—వాస్తవానికి ఇచ్చే డబ్బుకు కేసుల సంఖ్యకు ఎలాంటి సంబంధం లేదు. కేసులు చాలా అధికంగా వున్నాయి, చాలా ఇబ్బంది వుంది. తహసిల్దారు, కలక్టరు స్వాధీనములో డబ్బు పెట్టారు. ఏ కేసుకు ఎంత ఇవ్వాలనేది సక్రమంగా వారికి తెలియదు. ఈ విధంగా ఏదో కొంత ఫండు ఇచ్చి ఇన్ని కేసులు చూశామనే కంటే గవర్నమెంటు ఏడ్వొకేటు మాదిరిగా బలహీన వర్గాలవారి కేసులు చూచేదానికి న్యాయవాదులను ప్రభుత్వం ఎపాయింటు చేస్తే ఏ బాధ వుండదు. వారికి న్యాయం జరుగుతుంది. ఎపాయింటు చేసేవరకు ఫండ్సును రెవిన్యూవారి స్వాధీనంలో గాకుండా జిల్లా స్థాయిలో డిస్ట్రిక్టు జడ్జి క్రింద తాలూకా స్థాయిలో మున్సిఫ్ మేజిస్ట్రేట్ క్రింద పెడితే బాగుంటుంది. అది పరిశీలన చేస్తారా?

శ్రీ వై. వెంకటరావు :—ఫండ్స్ ఎలాట్‌మెంటుకు సంబంధించి స్టేటు బోర్డు వుంది. They will supervise the work of the District Committees and laying down of the policies, direction to the District Committees and discharging the functions at the State level... యివి అన్ని స్టేటు లెవలు బోర్డు పెట్టుకున్నది. రూలు 22 ప్రకారం means test, prima-facie test and purpose test are there. పదివేల రూపాయలవరకు కేసుకు ఇవ్వడానికి వుంది. అందుకని తహసిల్దార్లు, ఆర్.డి.ఓ.లు కలక్టర్లకు గాకుండా జ్యుడిషియల్ ఆఫీసర్స్‌కు ఎంట్రీస్టు చేస్తే బాగుంటుంది, వారికి బాగా తెలుస్తుంది వారికి ఎంట్రీస్టు చేయాలనే వుద్దేశం వుంది.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):—అడిగిన ఉపప్రశ్నకు అవును, కాదు అని సమాధానం చెబితే ఉపయోగం కాని చెప్పిన సమాధానం తిరిగి చదవడంవల్ల లాభం లేదు. లీగల్ ఎయిడ్ కమిటీలలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను వేసి తాలూకా లెవెల్‌లో కాని క్రింది లెవెల్‌లో కాని ఏర్పాటుచేస్తారా? పెద్యూల్డు కాస్టువారికి ఇచ్చాము, ఇంకొకరికి ఇచ్చాము అని సమాధానం చెప్పడం సరైన సమాధానం కాదు. 8-40 a. m.

శ్రీ వై. వెంకట్రావు:—గౌరవసభ్యులు ఓంకార్ గారు లెజిస్లేటర్సుకు కూడా అవకాశం ఇస్తారా అని అడిగారు. అది కూడా పరిశీలనచేసి వీలుంటే చేస్తాము అన్నాను. రాజకీయ పక్షాలకు దానిలో అవకాశం లేదని మనవి చేస్తున్నాను.

Production of More Oil-Seeds and Pulses in 1979-80.

206—

*5256 Q.—Sri Ch. Vithal Reddy (Narsapur):—Will the Minister for Agiiculure and Law be pleased to state:

(a) whether it is a fact the Central Government has made suggestions to the State Government for producing more oil-seeds and pulses in 1979-80; if so, the particulars of those suggestion;

(b) the steps token and to be taken by the State Government in pursuance of the suggestions made by the Central Government in the said directions; and

(c) the particulars of increase in the production of oil seeds and pulses as suggested by the Central Government?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ వై. వెంకట్రావు) :—

(ఎ.) (బి.) (సి.) సమాధానం సభాసమక్షంలో ఉంచబడింది.

Paper Placed on the Table vide L.A.Q. No. *5256

(a): The Government of India made the following suggestions for increasing production of oil-seeds and pulses during 1979-80:

Oil-Seeds

(1) To identify the major causes for low yields like, poor plant population, improper irrigation and inadequate pest control etc. and to rectify the defects.

(2) Introduction of improved technology like inter cropping and mixed cropping under trainfed situations and introduction of other improved technology based on research work done by Agricultural Universities and All-India Co-ordinated Research Project of ICAR.

(3) Package Approach :

(i) By arranging supplies of quality seeds through State Seeds Corporation.

(ii) Regulating water management under Warabandi System in New Irrigated Command Areas.

(iii) Application of phosphatic fertilisers.

(iv) Application of Rhizobium Culture.

(4) Additional Area Approach:

To bring more and more areas under oil-seeds particularly Groundnut in the New Irrigated Command Project Areas.

(5) Supply of Credit and Subsidies:

To arrange for timely and quick supply of loans and subsidies particularly to Small and Marginal Farmers.

(6) Post Harvest Technology:

To arrange for assured marketing at a remunerative price and also for proper storage of surplus produce specially for insulating farmers from losses due to spot sales at low prices.

Pulses

I. (1) Package Approach :

The following package of practices have to be followed to increase the production of pulses.

(1) Use of improved varieties of seeds.

(2) Popularisation of application of Rhizobium culture.

(3) Popularisation of application of phosphatic fertilisers.

(4) Timely plant protection measures.

II. Area Approach:

Effective implementation of improved practices and management for coverage of areas under rainfed and irrigation conditions.

III. Additional Area Approach :

Bringing additional areas under pulses is an important means of production. Intercropping under irrigated and rainfed conditions are the two methods through which additional area programme could be pushed.

IV. Demonstrations:

Pulses demonstrations have to be organised in cultivators holdings to demonstrate the efficacy of adoption of package practices in increasing the yield per hectare.

V. Periodic training to Field Staff.

(b): Suitable measures have already been taken by the State Government for increased production of Oil-seeds in general and with particular reference to the suggestions made by Government of India and they are briefly given as follows :—

I. Action Plan for Andhra Pradesh for 1979-80 :

Oil-seeds crops occupy nearly 15% of the total cultivated area in State of which nearly 80% of area is under rainfed conditions.

Among the Oil-seeds crops Groundnut and Caster are most important accounting for nearly 70% of the area and production in

State, and it is proposed to increase the area and per hectare yields duly identifying the constraints for low yields and adopting suitable remedial measures as part of the strategy for increasing the production.

II. Major Constraints in Increasing Production:

(i) Non availability of suitable short duration, high yielding drought resistant varieties.

(ii) Limitation of adequate and sustained seed production programme.

(iii) Lack of organisation marketing arrangements.

(iv) Instability in the localisation and water management programmes in Command areas.

III. Strategy for Increasing Area and production of Oil-seeds (Groundnut and Caster) in the State :

(1) The following general measures to rectify the major causes for low yields have been undertaken in respect of all Oil-seed crops.

(a) To increase the plant population with the use of graded and good quality seed at higher seed rate per hectare has been recommended.

(a) To prevent losses due to pest and diseases, timely plant protection measures with pre-treatment of seed has been arranged.

(c) To avoid moisture stress for the crop, protective irrigation wherever feasible has been recommended.

(2) The following special programmes have been undertaken in respect of Groundnut and Castor crops which are major Oil-seeds crops in the state.

Groundnut

(1) Improved Seed Production and Distribution:

In view of inadequate supply of Breeder Seed it is proposed to take up further multiplication of Breeder Seed (A sort of recyling) received from Andhra Pradesh Agricultural University into Stage I and Stage II development before its release as Foundation Seed to the Andhra Pradesh State Seed Development Corporation for product of Certified Seed, starting from 1979-80. Thus it is proposed to cover 2-5% of normal areas with improved Seed every year.

The cost of production of Breeder Seed by Andhra Pradesh Agricultural University will be met from the funds under the Centrally Sponsored Schemes, while the cost of production of Stage I and Stage II Seed will be met from the State Seed Production Schemes.

However it is found quite essential and expedient to strengthen the Breeder Seed production set-up in Andhra Pradesh Agricultural University to Caster to the requirements of the Department and to sustain the production trends in the State.

(2) Package Approach:

By organising intensive and special campaign for package approach it is proposed to cover 4,16,000 hectares under Groundnut with special staff available under the two Centrally Sponsored Schemes operating in four districts of the State, while the programme will be implemented by normal staff in other districts.

(3) Additional Area Approach:

With the strict implementation of localisation and water regulation system in the Command Areas of State it is proposed to extend groundnut cultivation (Irrigated) from 2,00,000 hectares during 1978-79, to 3,13,000 hectares during 1979-80 depending on the area development and conditions suitable for light irrigation required for a successfull crop of Rabi/Summer Groundnut.

(4) Introduction of Improved Technology:

The following improved package of practices are recommended for successfull groundnut crop:

(i) Poor yields due to poor quality seed and wide spacing is proposed to be rectified by insisting on use of better quality and graded seed with optimum spacing and higher seed rate to maintain optimum population.

(ii) Seed treatment with Captan, Thiram and Rhizobium culture for improving crop growth.

(iii) Application of phosphatic fertilisers (Super Phosphate in light soils and D.A.P. in heavy Soils).

(iv) Timely plant protection measures.

(v) Adoption of mixed crop under rainfed conditions.

(5) Improved Irrigation System:

As there is great potential for increasing the area and production Groundnut substantially under irrigation project areas, special efforts are being made to regulate the water supply system (Warabandi system) for efficient use of land and water for successful cropping of Rabi/Summer Groundnut.

6. Pest Proofing:

Pest surveillance with timely plant protection measures specially on Area Basis, is considered an important strategy for pest proofing of Groundnut Crop.

The services of Plant Protection Staff of Department and assistance of Agro-Industries Corporation and other agencies are being made use of as a scientific approach for the pest problems duly organising intensive pest control campaigns at times of pest outbreaks.

7. Supply of Credit and Subsidies:

The farmers raising Groundnut crop are also eligible to get loans on priority basis particularly in irrigation Command Areas. Adequate arrangements are being made to meet the Credit requirements regarding subsidies made available to the farmers the various subsidies provided particularly to the small and marginal farmers under the Centrally Sponsored the small and marginal farmers under the Centrally Sponsed and State Sponsored Schemes like D.P.A.P., S.F.D.A. and I.R.D. programmes, are made use of for the oil-seeds schemes as well.

8. Application of Chemical and Microbial Fertilisers:

The efficiency and importance of chemical fertilisers particularly the phosphatic fertilisers and use of Rhizobium culture to groundnut crop have been constently taught farmers through wide publicity and through Training Centres in State with a view toachieve enhanced yields at optimum expenditure.

9. Post Harvest Technology:

Assured market at remunerative prices for groundnut is always posting a major problem in the State due to frequent fluctuations in market. Efforts are made to remedy the situation by means of purchase and storage on Government account to the extent feasible and duly taking advantage of the Rural Development Storage Schemes.

Advance announcement of support price of Rs. 250 per quintal of groundnut would enthuse the farmers to go for Groundnut production in preference to other more remunerative crops.

CASTOR

1. Improved Seed Production and Seed Distribution :

With a view to maintain purity to each variety by keeping the required isolation distances the techniques of "single variety seed villages are being organised in the important Castor growing districts of State.

Due to high degree of cross pollination in Castor crop and inadequate supply of Breeders Seed from Andhra Pradesh Agricultural University, the coverage of even 10% of normal area with improved seed has been a difficult task for the Department therefore it is proposed to take up a sort of recyling by multiplication of Breeders Seed into Stage I and Stage II Castor Seed in the State Farms starting from 1979-80 thereof achieving atleast 10% of increase in area and production every year and with the help of State Seed Corporation.

2. Additional Area Approach and Package Approach :

Arrangements are made for extending Castor cultivation to the New Areas whenever possible, and also for intensive adoption of the improved package of practices as follows:

(i) Use of good quality and graded seed with heavy seed rate to maintain optimum population.

(ii) Seed treatment with fungicides.

(iii) Application of phosphatic fertilisers.

(iv) Timely plant Protection measures.

(v) Mixed cropping under rainfed conditions.

3. Pest Proofing:

"Castor Semilooper" is a common and endemic pest on Castor in the State. In addition to the chemical control the Biological Control of Semilooper pest is widely adopted in the State. There are five Biological Control Laboratories functioning in State and it is proposed to establish twenty more such laboratories in VI Plan period.

4. Supply of Credit and Subsidies :

Farmers growing Castor Crop are also eligible for crop loans on priority basis and arrangements are being made to meet the requirements in each Castor growing districts. The various subsidies available under Centrally sponsored and State Sponsored Schemes like DPAP., SFDA., and LRD programme etc. and also made use of particularly in favour of the small and marginal farmers.

5. Pest Harvest Technology :

Due to frequent fluctuations in the Market, the Castor growers are also affected at the harvesting time and hence advance announcement of a remunerative support price will go a long way in encouraging the Caster growers for sustained and increased production.

OTHER OIL-SEEDS CROPS

Arrangements are being made on similar lines for extension and intensive production of other oil-seeds crops of Sesamum, Safflower and sunflower with similar additional area approch and package approach programmes.

PULSES

(1) Improved and short duration varieties are being supplied to farmers through A.P. Agricultural University and A.P. State Seed Development Corporation which are producing and multiplying them.

(2) 42000 Rhizobium packets are being supplied to farmers which are produced in 4 laboratories.

(3) 50 kgs. of phosphatic fertilisers are supplied per hectare of pulse-crop to get good yields. This is being advocated to farmers.

(4) Timely and suitable P.P. measures are being followed for the control of pests and diseases. Some incentives are also provided for this item of work.

Rs. 2,48,000 is provided as subsidy for P.P Chemicals and

Rs. 2,00,000 is provided as subsidy for P.P. Equipment.

(c) The result of various measures being implemented during 79-80 leased on the suggestions made by Central Government will

be computed at the end of the year. However, and in spite of the unfavourable conditions in the major oilseeds growing districts presently reeling under the unprecedented drought situation in addition to the recent Cyclone damages it is hoped to retrieve and improve the position to a considerable extent with the implementation of the special Contingency plan formulated for Oilseeds programme wherein it has been proposed to specially concentrate in an area of about 4,000 hectares under wells and tanks and about 10,000 hectares under major Irrigation Command Areas by way of special campaign for supply of quality seed, timely plant protection measures and fertilisers application on subsidy basis covering twelve districts.

PULSES

Area Approach :

It is proposed to cover 60,000 hectares under package approach to get an additional production of 20,000 tonnes during 1979-80.

Additional Area Approach :

It is proposed to cover an additional area of 30,000 hectares to produce an additional of 15,000 tonnes during 1979-80.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:—కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 12 జిల్లాలలో బావులు, చెరువుల క్రింద సుమారు 4,000 హెక్టార్లలోను, పెద్దతరహా నీటిపారుదల ప్రాంతాల క్రింద సుమారు 10,000 హెక్టార్లలోను పప్పు ధాన్యాల ఉత్పత్తి చేయుటకు తలపెట్టబడిందని సమాధానంలో ఉంది. అయితే మనం ఎంత సాధించాము? గతసంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఎంత ఉత్పత్తి పెరిగింది?

శ్రీ వై. వెంకట్రావు:—అనుకుముందు రబీలో వేరుశనగ రెండు లక్షల హెక్టారకన్నా ఎక్కువ వచ్చేది కాదు. గతసంవత్సరం మూడు లక్షల 10 వేల హెక్టార్లదాకా సాగులోకి తీసుకొని రావడం జరిగింది. సీడ్ దొరకకపోతే గుజరాత్‌నుంచి జోనాగడ్-11 అనే మంచి ఇంప్రూవ్డు సీడ్‌ను స్పెషల్ రేట్స్‌లో లారీలమీద కరీంనగర్ జిల్లా, గుంటూరు జిల్లా తీసుకొని వచ్చి దాదాపు 4 వేల మెట్రిక్ టన్నులు సప్లయి చేయడం జరిగింది టి. ఎమ్. వి.—2, రెండు వేల టన్నులు. జోనాగడ్-11 రెండు వేల టన్నులు—ఈ విధంగా సప్లయి చేయడము వల్ల మనకు అదనంగా 42 కోట్ల రూపాయల ఆయిల్ తయారు కావడానికి అవకాశం ఏర్పడిందని మనవిచేస్తున్నాను. ఆయిల్ సీడ్సులో గ్రౌండునట్, కాస్టర్ ముఖ్యమైనవి గ్రౌండునట్‌కు ప్లాంటు పాపులేషను లేని కారణముగా దాదాపు 40 కిలోల సీడ్‌తో ప్లాట్సు వేయవలసి వచ్చింది. దానికి సబ్సిడీ ఇచ్చాము. క్వింటాలుకు 70 రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ప్లాంటు ప్రొటెక్షను ఎక్విప్‌మెంటుకు సబ్సిడీ ఇచ్చాము. ఆపరేషన్ ఛార్జెస్‌కు సబ్సిడీ ఇచ్చాము. రైజోబియం కల్చర్ కు కొన్ని పాకెట్సు తయారుచేసి వాటికి సబ్సిడీ ఇవ్వడం జరిగింది.

ఈ విధంగా సబ్సిడీలు ఇచ్చి ఉత్పత్తులు పెంచడానికి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈవిధంగా ప్రభుత్వం ఆయిల్ సీడ్సు గురించి శ్రద్ధ తీసుకోనడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. మల్లిఖార్జున రావు (గురజాల):—గ్రౌండునట్ వరకు మంచి సీడ్ సప్లయి చేసారు. కాని గుంటూరు జిల్లాలో దానికి పెస్ట్సు వచ్చి రైతులు చాలా నష్టపోయారు కాబట్టి ప్రభుత్వం ఆ రైతులకు ఏమైనా నష్టపరిహారం ఇవ్వడానికి అవకాశం ఉందా? గ్రౌండునట్ కు ఏవిధంగా సబ్సిడీ ఇచ్చారో ఆ విధముగా పప్పుదినుసులు పండించడానికి కూడా సబ్సిడీ ఇవ్వడానికి అవకాశం ఉందా?

శ్రీ వై. వెంకట్రావు:—వారు చెప్పినట్లు కొన్నిచోట్ల పెస్ట్సు వచ్చాయి, వాస్తవం. వెంటనే ప్రభుత్వాధికారులు, వ్యవసాయ డిపార్టుమెంటు అధికారులు పోయి తగిన శ్రద్ధ తీసుకున్నారు. కొన్ని ప్రాంతాలలో కంట్రోలులోకి తీసుకొని రావడం జరిగింది. కొన్ని ప్రాంతాలలో లేదు. ఏది ఏమైనా ఉత్పత్తి మాత్రం బాగా పెరిగిందని మనవిచేస్తున్నాను. వారు పండించిన పంటలు వచ్చిన తరువాత మేము కొంత తీసుకొని సీడ్ గా ఉపయోగించాలని తలపెట్టాము.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్):—వారు తీసుకున్న చర్యవల్ల ఉత్పత్తి పెరిగింది. కాని ఆ రైతులు మార్కెటింగు ఫెసిలిటీసు లేక అవస్థలు పడుతున్నారు. దీనికి ప్రభుత్వం చర్యలేమి తీసుకున్నది. ఆ ఉత్పత్తి అయినది స్టేట్ ట్రేడింగు కార్పొరేషనుద్వారా కొలుగోలుచేసి రైతాంగానికి గిట్టుబాటు ధరలు వచ్చేట్లు చూస్తారా?

శ్రీ వై. వెంకట్రావు:— ఈ గ్రౌండునట్ ను ఖరీఫ్ లో దాదాపు 12 లక్షల హెక్టార్లలో, రబీలో 2 లక్షల హెక్టార్లలో—మొత్తం 14 లక్షల హెక్టార్లలో మనం వేస్తున్నాము. ఇదివరకు ఈల్డు చాలా తక్కువ. ప్లాంట్ పాపులేషన్ చాలా తక్కువ. అప్పుడు సీడ్ రేటు కూడా చాలా తక్కువ. వేసుకోవలసిన ఫాస్ ఫేట్ ఎరువులు లోగడ లేవు. ఇప్పుడు అవి వేయాలని ప్లాంటు ప్రొడక్షను మెజర్సు చాలా శ్రద్ధగా తీసుకోనడంవల్ల పెరిగింది. ఇదివరకు గవర్నమెంటు తరఫున 2% సీడ్ క్రింద కవర్ అయ్యేది రైతుల నుంచి దానిని పెంచాలనే ఉద్దేశంతో రైతులు పండించిన మంచి సీడ్ ను ప్రభుత్వం కొన్ని ప్రాంతాలలో ప్రొక్యూర్ చేస్తున్నది. ఆ రైతులకు అదనంగా మార్కెటింగు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం ఉద్దేశం. వారికి మార్కెటింగు ఫెసిలిటీసు కలుగజేస్తామని మనవి చేస్తున్నాను.

Apppointment of Labour Welfare Officers in Industries

207—

*2383 Q.-Sri K. Govinda Rao (Anakapalli):—Will the Minister for Labour and Employment be pleased to state:

(a) whether the Labour Welfare Officers working in different industries are appointed by the Managements and under the control of the Managements only;

(b) if so, whether the Government bring a legislation empowering the Government for the appointment and control of the Welfare

Officers under the Labour Department and to recover their emoluments from the concerned Managements;

(c) if so, when; and

(d) if not, the reasons therefor?

కార్మిక, ఉపాధికల్పనశాఖమంత్రి (శ్రీ జి. వెంకటస్వామి):— (ఏ) అవునండి.

(బి) లేదండి.

(సి): (డి), ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఇప్పుడు లేకపోతే లేకపోయింది. భవిష్యత్తులో అయినా దీనిని గురించి ఆలోచిస్తారా ?

*శ్రీ జి. వెంకటస్వామి :—కొన్ని మేనేజిమెంట్సు చట్టం ప్రకారంగా వెల్ఫేరు ఆఫీసర్సును వేయాలి. కాని కొన్ని పబ్లిక్ సెక్టార్లలో వేయలేదు. దాని విషయంలో మేము ఒత్తిడిచేస్తున్నాము. ఎక్కడైతే 500 మంది వర్కర్సు ఉంటారో అక్కడ చట్టం ప్రకారంగా వెల్ఫేరు ఆఫీసరును వేసితీరాలి. బి. హెచ్. ఇ. ఇల్. లాంటి ఫ్యాక్టరీలలో చీఫ్ లేబర్ అడ్వయిజర్ ఎవరైతే ఉండాలో వారు లేరు. అదేవిధంగా ఇటువంటి ఆఫీసర్సును మేనేజిమెంటు తీసివేయాలంటే కూడా చీఫ్ ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారి పర్మిషను తీసుకోవాలి. అతను అక్కడున్నటువంటి వర్కర్సుయొక్క వెల్ఫేరు యాక్టివిటీసు బాధ్యత తీసు కుంటాడు. కనుక ఆయనతో మేనేజిమెంటుకు అన్ని విషయాలలో డిఫరెన్సు ఆఫ్ ఒపీనియన్ రావచ్చు. అందుచేత సెక్షను 49 క్రింద వారి సర్వీసెస్‌ను మేనేజిమెంటు ఏమీ చేయకుండా చేసాము. అక్కడున్నటువంటి ఆ ఆఫీసర్సును డిస్‌మిస్ చేయకుండా మేము చూస్తున్నాము. ఇ. సి. ఎల్. లో అప్పారావు అనే ఒక ఆఫీసరును తీసివేసారు. ఆ తరువాత హైకోర్టుకు పోతే అతనిని తీసు కోనడం జరిగింది. చిట్టివలసలో ఒక ఆఫీసరును తీసివేసారు. ఆయన కేసు మాదగ్గరకు వచ్చింది. మేము చూస్తున్నాము. ప్రతి ఇండస్ట్రీలోను ఈ వెల్ఫేరు ఆఫీసర్సు రావాలనేటటువంటి ఉద్దేశంతో మేము చూస్తున్నాము.

శ్రీ ఎమ్. ఓంకార్ :—కొన్ని మేనేజిమెంట్సు ఈ వెల్ఫేరు ఆఫీసర్సును పెట్టడంలేదు. పెట్టినచోట కూడా గవర్నమెంటు కంట్రోలు ఉండడంలేదు. కాబట్టి పెట్టనిచోట మేనేజిమెంటు పెట్టేట్లు, వారిమీద గవర్నమెంటు ఆధిపత్యం ఉండేట్లు ఏర్పాటు చేస్తారా ?

*శ్రీ జి. వెంకటస్వామి :—దీనినిమిత్తం చట్టంలో మార్పుకోసం గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాసాము. ఇండియన్ ట్రేడ్ యూనియన్ యాక్టే కాని ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్టేకాని పార్లమెంటులో ఛేంజి అయిన తరు వాత ఇక్కడ మార్పు తీసుకోనిరావాలి. ఆ కంట్రోలు పెట్టాలనే ఉద్దేశంతో అమెండుమెంటు పంపించాము.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి) :— ఆ వెల్ఫేరు ఆఫీసర్ను కార్మికశాఖ ద్వారా నియమించి వారి జీత భత్యములను మేనేజిమెంట్లనుండి రాబట్టుటకు ఏమైనా అన్వేషిస్తారా ?

శ్రీ జి. వెంకటస్వామి :— ఆ కండ్రోలు ఉండాలనే ఉద్దేశంతో అమెండు మెంటు పంపించాము.

శ్రీ బి. జ్ఞానప్రకాశం (దర్శి) :— ఎప్పుడైతే ఇండస్ట్రీ శాంక్షను అవుతుందో అప్పుడే లేబరు యాక్టు ప్రకారం వెల్ఫేరు ఆఫీసరు ఉండాలని వారికి తెలుసు. ప్రయివేటు సెక్టారులో వారిని డైరక్టుగా తీసుకొంటున్నారు. పబ్లిక్ సెక్టారులో వారిని డెప్యుటేషనుమీద తీసుకొని వస్తున్నారు. ఈ రెండు విధానాలు గవర్న మెంటు ఇచ్చిన స్కీము లలో ఎప్రూవ్ అయిన పార్టులో ఇది ఒక పార్టు. లేబరు వెల్ఫేరు ఆఫీసరు కంపల్సరీగా ఉండాలనే ప్రోవిజను ఉండి దానిని వైలేట్ చేస్తుంటే ఎప్రూవల్ ఎందుకు ఇవ్వాలి ?

*శ్రీ జి. వెంకటస్వామి :— సెక్షను 49 ప్రకారం 500 వర్కర్సు పైన ఉంటే వెల్ఫేరు ఆఫీసరును తప్పకుండా పెట్టాలి. అప్పుడే లైసెన్సు ఇస్యూ అవుతుంది. అటువంటి ఆఫీసరును పెట్టకపోతే లైసెన్సును విత్‌డ్రా చేసుకునే అధికారం చీఫ్ ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీసుకు ఉంది ఆ విధంగా ఫ్యాక్టరీలలో జరుగుతూ ఉంది. ఎక్కడైతే వారిని నియమించడం లేదో అక్కడ మేము చర్య తీసుకొంటున్నాము.

Repairs to the Ramappa Temple in Warangal District.

208—

*4832-Q.—Sri M. Omkar (Narsampet), Smt. M. Swarajyam (Thungathurthy), Smt. G. Dhana Suryavathi (Nidumolu) and Sri N. Raghava Reddy:—Will the Minister for Endowments be pleased to state:

(a) whether the Government are aware of the fact that the Ramappa temple in Warangal District is in a dilapidate condition; and

(b) if so, the steps being taken to repair and maintain it?

దేవదాయ శాఖమంత్రి (శ్రీ పి.వి. చౌదరి):—(ఎ) ఈ దేవాలయం కేంద్ర రక్షిత జాతీయ స్మారకచిహ్నం. ఇది కేంద్ర పురావస్తు సర్వే శాఖ నియంత్రణలో వున్నది. నంది మంటపం, దేవి మందిరము, గడి ప్రవేశ గోపురం, శిథిలావస్థలో ఉన్నాయి.

(బి) హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ పురావస్తుశాఖ సూపరింటెండెంటు రూ. 10,000 ల వ్యయంతో ఆ గుడి శిఖరాన్ని బాగుచేయ దలచారు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇది ప్రసిద్ధి గాంచినది. చూసినవారు ముగ్ధులయ్యేటటువంటి శిల్పకళాఖండము. దేవాలయం మొత్తం కుంగిపోతోంది. 8-50 a.m.
ఇప్పటికి మొత్తం మూడు అడుగుల లోతు కుంగి పోయింది. ఒకటి రెండు సంవత్సరాలలో మొత్తం పడిపోయే ప్రమాదం ఉంది. దీనిని రక్షించేందుకు ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీ పి. వి. చౌదరి :— ఇది శిథిలావస్థలో ఉన్న విషయం వాస్తవం. ఆ దేవాలయ ప్రాకారం చుట్టు నీటి కాలువలు వెడుతున్న సందర్భంగా అది కుంగిపోతున్నది. ఆ కాలువను ఇంకొక వైపు మళ్ళించడానికి కలెక్టరుకి వ్రాయడం జరిగింది. లాండు ఎక్విజిషన్ ప్రొసీడింగ్సులో ఇది ప్రస్తుతం ఉంది. ఇది ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరామర్శలో ఉంది కాబట్టి ఇక్కడ ప్రభుత్వము దీనిని గురించి ఆలోచించలేదు. దేవాలయంలో మేము పచ్చని తోరణం కట్టడానికి గాని సున్నము కొట్టడానికి గాని ఏ పని చేయడానికైనా వారు అవకాశం ఇవ్వడంలేదు. ఏదైనా చేసే అవకాశం ప్రస్తుతం ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వరచౌదరి (చిత్తూరు) :— ప్రక్కన ఉన్న మూడు చిన్న చిన్న గుళ్ళు కూలి పోయాయి. మెయిన్ టెంపులు కూడా కూలి పోయేదానికి సిద్ధముగా ఉన్నది. వెంటనే దీనిని రిపేర్ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ? ఇది పురాతనమైన ఆలయము. మైసూరు రాష్ట్రములో ఉన్న బేలూరు టెంపులు రాష్ట్రప్రభుత్వ ఆధీనములోనే ఉన్నది. దానిని ప్రభుత్వం వారే మెంటెయిన్ చేస్తున్నారు. అదే విధంగా దీనిని కూడా మెంటెయిన్ చేయడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ పి. వి. చౌదరి :— దీనిని వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి దానిని చేయడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ పి. సుబ్బయ్య (గన్నవరం) :— ఇది ఒక శిల్పఖండము, దేవునిమీద భక్తి ఉన్నా లేకపోయినా మన ప్రజలకొరకు దీనిని కాపాడడం మన బాధ్యత. కేంద్రప్రభుత్వం చర్య తీసుకున్నా తీసుకోకపోయినా ఇది మా జాతికి కావలసిన శిల్పకళా ఖండము కాబట్టి దీనిని మేము బాగు చేస్తాము అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వము వెంటనే చర్య తీసుకుంటుందా ? మీరన్నా చేయండి లేకపోతే మాకు ఒప్పచెప్పితే మేమన్నా చేసుకుంటాము అని ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని అడిగి చేస్తుందా ?

శ్రీ పి. వి. చౌదరి :— గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాను అనుసరించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి తగిన చర్య తీసుకుంటాను.

శ్రీ పి. సుందరయ్య :— అది కాలవ వల్ల క్రుంగడం కాదు. ఆ కాలువ క్రొత్తగా వచ్చింది కాదు. కాలువ ఇదివరకు ఉంది. నీరు ఉన్నా దానికి దెబ్బ తగలకుండా చేసేదానికి వీలుంటుంది. దానికి 5 లక్షలో 10 లక్షలో అవసరమైనా కేంద్రం ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే దానిని చేసేదానికి చర్య తీసుకుంటుందా ?

శ్రీ పి. వి. చౌదరి :— డబ్బు ప్రశ్న కానే కాదు. టెక్నికల్ పీపుల్ చెప్పింది అక్కడ కాలువ పోతున్నందువల్ల కుంగిపోయే అవకాశం ఉంది కాబట్టి కాలువను మరొక ప్రక్కకు త్రిప్పాలి అని. ఇప్పుడు ఆ కాలువను రైతులకు ఇబ్బంది లేకుండా మరొక వైపుకి త్రిప్పేదానికి అవకాశం ఉంది.

శ్రీ పి. సుందరయ్య :—రాష్ట్ర ప్రభుత్వము ఏమీ చేయకూడదు సున్నము కొట్టేదానికి కూడా లేదు. కళాఖండాలకు సున్నం కొట్టడం అంటే మేము వ్యతిరేకం అనుకోండి మీరు అడగకూడదు అంటే అంత చేతగాని ప్రభుత్వం ఇక్కడ ఎందుకు ఉండాలి ? అటువంటి అభ్యంతరాలను త్రోసివేసి ఇది మా జాతికి సంబంధించింది కాబట్టి మేము చేసుకుంటాము అని చేసేదానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ పి. వి. చౌదరి :—ప్రభుత్వం చేత కానిది ఏమీ కాదు మర్యాదవంతమైనదే కనీసం పచ్చని తోరణం కూడా కట్టడానికి వారు అంగీకరించకుండా ఉన్నారు. డబ్బు ప్రశ్న లేనే లేదు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—దీనికి ఆస్తి ఎంత ఉంది ? భూములు ఎంత ఉన్నవి ?

శ్రీ పి. వి. చౌదరి :— దీనికి 28 ఎకరాల భూమి ఉంది.

శ్రీ సి.హెచ్. జంగారెడ్డి (శ్యాంపేట) :—లాండు ఎక్విజిషన్ ప్రొసీడింగ్సు ఎప్పుడు స్టార్టు చేసినారు. ఎప్పటికి ఆ కెనాల్ పూర్తి అవుతుంది ?

శ్రీ పి. వి. చౌదరి :—1978 అక్టోబరులోనే జరిగింది. తుది దశలో ఉంది. ఎవార్డు స్టేజిలో ఉంది.

Starting of Polytechnic Colleges in All Districts.

209—

*3855-Q.— Sarvasri M. Yerraiah Reddy, M. Omkar, A. Laxminarayana (Miryalaguda) & Smt. M. Swarajyam :—Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state :

(a) the number of Districts in which the people have deposited Rs. 5 lakhs each during the year 1978-79 for starting Polytechnic Colleges in their respective districts in accordance with the conditions laid down by the Government;

(b) whether the Government are aware of the fact that the people have been representing to relax the said condition; and

(c) if so, the action taken thereon?

సాంకేతిక విద్య, భారతీయ వైద్య శాఖలమంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి) :—(ఎ) ఏమీ లేదండి.

(బి),(సి) ప్రభుత్వానికి ఏవిధమైన విజ్ఞాపన అందలేదు. కాని రూ. 5.00 లక్షలు ప్రజలు విరాళంగా ఇవ్వాలనే షరతును సడలించవలసిందిగా కోరుతూ మెదక్‌లోని మెదక్ పాలిటెక్నిక్ కళాశాల విద్యా సంఘం నుంచి ఒక విజ్ఞాపన తనకు అందినట్లు సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు నివేదించారు కాని అదే జిల్లాలోని జహీరాబాదు ప్రజలు అప్పటికే రూ. 5 00 లక్షలు విరాళంగా ఇవ్వజూపి

నందునను, పాలిటెక్నిక్‌ను ప్రారంభించటానికి భూమి, భవనములు లభ్యంగాను వున్నందునను ఆవిజ్ఞాపనను పరిశీలించడం సాధ్యం కాలేదని కూడా ఆయన తెలియ జేశారు.

శ్రీ ఎ. ఓంకార్:— ఇది ప్రజలకు ఉపయోగకరమైన ఒక వృత్తిలో శిక్షణ గరిపే సంస్థ. ఈ రోజులలో 5 లక్షల రూపాయలు 10 ఎకరాల స్థలం అన్ని ప్రాంతాలవారు ఇవ్వలేరు. కాబట్టి దీనిని ప్రభుత్వం రిలాక్సు చేసి తక్కువ భారము ప్రజలపై పడేటట్లు ఎక్కువ సౌకర్యం వారికి కలిగేటట్లు దీనిని అన్ని జిల్లాలలోను పెట్టడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

9-00 a.m. శ్రీ టి. హయగ్రీవాచారి:— ఇంకా ఆరు జిల్లాలలో - తెలంగాణాలో 4 జిల్లాలలో, ఆంధ్ర ప్రాంతంలో 2 జిల్లాలలో పాలిటెక్నికులు లేవు. కానీ చాలా ప్రాంతాల నుంచి, ఒక్కొక్క జిల్లా నుంచి రెండు ప్రాంతాల నుంచి కూడా విరాళాలు ఇస్తామని ముందుకు వచ్చారు. కానీ ప్రభుత్వం ఇప్పుడు ఉన్న పరిస్థితులలో, కొంత సహాయం వస్తున్నపుడు, వారంతట వారు విరాళంగా ఇస్తున్నప్పుడు, తీసుకోవడం జరుగుతున్నది జహీరాబాదులో ల్యాండు, బిల్డింగు, 5 లక్షలు ఇచ్చారు. అందువల్ల అక్కడ పెట్టడం జరిగింది. మెదక్ వారు మేము ఇవ్వలేము, కానీ మాకు పాలిటెక్నిక్ ఇవ్వాలి అన్నారు, అవకాశాలు ఉన్న చోట తీసుకోవాలని ఉంది. మిగతా జిల్లాలలో ఎక్కడ పెట్టాలి అన్న ఆలోచన ఉన్నది. ఆదిలాబాదు, నల్లగొండ మున్నగు చోట్ల లేకుండా కూడా పెడతాము. కానీ వస్తున్నది. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో, తీసుకుని చేయడం జరుగుతున్నది. వచ్చే సంవత్సరం అవకాశం ఉన్నచోట్ల పెట్టాలని ఉంది. ఇవ్వకపోతే పెట్టనే పెట్టం అనడం లేదు. ప్రజలకు ఎక్కువగా సాంకేతిక శిక్షణ ఇవ్వాలనే ఉంది. డబ్బు ఇస్తేనే పెట్టాలని కాదు.

శ్రీ పి. వెంకటరావు(నూజివీడు):— మంత్రిగారు గతంలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ రూ. 5 లక్షలు ఇస్తే పెడతాము అన్నారు. మేము రు. 5 లక్షలు, భూమి కూడా ఇస్తాము అన్నాము కానీ జిల్లా అన్న కాన్సెప్టుతో సఫర్ చేయడం మంచిది కాదు. ఉన్నచోట డబ్బు ఇస్తాము అని చెపుతున్నాము.

శ్రీ టి హయగ్రీవాచారి:—కానీ ఒక జిల్లాకు ఒక పాలిటెక్నికు ఉండడం అవసరమని అనుకున్నాము. ఆ జిల్లాలో పూర్తి అయిన తరువాత వెంకటరావు గారు ఉదారంగా ఇస్తాము అంటున్న దానికి నిషేధం కాదు. ముందు ఇంకా 6 జిల్లాలలో పెట్టవలసి ఉంది. అవి పూర్తి చేసిన తరువాత మిగతా జిల్లాలు తీసుకోవాలి. జిల్లాకు ఒకటి అన్నా ఇవ్వకుండా ఉన్న జిల్లాలోనే పెట్టడం బాగుండదు. ఇది అంగీకరించము కూడా.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— మెదక్‌లో పాలిటెక్నిక్ కళాశాల పేరుతో లక్ష రూపాయలు వసూలు చేయడం జరిగింది. భూమి కూడా ఉన్నది. భవనాలు ఉన్నాయి. ప్రజలు కూడా కోరుతున్నారు. అన్ని సౌకర్యాలు ఉన్నాయి. కాబట్టి అక్కడ పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం పూనుకుంటుందా ?

శ్రీ టి. హయగ్రీవాచారి:— ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నికు ఏర్పడిన తరువాత మిగతా ప్రాంతాలలో అక్కడి దాతలు ఇచ్చే విరాళాలు దృష్టిలో పెట్టుకొని చేస్తాము. ముందు ప్రతి జిల్లాకు ఒకటి పూర్తి కావాలి.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి(విశాఖపట్టణం-II):—క్రొత్తగా ఏర్పడిన విజయనగరం జిల్లాలో పాలిటెక్నిక్ పెడతారా? ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ అంటే కృష్ణా గుంటూరు జిల్లాల వారే చాలా సీట్లు సంపాదిస్తున్నారు. ఏ జిల్లాకు ఆ జిల్లాలో సీట్లు ఇచ్చేందుకు ఆర్డర్సు పంపిస్తారా?

శ్రీ టి. హయగ్రీవాచారి;— విజయనగరంలో అక్కడి విద్యాసంస్థవారు కొంత డబ్బు ఇస్తామంటే మా డైరక్టరు పోతున్నాడు పరిశీలించడానికి. శ్రీకాకుళం జిల్లా కూడా వచ్చింది. అక్కడ ముందుగా వస్తుంది. తప్పకుండా ప్రయత్నిస్తాము.

Conducting of Urdu Typewriting & Shorthand Examinations

210—

*4873-Q.—Sri Shivarao Shetkar (Narayankhed) :—Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state:

(a) whether it is a fact that there is a proposal to conduct Urdu Typewriting and Shorthand examinations by the Board of Technical Education;

(b) if so, the number of applications received so far:

(c) whether it is also a fact that the last date of fee remittance was 21st January, 1979; and

(d) if so, the reasons for not conducting the same till now?

సాంకేతిక విద్య, భారతీయ వైద్య శాఖల మంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి) :—(ఎ) అవునండి.

(బి) సాంకేతిక విద్యాశాఖ జారీచేసిన 21-12-78 తేదీనాటి ప్రకటనను పురస్కరించుకొని పరీక్షలకు హాజరుకావడానికై 21 దరఖాస్తులు అందాయి.

(సి) దరఖాస్తులు స్వీకరించడానికి తొలుత 21-1-79ని ఆఖరు తేదీగా నిర్ణయించారు. అయితే తరువాత అభ్యర్థుల కోరికపై దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరుతేదీని 25-4-79 వరకు పొడిగించారు.

(డి) హైదరాబాదులో 14-9-79, 15-9-79 తేదీలలో ఉర్దూటైపు రైటింగు, ఉర్దూషార్టుహ్యాండు పరీక్షలు నిర్వహించబడ్డాయి. కాబట్టి పరీక్షలు నిర్వహించలేదన్న ప్రశ్న ఉత్పన్నంకాదు.

Selection of Medical Candidates by A.P.P.S.C.

211—

*4159 Q–Sri E. Subba Rao (Kuchinapudi) :–Will the Minister for Health and Medical be pleased to state :

(a) the number of medical candidates, selected in the test held by the Service Commission last year;

(b) the number of post-graduates who are still studying that were selected out of Cl. (a) and whether all of them joined duty;

(c) if not, whether the posts are kept vacant or fillup temporarly

(d) whether there is any proposal pending with the department to hold a qualifying test for those who are selected and working temporarly in the department since many years; and

(e) if so, when will it be conducted?

శ్రీ బి. వెంకటరామరెడ్డి (ఆరోగ్యశాఖ మంత్రి తరపున):—(ఎ) 1978 సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ పబ్లికు సర్వీసు కమీషను 1,446 మంది అభ్యర్థులను ఎంపిక చేసింది.

(బి) ఆంధ్రప్రదేశ్ పబ్లికు సర్వీసు కమీషను ఎంపిక చేసిన 128 మంది అభ్యర్థులు పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు చదువుచున్నారు. వారిలో ఇంత వరకు 60 మంది అభ్యర్థులు ఉద్యోగంలో ఉన్నారు. మిగిలిన 68 మంది అభ్యర్థులు పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులను చదువుచున్నారు. వారు ఇంకా ఉద్యోగంలో చేరలేదు.

(సి) ఖాళీలను భర్తీ చేశారు.

(డి) మరియు (ఇ) 9-8-1979 తేదీనాటికి సర్వీసులను ఎట్టి ఇంటర్‌వ్యూ లేదాపరీక్ష లేకుండానే క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది ఈ మేరకు, 14-9-79 తేదీగల సాధారణ పరిపాలన (సర్వీసులు) శాఖవారి ఎం. ఎస్. నెం. 647 జీ. ఓ. లో అవసరమైన ఉత్తర్వులు జారి అయ్యాయి.

శ్రీ ఎమ్. ఓంకార్:—జీ.ఓ. ఇచ్చిన తరువాత ఎంత కాలం లోపల వారు వచ్చి చేరాలని నిబంధన పెట్టారు? మొన్న ఈమధ్యన ఈ పోస్టు గ్రాడ్యుయేట్ పరీక్షలు నిర్వహించిన సందర్భంలో కొంతమందికి రిజల్ట్సు-హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నవారికి కాక-మిగతావారికి 70 శాతం వరకు రిజల్ట్సు ప్రకటిస్తామని అన్నారు. ఇప్పటివరకు ప్రకటించలేదు. కారణం ఏమిటి?

శ్రీ బి వెంకటరామరెడ్డి:—ఎంత కాలం అనే దానికి ఇక్కడ సమాచారం లేదు: త్వరలో రిజల్ట్సు ప్రకటించే ఏర్పాటు చేస్తామన్నారు. I will inform the concerned.

శ్రీ ఎమ్. ఓంకార్:—మంత్రి ఇచ్చిన హామీ అది. Sri A. Madan Mohan, Health Minister announced in the Assembly on Friday that the names of candidates for admission to 70% of the seats in the postgraduate medical courses in the State would be announced in a couple of days. అది ఫిబ్రవరి 24 నాడు చెప్పిన రిప్లయి. ఈ కపుల్ ఆఫ్ డేస్ పోయి 10 కపుల్ ఆఫ్ డేస్ అయ్యాయి. దానికి ఇంక ముక్తి ఎప్పటికి?

Sri B. Venkatarama Reddy:—I will inform the concerned quarters.

Preventive Measures for Mouth Cancer

212 –

*5495 Q.–Sarvasri B. Niranjana Rao (Malleswaram), H. Satyanarayana (Adoni), C. Ramachandra Reddy (Adilabad) and V. Sivaramakrishna Rao (Badvel):—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that 53% of the people in the State are suffering from mouth cancer; and

(b) if so, the steps taken to prevent and cure the said disease?

శ్రీ బి. వెంకటరామరెడ్డి:—(ఎ) కాదండీ. 0.1 నుండి 0.2 శాతం మంది మాత్రమే కేన్సరువల్ల బాధపడుతున్నారు. వీరిలో 15 శాతం మంది అంటే 0.015 నుండి 0.03 శాతం ప్రజలు ఓరల్, ఓరోఫారంగల్ కేన్సరుతో బాధపడుతున్నారు.

(బి) హైదరాబాదులోని ఎం.ఎన్.జె. కేన్సరు మరియు రేడియం ఇన్‌స్టిట్యూట్యూటులో ఓరల్ కేన్సరు చికిత్స కొరకు అవసరమైన సదుపాయాలున్నాయి.

ఈ వ్యాధి నిరోధక చర్యలను గురించి ప్రజలకు బోధించేందుకు దూరదర్శిని వార్తాపత్రికలు, రేడియోలు ద్వారా ప్రచారం చేస్తున్నారు.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి):—హైదరాబాదులోనే కాకుండా మిగతాచోట్ల కూడా ఈ మౌతు కేన్సరు చికిత్సకు ఏర్పాట్లు చేస్తారా? అందరూ హైదరాబాదు వచ్చి చికిత్స చేయించుకోవడం అంటే కష్టం కదా? 9-10 a.m.

శ్రీ బి. వెంకటరామరెడ్డి:—హైదరాబాదులో పటిష్టం చేసిన తరువాత వేరేచోట్ల ఆలోచిస్తాము.

Allotment of Funds to Kakatiya University for 1979–80

213—

*4876-(F)-Sri B. Sammaiah (Parkal):—Will the Minister for Education be pleased to state:

(a) the actual demand and the allotment of funds to the Kakatiya University for the year 1979-80;

(b) the amount released so far;

(c) whether any amount from the Telangane Planning and Development Committee has been allotted;

(d) if so, how much;

(e) whether their allotted funds are enough; and

(f) if not, the steps Government intend to take to remedy the short-fall?

విద్యాశాఖామంత్రి (శ్రీ బి. వెంకట్రామరెడ్డి):—

(ఎ) 1979–80 సంవత్సరానికి బ్లాకు గ్రాంటు నిర్ణయం కొరకు కాకతీయ విశ్వవిద్యాలయం రూ. 1.26 కోట్ల మంజూరుకై ప్రతిపాదనలను

పంపింది. ఈ మొత్తంలో క్రొత్త శాఖలకు, ఖాళీ పదవులకు సంబంధించిన కేటాయింపు కూడా చేరి వున్నది. కాని విశ్వవిద్యాలయం అవసరాలను వివరంగా పరిశీలించిన మీదట 1979–80 సంవత్సరానికి రూ. 65–00 లక్షలు బ్లాకు గ్రాంటుగా నిర్ణయించబడింది.

(బి) రూ. 65–00 లక్షల మొత్తం విశ్వవిద్యాలయానికి విడుదల చేయబడింది.

(సి) లేదండీ. 1979–80 సంవత్సరం నుండి ఈ రంగం క్రింద నిధులు కేటాయించడం నిలిపివేయబడింది.

(డి) మరియు (ఇ) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

(ఎఫ్) 1979–80 సంవత్సరంలో దాని అభివృద్ధి పనుల కొరకు ప్రణాళిక క్రింద రూ. 12.50 లక్షల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

శ్రీ బి. సమ్మయ్య:– బ్లాక్ గ్రాంటు క్రింద రూ. 1.26 కోట్లుయూనివర్సిటీ వారు అడిగినట్లుగా చెప్పారు. మరి ఈ గ్రాంటు సరిగా ఇవ్వక పోవడం వల్ల కేంద్రములోని యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ వారు దీనిని రికగ్నయిజు చేయకుండా ఉండడం జరిగింది. అక్కడ కట్టవలసిన భవనాలు, అవీ చాలా ఉన్నాయి. అందుకొరకు ప్రభుత్వం ఇప్పటికైనా ఈ యూనివర్శిటీకి ఇవ్వవలసిన మొత్తము ఎంతయితే ఉందో దానిని తప్పకుండా ఇవ్వడానికి ప్రయత్నిస్తుందా?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :— గౌరవసభ్యులకు తెలిసి ఉండవచ్చును. ఈ రూ. 2 కోట్లు ఈ యూనివర్శిటీకి ఇవ్వడానికి ఎస్యూరెన్సు ఇచ్చిన దాని మీదట కాకతీయ యూనివర్శిటీని, నాగార్జున యూనివర్శిటీని – ఈ రెండింటిని నిధుల నిమిత్తముగా 12–ఎ క్రింద యుజిసి వారు గుర్తించడం జరిగింది. రికగ్నిషన్ అనేటటువంటి మాటను సమ్మయ్యగారు గాని, ఎవరయినా గాని దయచేసి వాడవద్దని మనవి చేస్తున్నాను. ఈ రెండూ కూడా రికగ్నయిజుడు యూనివర్శిటీలే. నిధుల కొరకు 12–ఎ క్రింద ఎడ్మిట్ చేసుకోవడం, గ్రాంటు–ఇన్–ఎయిడ్ కోసం చేసుకోవడం అనేటటువంటిది, మేము ఇచ్చిన ఎస్యూరెన్సు పురస్కరించుకొని నాగార్జున, కాకతీయ యూనివర్శిటీలకు రెండింటిని కూడా ఎడ్మిట్ చేసుకొన్నారు. తగినటువంటి నిధులు సత్వరమే ప్రొవైడ్ చేయబడతాయని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— అటువంటప్పుడు యుజిసి వారు డబ్బు ఇవ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? వారి ఆదేశాల ప్రకారంగా పూర్తి చేయవలసిన పనులలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యత ఏమైనా ఉందా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— యుజిసి వారు నిధుల కొరకు తటపటాయిస్తున్నారు అన్న మాట నిజము కాదు. పోయిన నెలలో యుజిసి వారు గ్రాంటు–ఇన్–ఎయిడ్ కోసం ఎడ్మిట్ చేసుకొన్నట్లు వారు తెలియచేయడం జరిగింది. నిధుల విషయంలో కూడా వారికి ఉండేటటువంటి వనరులను దృష్టిలో పెట్టుకొని ఏ ఏ

ఆస్పెక్ట్సులో ఇవ్వడం అనేటటువంటి విషయం చర్చించడానికి వైస్-ఛాన్సలర్ గారిని ఢిల్లీ వెళ్ళి యు.జి.సి చైర్మన్ గారితో సంప్రదించమని చెప్పడం జరిగింది. ఇటు ప్రభుత్వం వైపు నుంచి వచ్చే నిధులు సక్రమంగా ఇవ్వబడతాయని మనవి చేస్తున్నాను. అందులో జాప్యం అనేది ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. జంగారెడ్డి :— ప్రభుత్వం వైపు నుంచి ఇవ్వవలసిన రూ. 2 కోట్లు ఇవ్వకుండా ఉండడం వల్ల—సిక్స్-పాయింట్ క్రింద ఫండ్సు కాకుండా— ఈ రు 2 కోట్లు ఈ యూనివర్సిటీకి ఇవ్వకపోవడంవల్ల యు.జి.సి వారు గ్రాంట్సు రిలీజ్ చేయలేదన్న సంగతి నిజమేనా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— అదివాస్తవం కాదండి. ప్రభుత్వంవైపునుంచి రూ. 174.95 లక్షలు ఇవ్వడంజరిగింది. కేవలం కొన్ని స్టాట్యూట్స్ అమెండు చేయవలసిన అవసరంఉందని చెప్పి అన్న తరువాత ఆ స్టాట్యూట్స్ గతములో మనవిచేశాను. వైస్-ఛాన్సలర్ విషయంలో వైస్ చాన్సలర్ ఎప్పుడయినా తప్పు చేసినట్లయితే అతని మీద చర్య తీసుకునే అవకాశం లేకుండా ఉండాలని యు.జి.సి వారు చెప్పినప్పుడు, అట్లా కాదు, మాకు మిగతా మూడు యూనివర్సిటీలలో ఏ రకంగా ఉన్నాయో అదే ప్రొవిజను మేము పెడతామని అన్న తరువాత యు.జి సి వారు అది ఆలోచించి అందుకు ఒప్పుకున్న తరువాత వారు చెప్పిన సూచనలు అన్నింటిని కూడా మన ప్రభుత్వం ఒప్పుకున్న తరువాత తగినటువంటి స్టాట్యూట్స్ యూనివర్సిటీ లెవెల్‌లో పాస్ చేసిన తరువాత ఇక్కడ ఎనాక్టుమెంట్స్ ద్వారా గాని ఆర్డినెన్సు ద్వారా గాని చేస్తామని చెప్పాక వారు సంతృప్తి పడిన మీదటనే ఇది చేయడం జరిగింది. ఇందులో పొరపాటు, లోపము, జాప్యము లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :— రూ. 2 కోట్లు విడుదల చేయవలసిన అవసరంఉంది. అయితే మంత్రిగారు రూ. 174 లక్షలు విడుదల చేశామనిచెప్పారు. మరి మిగతా రూ. 26 లక్షలు ప్రభుత్వం ఎప్పటివరకు విడుదల చేస్తుంది ? దానికి ఏమైనా ఖచ్చితమైన టైము ఉందా ? ఎందుకంటే యూనివర్సిటీ అభివృద్ధి చెందవలసిన పరిస్థితిలో ఉంది. అక్కడ ఇంకా భవనాలు, ఎక్విప్‌మెంటు సమకూర్చవలసిన అవసరం ఉంది. కాబట్టి అభివృద్ధి కొరకు రూ. 26 లక్షలు వెంటనే విడుదల చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— ఇప్పుడు వాటిలో రూ. 12.50 లక్షలు 23-11-79 నే సాంక్షను చేయడం జరిగింది. మిగతావి కూడా సాంక్షను చేయడం కోసం ప్రయత్నం చేస్తూ ఉన్నాము. అవి సాధ్యమైనంతవరకు ఈ బడ్జెటులోనే ప్రొవైడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

Irregularities in Printing of Marks Sheets for Inter Exams. of 1979 by the Computer

214—

*5540-Q.-Sri D. Narasiah (Asifabad):—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the Marks sheets for the Intermediate Examinations conducted in 1979, have been erroneously printed by the Computer;

(b) if so, the number of students who could have passed but failed, thereby;

(c) whether the same has been rectified; and

(d) if so, the steps proposed to be taken by the Govt. to see such grave irregularities do not repeat hereafter?

విద్యాశాఖామంత్రి (శ్రీ బి. వెంకట్రామ రెడ్డి):—

(ఎ) లేదండి.

(బి) ఉత్పన్నం కాదు.

(సి) ఉత్పన్నం కాదు.

(డి) ఉత్పన్నం కాదు

శ్రీ డి. నరసయ్య :—మంత్రిగారు తమ సమాధానములో లేదని అన్నారు. కాని అది వాస్తవంగా జరిగింది. ఈ కంప్యూటర్స్ లోపల మార్క్స్ సీట్లులో పాస్ అయినవారు ఫెయిల్ అయినట్లు ప్రింటుచేయడం జరిగింది. పరీక్ష వ్రాయని వారికి మార్కులు పడడం జరిగింది. ప్రజంటు అయినవారు ఆబ్సెంటు అయినట్లుగా వ్రాయడం జరిగింది కావాలంటే నా దగ్గర సమాచారం ఉంది రోల్ నెం. 875ఏ379 జనరల్ లెక్కలు పరీక్ష వ్రాస్తే కాంపోజిట్ అని పడింది. అదే విధంగా రోల్ నెం. 87557 ప్రజంటు అయితే ఆబ్సెంటు అని పడింది. ఈవిధంగా పాస్ అయినవారు ఫెయిల్ అయినట్లుగా పడడం జరిగింది. యాకూబ్ అని దానికి యాకుమ్ అని పడడం జరిగింది. ఉమర్ అలీ అన్నదానికి ఉమరాలీ అని పడడం— ఈ విధంగా ఈ కంప్యూటర్స్ తప్పు ప్రింటు చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. ప్యాస్ అయిన విద్యార్థులు ఫెయిలు అయినట్లుగా పడడం వల్ల చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇటువంటివి ఇకముందు జరగకుండా చర్యలు తీసుకుంటారా ?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :-కంప్యూటర్స్‌లో మూడు చెక్ లిస్టులు ఉంటాయి, ఫస్టు చెక్ లిస్టు, సెకండ్ చెక్ లిస్టు, థర్డ్ చెక్ లిస్టు— ఇవి అన్నీ కరక్టు చేసుకొంటూ పోయిన తరువాత ఫైనల్ లిస్టులో ఏ రకమైన మిస్టేక్ లేదు అన్న విషయము గమనించడం జరుగుతుంది. ఇది ఒక్కొక్కసారి రాంగ్ యిన్ఫర్మేషన్ వల్ల కాండిడేట్స్ ఇచ్చిన దానివల్ల లేదా కరక్టు చేసేటప్పుడు ఏమైనా పొరపాట్లు దొర్లడం అనేది సహజం. హ్యూమన్ ఎర్రర్స్ ఉండవచ్చు. అలాంటప్పుడు వాటిని మరల మూడుసార్లు చెకవ్ చేసుకొన్న తరువాత వాటిని కరక్టు చేసుకొంటూ థర్డు లిస్టు చెక్ అయిపోయినట్లుగా అది ఫీడ్ చేయడంవల్ల చివరివరకు ఏ పొరపాటు లేకుండా జరిగింది అనే విషయం నేను సమాధానములో మనవిచేశాను, ఒకవేళ గౌరవసభ్యుల దగ్గర క్రొత్తగా ఇంతకుమించి సరియైన సమాచారం ఏదయినా ఉంటే నాకు అందజేసినట్లయితే తప్పకుండా ఈ విషయంలో చర్య తీసుకోవడం జరుగుతుంది. అది నాకు చెప్పనందుకు తగినటువంటి చర్య కన్సర్న్డ్ వారిపైన కూడా తీసుకుంటాము.

శ్రీ కె. వెంకటరామయ్య :—కంప్యూటర్ సిస్టం వల్ల పాస్ అయినవారు ఫెయిలు కావడం, తరువాత రిజల్ట్సు తారుమారు. ఒక నెంబరుకు ఇంకో నెంబరు జంప్ కావడం జరుగుతూ ఉంది. ఈ కంప్యూటర్ సిస్టమ్ గురించి నేను బాగా స్టడీ చేశాను. అక్కడ ఉన్నటువంటి నెంబరును ఇక్కడ మరల టైపు చేయడం వల్ల ఈ టైపు చేయడములో తప్పులు పడుతున్నాయి. కాబట్టి ఈ కంప్యూటర్

సిస్టమును ఎబాలిష్ చేసే దానికి ఏమైనా యోచన చేస్తున్నారా? చాలామంది స్టూడెంట్సు జీవితాలు ఈ కంప్యూటర్ సిస్టము వల్ల పాడయిపోతున్నాయి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— కంప్యూటర్ సిస్టం వల్ల జీవితాలు పాడయిపోతున్నాయి అనేటటువంటి మాట నేను ఒప్పుకోను. పొరపాట్లు ఏమైనా ఉంటే వాటిని థర్డు చెక్ లిస్టు అయ్యేంతవరకు చేయడం జరుగుతూ ఉంది. ఇంకా ఏమైనా పొరపాట్లు దృష్టికి వచ్చినట్లయితే వాటిని చెకప్ చేసుకొనే దానికి అవకాశాలు కలుగచేయడం జరిగింది. ఉన్నటువంటి సంఖ్యను బట్టి, పరీక్షకు హాజరయ్యే వారిని బట్టి ఈ సెక్షనులలో ఇది జరగాలని కంప్యూటర్స్ పెట్టి మరల వెనక్కిపోవడం అనేటటువంటిది — వెంకట్రామయ్య గారు ఈ సిస్టమ్ బాగా స్టడీ చేశామని అంటున్నారు. స్టడీ చేసి ఒక వేళ ఇప్పుడు ఉన్న దానికన్నా బెటర్ నాలెడ్జ్ వచ్చేదానికి కొత్తగా అయన ఏమయినా సలహాలు ఇవ్వగలిగినట్లయితే తప్పకుండా వారు ఇంటర్ మీడియేట్ బోర్డు సెక్రటరీని కల్సుకోవచ్చును. తగిన సలహాలు, సూచనలు ఇస్తే అవి ఇప్పుడు ఉన్న వాటిని మెరుగుపరిచే సలహాలు అయితే తప్పకుండా స్వీకరిస్తామని మనవిచేస్తున్నాను.

Sri K. Venkataramaiah :—Existing computors are all defective. They are not properly functioning. They are failing every time. That is why they must get better machinery and better equipment. The old equipment will not solve the problem.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— అధ్యక్షా! కంప్యూటర్లన్నీ పనికిరావనే మాట మాట్లాడటం సరికాదు. ఏ కంప్యూటర్ బాగాలేదో వారి వద్ద సమాచారం ఉన్నట్లయితే దానిని గురించి మాట్లాడితే బాగుంటుంది. ఒక వేళ వారు కంప్యూటర్లన్నీ బాగాలేవని రుజువు చేయగలిగినట్లయితే తప్పకుండా ఆ విషయంలో తగిన చర్య తీసుకొంటాం. కాని ఆల్ ది కంప్యూటర్స్ ఆర్ రాంగ్ అండ్ బ్యాడ్ అని మాట్లాడడం సరికాదు. 9–20 a m

శ్రీ జి. సుందరరామయ్య (అల్లూరు) :— అధ్యక్షా, గౌరవసభ్యులు ఇంత వరకు కష్టపడి చెప్పిన ఎక్స్‌పర్‌టైజ్‌ను గురించి డిటేల్స్ ఇవ్వమన్నారు. ఇస్తే ఏదైనా కన్సల్టేషన్ ఫీజు పే చేస్తారా? లేకపోతే ఊరికేనే రిసీవ్ చేసుకుంటారా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—అధ్యక్షా! గౌరవ సభ్యులకు అంతగా టెక్నికల్ ఎక్సెలెన్స్ ఉన్నట్లయితే వారు కన్సల్టేషన్ ఫీజు లేకుండానే ప్రజల శ్రేయస్సు కొరకు చేస్తారనే నమ్మకం ఉంది. వారికి అంత టెక్నికల్ ఎక్సలెన్స్ ఉన్నట్లయితే నిజంగా It will be a matter of pride for the whole of the House.

శ్రీ ఎన్. ఎస్. ఎస్. రెడ్డి :— అధ్యక్షా! మంత్రిగారు చెప్పినది పూర్తిగా సబబుకాదు. ఈ కంప్యూటర్ల విషయంలో మా జిల్లాలో కూడా చాలా పొరపాట్లు జరిగాయి. స్టేట్ సెకండ్ వచ్చిన అభ్యర్థి కూడా పరీక్షలో ఫెయిల్ అయినట్లు అచ్చువేయడం జరిగింది. మనుషులే తప్పు చేస్తున్నప్పుడు యంత్రాలు కూడా తప్పు చేస్తాయి. కాబట్టి వారు పట్టుదలగా ఉండకుండా ఏ యంత్రాలు లోపంగా ఉన్నాయో వాటిని సవరిస్తే బాగుంటుంది. ఇంటర్మీడియేట్ బోర్డు ఉద్యోగస్థులు

కూడా సరైన చర్యలు తీసుకోవడం లేదు. పరీక్ష తప్పిపోతే అభ్యర్థి నూతిలో పడి చనిపోవడం కూడా జరుగుతుంది. కాబట్టి అలా పొరపాట్లు జరగకుండా సరైన కట్టుదిట్టాలు చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— అధ్యక్షా. మానవులే తప్పు చేస్తారని ఒప్పుకున్నప్పుడు యంత్రాలు తప్పు చేయవని నేను ఎందుకంటాను ? యంత్రాలపై నాకు ప్రత్యేకమైన ప్రేమ లేదు. నేను మనవిచేసేది ఏమిటంటే చేయగలిగినంతవరకు కరెక్టు చేసాం. అయినా ఏదైనా తప్పుదొర్లినట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకువస్తే దానిని మార్చడం జరుగుతుంది. ఇలాంటి తప్పులు దొర్లకుండా చూడమని పటిష్ఠమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. వెయ్యి కళ్లతో చూస్తున్నా ఒక్కొక్కసారి పొరపాటు జరగవచ్చు, కాని అలా జరగకుండా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

Starting of One Year Pre-Primary Teachers' Training for Urdu Knowing Ladies

215—

*5455 Q.—Sri Hindi Narasappa (Kalyandurg):—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that Urdu Education Society at Urdu Hall, in Himayatnagar, Hyderabad has started One Year Pre-Primary Teachers' training for Urdu knowing ladies to promote Urdu language;

(b) whether it is a fact that the above training was not recognised by the Government of Andhra Pradesh;

(c) whether it is a fact that the Urdu Education Society has represented in October and November, 1978 to recognise the same training ;

(d) if so, whether the Government has taken any action on the same; and

(c) if not, the reasons therefor?

విద్యాశాఖామంత్రి (శ్రీ బి. వెంకట్రామరెడ్డి) :—(ఎ) అవునండి.

(బి) అవునండి,

(సి) లేదండి,

(డి) మరియు (ఇ) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

Criteria Adopted in Selection of Candidates in Hyderabad Public School

216—

3945-(V)—Q.-Sarvasri P. Venkata Rao (Nuzvid) P. Janardhana Reddy (Kamalapur), Ch. Syamala Rao (Cheepurupalli) and K.A.N. Bhukta (Harischandrapuram) :—Will the Minister for Education be pleased to state:

(a) the number of new admissions in P P. and in other classes per year in the Hyderabad Public School;

(b) whether there is any criteria in selection of candidates; and

(c) whether the Government will consider to make provision for admission of boys specially from rural areas?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. వెంకటరామరెడ్డి):—(ఎ) బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో సంవత్సరానికి ప్రిపై మరియందు 90 మంది. మొదటి తరగతిలో 30 మంది అభ్యర్థులను చేర్చుకొంటారు.

ఇతర తరగతులలో కేవలం యాదృచ్ఛిక ఖాళీలు మాత్రమే ఖాళీల సంఖ్యను బట్టి భర్తీచేస్తారు.

(బి) బోర్డు నియమించినటువంటి ప్రవేశ సంఘం ప్రియమరీ అభ్యర్థులను ఎంపికచేస్తుంది. ఇతర తరగతులకు, పాఠశాల నిర్వహించిన ప్రవేశ పరీక్షలో యోగ్యతనుబట్టి ఎంపిక జరుగుతుంది

(సి) గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చిన విద్యార్థులకు చేర్చుకోవడానికి నిర్దిష్టమైన నిబంధన ఏదీ లేదు. కాని. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పిల్లలను పాఠశాలలో చేర్చుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు ప్రస్తుతం దాదాపు 50 శాతం ఉన్నారు.

శ్రీ పాలడుగు వెంకట్రావు :—అధ్యక్షా, తొంబై పాళ్ళు నిజం చెప్పారు. చివరిలో ట్విస్టు చేసారు. గ్రామాలనుంచి వచ్చిన వాళ్ళను చేర్చుకున్నారనే మాట వాస్తవము కాదు. పలుకుబడి ఉన్న వాళ్ళు ఎవరయినా పది మంది చేరితే చేరి ఉండవచ్చు కాని 50 పర్సెంటు ఇస్తున్నారనే మాట వాస్తవం కాదు. టోటల్‌గా 100 సీట్లకు మాత్రమే తీసుకుంటున్నట్టు కనపడుతున్నది. మిగతా క్లాసులో చేర్చుకునే వాళకు ఎట్లాగూ ఇవ్వడంలేదు. అందులో 50 పర్సెంటు రూరల్ బేస్‌డ్ వాళ్ళకు అంటే అక్కడ హైస్కూల్సు నుంచి కానివ్వండి ఉల్లా పరిషత్తుల నుంచి కానివ్వండి వచ్చిన అప్లికెంట్స్‌కు ఇచ్చేవిధంగా ఏదైనా కండిషన్ పెడతారా? ఇందులో స్టేట్ గవర్నమెంటు ఫండ్స్ కూడా ఉన్నాయి. లేకపోతే ఇక్కడ హైదరాబాదులో ఉండే ఆఫీసర్ల పిల్లలకు మాత్రం దొరికే అవకాశము వుంది.

శ్రీ బి. వెంకటరామ రెడ్డి:—అధ్యక్షా! నా దగర ఉన్న సమాచారాన్ని బట్టి ఇప్పుడున్నటువంటి విద్యార్థులలో 50 శాతం రూరల్ పార్ట్సు నుంచి వచ్చిన వారిని మనవిచేయడం జరిగింది. అయితే రూరల్ పార్ట్స్ నుంచి వచ్చేవాళ్ళకు ప్రత్యేకంగా రిజర్వేషన్ పెట్టినట్లయితే ఇప్పుడున్న సీట్స్‌కన్నా తక్కువ వస్తా యని అనుమానంగా ఉంది. ఎందుకంటే ఒక 10 పర్సెంటో, 15 పర్సెంటో రిజర్వేషన్ అని అంటే ఆ మేరకే రూరల్ పార్ట్స్‌నుంచి వచ్చినవారికి ఇచ్చి మిగతా సీట్లు వారికి ఇవ్వకపోయే ప్రమాదం వుంది. అయితే ఇది ఎలా వున్నా విద్యార్థుల ఎంపిక విషయంలో ఈ అభిప్రాయం అనేది మామూలుగా కనపడు

తోంది కాబట్టి రూరల్ పార్ట్స్ నుంచి వచ్చినవారిని తప్పకుండా ఎంపిక చేయమని ప్రభుత్వం వైపు నుండి తప్పకుండా సలహా ఇస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. జంగారెడ్డి :— అధ్యక్షా! మీ పిల్లలు. మా పిల్లలు అని కాదు. ఐ.ఏ.ఎస్. అధికారుల పిల్లలు కూడా రూరల్ పార్ట్స్ నుంచి వచ్చిన వారే. ఎందుచేతనంటే సర్టిఫికేట్ ఊరిది పెడితే సీటు ఇస్తారు. ఈ విధంగా పబ్లిక్ స్కూల్సులో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చినట్లు వుంటుంది, అదే కాకుండా అచ్చంగా గ్రామాలలో చదివిన వారికి 50 శాతం ఇచ్చేందుకు ప్రభుత్వం ఏదైనా నిబంధన పెడుతుందా? రెండవ విషయము ఏమిటంటే ఈ నిబంధన పెట్టినందువల్ల తక్కువ సీట్లు వస్తాయని చెప్పడం తప్పు మినిమమ్ 10 పర్సెంట్ అని పెడితే మేగ్జిమమ్ ఎన్నయినా రావచ్చు. ఈ విధంగా కొంత పర్సెంటేజ్ పెట్టడం వల్ల ఎక్కువ మంది పిల్లలకు అవకాశం రాకుండా పోతుందని చెప్పడంలో అర్థం లేదనిపిస్తుంది.

శ్రీ బి. వెంకటరామిరెడ్డి :— అది ప్రశ్న కాదు అధ్యక్షా!

శ్రీ బి. సమ్మయ్య :— అధ్యక్షా! హైదరాబాదు పబ్లిక్ స్కూలులో 1979-80 సంవత్సరానికి ఎస్.సి. పిల్లలకు ఎడ్మిషన్ ఇవ్వలేదని విషయం వాస్తవమేనా? కనీసం ఈ 1980-81వ సంవత్సరానికైనా ఎస్.సి. వారికి రిజర్వేషన్ కోటా ప్రకారం అడ్మిషన్స్ ఇవ్వడానికి మంత్రిగారు స్పెసిఫిక్‌గా ఇనస్ట్రక్షన్స్ ఇచ్చారా ?

శ్రీ బి. వెంకటరామిరెడ్డి :— అధ్యక్షా! ఇదే ప్రశ్నకు సమాధానము ఈ సభలోనే ఈ సెషన్‌లోనే ఒక వారం రోజుల క్రితం వివరాలతో సహా ఇచ్చాను. ఆ వివరాలు ఇప్పుడు నేను తీసుకురాలేదు. కాని రిజర్వేషన్ రూలు పాటించమని ఖచ్చితంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఒకవేళ లోగడ పాటించకపోతే ఇప్పటినుంచైనా పాటించాలని కూడా ఖచ్చితంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇతర స్కూల్సులో ఎట్లా రిజర్వేషన్స్ పాటిస్తున్నారో ఇక్కడ కూడా అలాగే పాటించమని ఖచ్చితంగా చెప్పగలనని మనవి చేస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకటరావు :— అధ్యక్షా! కమిటీ ఉందన్నారు. ఆ కమిటీలో గ్రామాలకు సంబంధించిన మనిషి ఎవరూ లేరు అదంతా ఎడ్యుకేషన్ సెక్రెటరీ గారి అధ్యక్షంలో జరుగుతుంది నేను మాట్లాడితే చెప్పింది ఏమిటంటే ఎక్కడయినా జిల్లాల నుంచి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చిన ఆఫీసర్ల పిల్లలకు ఖాళీ ఉంచి తీరాలని. వాళ్ళకు తప్ప ఇంకొకళ్ళకు ఇవ్వడానికి వీలులేదు, మీరు ఎక్కడయినా చదువుకోవచ్చు అనేమాట గ్రామాలనుంచి వచ్చిన పిల్లలకు చెప్పడము జరుగుతోంది అసలు హైదరాబాదు పబ్లిక్ స్కూలుకు వచ్చి చదువుకోవాలనే కోరిక కలిగి చదవలసిన అవసరం ఉంది. మరి కనీసం 50 శాతం రూరల్ బేస్ ఉన్నవారికి ఇచ్చే కండిషన్ పెట్టండి. అడ్మిషన్స్ ఇచ్చే కమిటీలో రూరల్ బేస్ ఉన్న వాళ్ళకు, లెజిస్లేటర్సుకు కూడా మెంబర్‌షిప్ ఇవ్వండి. అసలు పబ్లిక్ స్కూలుపై మీ కంట్రోలు లేదనే భావం లేకుండా ఈ ప్రభుత్వానికి దానిలో

అధికారం ఉందనే మాట మీరు రుజువుచేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. దానికి మంత్రిగారు సమాధానం చెబుతారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— అధ్యక్షా! ఈ సభ్యులలో ముళ్లపూడి హరిచంద్రప్రసాద్ గారు ఒకరు. ఆయన పల్లె నుంచి వచ్చారనే అనుకొంటున్నాను.

శ్రీ బి. మచ్చేందర్ రావు (సికిందరాబాదు-కంటోన్మెంట్) :—వారు సిటీలోనే వున్నారు.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ఈనాడు సిటీలో వుంటే వుండవచ్చు. ఈనాడు మచ్చేందర్ రావు గారు కూడా సిటీలోనే వున్నారు. కాని గ్రామాలకు సంబంధం లేదనుకుంటే ఎట్లా ?

Sri S.Jaipal Reddy (Kalwakurthy) :—Sir. He is a biggest industrialist of the State. He is the Birla of Andhra Pradesh and would you like to discribe him as a Villager?

శ్రీ పూల సుబ్బయ్య :—అధ్యక్షా, ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ రావు గ్రామీణ ప్రాంతాన్ని రిప్రజెంట్ చేస్తున్నారని వారు చెప్పారు. అలా అయితే ఇండస్ట్రియలిస్ట్స్ ...

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—అధ్యక్షా, అది మనం వ్యూ చేసినదాన్ని బట్టి వుంటుంది దానికి నేనేం చెప్పేది ? గ్రామాలకు బాగా రిప్రజెంట్ చేస్తున్నారని కొందరంటారు, కొందరు లేదంటారు. మనం వ్యక్తుల గురించి యిక్కడ అనడం న్యాయంకాదు. ఇప్పుడు కమిటీలో వున్న సభ్యులలో కొంతమంది గ్రామాల నుంచి వచ్చినవారు వున్నారు. తిరిగి కమిటీని ఏర్పాటు చేసినప్పుడు గౌరవ సభ్యులు చేసిన సూచనలను తప్పకుండా ఏ మనసులో పెట్టుకుంటాం వాటిలో కొన్నింటి విషయంలో నేను ఏకీభవిస్తున్నాను. ఇది కొంచెం పటిష్టం చేయడానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రంగారెడ్డి :—రూరల్ బేస్డ్ అనడానికి పల్లెటూళ్ళనుంచి 9-30 a.m.
వచ్చి పట్టణాలలో సెటిల్ అయి సర్టిఫికెట్స్ తీసుకువచ్చిన వారికి తప్ప మిగతా వారికి దొరకడంలేదు కాబట్టి జిల్లాపరిషత్ స్కూల్స్ నుంచి వచ్చిన వారికి గ్రామీణ ప్రాంతాలలో చదివిన విద్యార్థులకు ప్రత్యేకంగా సీట్స్ కేటాయింపుకు ప్రభుత్వం సూచన చేస్తుందా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—50 పర్సెంట్ విలేజెస్ నుంచి వచ్చిన వారికి యిచ్చారు అనే మాట. విలేజెస్ నుంచి వచ్చిన వారికి యివ్వకూడదని లేదు. ఇచ్చారు. ఇస్తున్నారు. 50 పర్సెంట్ ఇస్తున్నారు. ఇక్కడ సెటిల్ అయిన వారా, అది సత్తెనపల్లి, ముప్పాళవారా, అని కాదు. వారికి వున్నది ఇక్కడ వుండేవారికి వున్నది. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలలోని విద్యాలయాలలో చదువుకొన్న వారికి యివ్వాలనే నిబంధన పెట్టమని అడుగుతున్నారు కాబట్టి ఆ విషయం పరిశీలన చేసి తరువాత మనవి చేస్తాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—కమిటీ వేశారు. ఈ కమిటీ కాలపరిమితి ఎంత వున్నది. అది ఎప్పుడు రద్దు అవుతుంది. నూతన కమిటీ ఎప్పుడు చేయబోతున్నారు ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—సెపరేట్ క్వశ్చన్ వేస్తే సమాధానం చెప్పగలుగుతాను. ఇప్పుడున్న ఫైల్‌లో లేదు.

L.A.Q No. *3064 postponed from 20-2-80.

re: Open Heart Surgery Equipment in the Hospitals.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఇది చాలా కాంప్లికేటెడ్ ఇదివరలో కూడ ఈ కాంప్లికేషన్‌వల్లనే వాయిదా వేయబడింది. హెల్త్ మంత్రి గారు వచ్చే వరకు వాయిదా వేయమని కోరుతున్నాను.

Sri K. Venkataramayya :—The deputising Minister will give information to the extent it is available. There after the question may be postponed.

Mr. Speaker :—We cannot have piecemeal answering like that. The question.

Short Notice Questions and Answers.

Pumping Scheme for Supply of Drinking Water to the Fishermen of Balusu Tippa.

216-A

*S.N.Q.No. 5765—(V): Sri Malladi Swamy (Kakinada):—Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) The reasons for discontinuance of the pumping scheme for the supply of drinking water to the fishermen of Balusu Tippa, Suburb of Brahmasamedyam in Mummidivaram taluk, East Godavari District; and

(b) the action taken to implement the same?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఎమ్. బాగారెడ్డి):—

(ఎ) తూర్పుగోదావరి జిల్లాలోని బలుసుతిప్ప గ్రామానికి లోగడ రక్షిత నీటి సరఫరా పథకం ఏదీ లేదు. అందుచేత, దానిని కొనసాగించలేదనే ప్రశ్నకు ఆస్కారంలేదు.

(బి) మామూలు ప్రణాళిక క్రింద ఈ గ్రామానికి రక్షిత నీటి సరఫరా పథకాన్ని మంజూరుచేయడానికి సంబంధించి ఒక ప్రతిపాదన ఉన్నది. దాని అంచనా ఖర్చు రూ. 5,00 లక్షలు. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ పల్లాడిస్వామి :—చాల సంవత్సరాల క్రితం బలుసుతిప్ప గ్రామానికి మంచినీటి సరఫరా నిమిత్తం స్కీమ్ వేయడం జరిగింది. కాంట్రాక్టర్‌ను పిలవడం తరువాత నిలిపివేయడం జరిగింది. ఈ నాటివరకు ఈ పథకం అక్కడ అమలు జరుగలేదు. ఈ పథకం మొట్టమొదట్లో రూపొందించబడింది. ఏ కారణం చేతనో నిలిపి వేయబడింది. ఈ మధ్య మరల టేకప్ చేసేస్తున్నారు అని తెలుస్తున్నది కాబట్టి ఎంత కాలంలో పూర్తి అవుతుంది ఆ గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా చేస్తారా ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—1964 లో యిటువంటిది ఒకస్కీమ్ తీసుకోబడి ఉండెను 30 వేల రూపాయల ఎస్టిమేట్. దానిలో 50 పర్సంట్ గవర్నమెంటు గ్రాంట్. 1/4 వంతు లోన్, 1/4 కంట్రిబ్యూషన్‌తో తీసుకోబడి ఉండెను. చాల రోజులు అయిపోయింది. ఇంకో స్కీమ్ 5 లక్షల రూపాయల ఖర్చుతో వేయబడి గవర్నమెంట్ పరిశీలనలో వున్నది కలెక్టరు ఒపీనియన్‌కు పంపడం జరిగింది. కలెక్టరు ఒపీనియన్ ఏ విషయ లో అంటే అక్కడ పంచాయితీ కమిటి రిజల్యూషన్ కావాలి? నాళ్ళ యిన్‌కం, ఎక్స్‌పెండిచర్ పట్టిక కావాలి. కంప్లీట్ చేసిన తరువాత వారు మెయిన్‌టెయిన్ చేయగలుగుతారా? అని కలెక్టరు ఒపీనియన్‌కు వ్రాసి పంపించారు, అదృష్టవశాత్తు దాని యిన్‌కం నాలుగు వేల రూపాయలకు తక్కువ వున్నది కాబట్టి ఎటువంటి కంట్రిబ్యూషన్ యివ్వవలసిన అవసరంలేదు. మొత్తం 5 లక్షల రూపాయలు గవర్నమెంటు ఖర్చుపెట్టి చేస్తుందని మనవి చేస్తున్నాను కలెక్టరు రిపోర్టు కొరకు వెయిట్ చేస్తున్నాము.

Protected Water Supply Scheme to Atmakur Town

216-B

S.N.Q. No. 5766-Q:-Sri K. Veera Reddy (Amarchinta) :—Will the Minister for Panchayatiraj be pleased to state :

(a) whether protected water supply scheme was sanctioned and started in Atmakur town of Mahabubnagar district by the public works department in the year 1973-74;

(b) the reasons for stopping the work;

(c) whether it is a fact that the scheme was recently transferred to the Panchayat Raj Department;

(d) if so, whether funds have been provided and tenders were called for;

(e) the period required to complete the work; and

(f) whether water will be made available to the residents of the town before the month of May, 1980?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఎమ్. బాగారెడ్డి):—(ఎ) అవునండి.

(బి) నిధులకొరత మూలంగా ప్రజారోగ్యశాఖ పని కొనసాగించలేక పోయింది.

(సి) అవునండి.

(డి) పరిపాలనా మంజూరు ఇవ్వడం జరుగుతున్నది. తదుపరి చర్య త్వరలోనే తీసుకోబడుతుంది.

(ఇ) నిధులు సమకూర్చిన తరువాత, ఒక ఏడాదిలో పని పూర్తి కాగలదు.

(ఎఫ్) సాధ్యంకాదండి.

శ్రీ కె. వీరారెడ్డి :— ఇది చాల సంవత్సరాల తరబడి ఆగిపోయిన పని ఎన్ని రోజులలో అప్రూవ్ చేసి శాంక్షన్ చేస్తారు? ఎప్పుడు టెండర్స్ పిలవబడతాయి. స్పెసిఫిక్‌గా చెపితే బాగా వుంటుంది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— వారం రోజులలో శాంక్షన్ చేస్తాము. తొందరలోనే టెండర్స్ కాల్ ఫర్ చేస్తాము.

Matters Under Rule 329

re: (1) Misappropriation in the Purchase of Books in connection with the International Year for Children.

Mr. Speaker: — The Minister says information is not available immediately. He requests postponement of the matter.

శ్రీ ఎమ్. ఓంకార్ :— నేను చెప్పవలసింది చెపుతాను. తరువాత వారు సమాధానము చెప్పవచ్చు.

అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంలో వారి అభివృద్ధి నిమిత్తము కేటాయించబడిన నిధులు వారి సాహిత్యం కొనుగోలు విషయంలో చాల దుర్వినియోగము అయిపోయింది. మీకు నేను కొన్ని ఉదాహరణలు యిస్తాను. పోతనామాత్యుడు. టైటిల్ పేజ్. దాని రచయిత గాంగవరపు శేషాద్రి. 76 పేజీల పుస్తకము. 7 రూపాయలు వెల లోపలకు వెడితే పందెం, బైటపడ్డ బ్రతుకులు అని వున్నది. పోతనామాత్యుని పేరే లేదు. జాతీయ కవులు అని టైటిల్ పేజి. మునిపల్లె రామారావు రచయిత. 76 పేజీలు. 7 రూపాయలు వెల. లోపలకు వెడితే పందెం, బైటపడ్డ బ్రతుకులు అని వున్నది. జాతీయ
9-40 a.m కవులు ఒక్కరూ లేరు. మార్క్స్–సమాజము. ఇది కూడ 76 పేజీలు. 7 రూపాయలు వెల. రచయిత. పార్థసారధి. అదే విధంగా లోపల పందెం. బైటపడ్డ బ్రతుకులు. ఇందులో మార్క్స్ అనేవాడు ఎక్కడా లేడు. ఆంగ్ల కవులు. 48 పేజీల గ్రంధము. మునిపల్లె రామారావు రచయిత. 7 రూపాయలు వెల. లోపల చూస్తే అభిజ్ఞాన శాకుంతలం అని వున్నది. ఆంగ్లకవి ఒక్కడూ లేడు. పార్టు 2 ఆంగ్లకవులు. 38 పేజీలు. 7 రూపాయలు వెల. లోపల మాతృప్రేమ, సివిలైజేషన్ అని వున్నది. శ్రీశైల చరిత్ర. 40 పేజీలు ధర. లోపల విప్పిచూస్తే గుడుంబ, తోడేలు–అవ్వ, కుందేటి చెవులు. పంచదార మనిషి. అసలు శ్రీశైల మహాత్మ్యం లేదు. దేవుడు లేడు. ఆంధ్ర ప్రవీణులు, 40 పేజీలు, 7 రూపాయలు వెల. లోపల విప్పిచూస్తే రామ చిలుక, విజ్ఞానార్జన. అన్నదమ్ములు.

మంచుపిల్లి. బాపూజీ. ఆయన పేరు మీద 40 పేజీల పుస్తకం వ్రాసి నాలుగు రూపాయల ధర వేసారు. లోపల జాతకఫలం, ముగ్గురు త్రాగుబోతులు, ప్రేమ పాశం, ధర్మ ప్రభవులు. ప్రవరుడు, అన్నపూర్ణ, అనే పుస్తకం. 36 పేజీలు, 7 రూపాయలు వెల. ఇక్కడ దొంగ కన్నంలో దొరికినట్లు దొరికాడు. టైటిల్ పేజీ మార్చలేదు బాలకృష్ణుడు అని వెల రు 1-50. అనపర్తి సీతా రామాంజనేయులు వ్రాసిన పుస్తకానికి పైన టైటిల్ పేజీ ప్రవరుడు అన్నపూర్ణ. డాక్టరు గుజ్జు. భానుమూర్తి పెట్టి; ధర 7 రూపాయలు వేసి కొట్టి పారేశారు అసలు సంగతి—లోపల వున్నది వేరే మాటర్. అలాగే 'మందారం' అనే కథల సంపుటి వుంది ఇది పాఠశాలలకు ప్రిస్క్రైబ్ చేశారు. ప్రొసీడింగ్సు ఆర్.సి. 955-4/58 ప్రకారంగా ప్రిస్క్రైబ్ చేశారు. ధర రు. 3-50 లు. అది ఇప్పుడు అంతర్జాతీయ బాలలకోసం కొనుగోలు చేయమన్నారు. ఈ రకంగా నా వద్ద 33 పుస్తకాల జాబితా ఉన్నది. అందులో అనేక ఆశ్చర్యకరమైన విషయాలున్నాయి, శ్రీమద్ ఆంధ్ర మహాభారతం, విరాటపర్వం ఒకటవభాగం అన్నారు కవరు మీద, లోపల విరాటపర్వం మూడవభాగం వుంది. వెల 12-50 పైసలు. ఇవన్నీ చిన్న పేజీలు. అలాగే విరాటపర్వం రెండవ భాగం అని కవరు మీద వుంది, లోపల వున్నది అరణ్యపర్వం, 7వ భాగం వున్నది. భక్త అక్క మహాదేవి—ఆమె పేర వ్రాసిన పుస్తకం—40 పేజీలు. అయిదు రూలు. లోపల అదృష్టఫలం మళ్ళీ పండింది. అని వుంది. అలాగే వివేకానందుడు—40 పేజీలు వెల 5 రు.లు. లోపల అమాయిక రంగన్న—ఇంకొకటి కిడలిబాయి లోపల తెక్కల గుర్రం—40 పేజీలు వెల 5 రు.లు. ఇట్లా నా వద్ద 33 పుస్తకాలున్నాయి, వీటన్నింటికి టైటిల్ పేజీ మీద ముద్రించిన పేరుకూ. లోపలఉన్న విషయానికి సంబంధం లేదు. అతి చిన్న పుస్తకాలు, అన్నీ 48, 50 పేజీల లోపలనే వున్నాయి. వెల మాత్రం ఏడు రు.ల నుంచి అయిదు రు.ల వరకు వున్నది. ఈ విధంగా లక్షలకొద్ది రూపాయలు గుంటూరుజిల్లాలో వీటిపై వ్యయం చేయబడింది. ఈ విషయం యిప్పుడే కాదు. 28-6-79న ఒక ప్రముఖ దినపత్రిక ప్రత్యేక విలేఖరి పంపిన రిపోర్టు అచ్చువేయడం జరిగింది. ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం జరిగింది. నేను కూడ దీనిపై ప్రభుత్వానికి ఒక రిప్రజెంటేషను ఇవ్వడం జరిగింది. మాచర్ల, గురజాల, పిడుగురాళ్ల సమితులలో ఈ విధంగా జరిగింది. సమితి ఒక్కింటికి 24 వేల రు.ల చొప్పున ఈ పుస్తకాలు కొనుగోలు చేయడం కొరకు ఇచ్చారు, ఈ విధంగా ఒకచోటనే లక్షా 20 వేల రు.లు దుర్వి నియోగం అయినది. ఇందులో జిల్లాపరిషత్తు సెక్రెటరీగారి చెయ్యి ఎంత? బి.డి.ఒ. ఇ.వో. ల చెయ్యి ఎంత? ఆ భగవంతుడనే వాడు వుంటే....

శ్రీ కె. రోశయ్య :—ఓంకార్ గారికి భగవంతుడు కనబడుతున్నాడు.

శ్రీ ఎం. ఓంకార్ :—నాకు కనబడటం కాదు భగవంతుడు కనబడే వారి గురించి మాట్లాడుతున్నాను. ఇందులో శ్రీశైలమూ లేదు. మహాభారతము లేదు....

మిస్టర్ స్పీకర్:—ఆ రూపములోనయినా దేవుడు కనబడితే గొప్పసంగతే.

శ్రీ ఎం. ఓంకార్:—ఏ పేరుతోనయినప్పటికి వాస్తవం బయటకు రావాలి. నేను ప్రభుత్వానికి మీ ద్వారా మనవి చేస్తున్నాను ప్రత్యేకంగా — ఇంత పెద్ద కుంభకోణం—మిగతా జిల్లాల్లో ఎట్లా జరిగిందో నాకు తెలియదు— దీనిపై సి.బి. సి.ఐ.డి ద్వారా ఎంక్వయిరీ చేయించండి నాకు రిప్లయ్ యిప్పించడమే కాదు, ఎంక్వయిరీ చేయించాలి, యీ పుస్తకాల కట్ట మీకు పంపిస్తున్నాను. దీనికి సంబంధించిన మంత్రిగారికి అప్పగించండి. మొత్తం కుంభకోణం బయటకు తియ్యండి. దీనిపై తీసుకునే యాక్షను ఏమిటో నాకు తెలియాలి. ఈ సమావేశంలోనే యిది జరగాలి. ఏవో మాటలు చెప్పడం కాకుండా, దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవాలి. దీనికొరకు చాలా పరిశోధన జరిగింది. నేను యీ పుస్తకాలు యిస్తున్నాను, ఆధారయుక్తంగా నేను చెప్పాను. మీవద్ద బిల్సు ఉన్నాయి ఇంత పెద్ద కుంభకోణం జరిగినప్పుడు, దీనిని తేలిగ్గా కొట్టివేయకుండా, ఏదో మార్క్సిస్టు సభ్యుడు చెప్పాడు అని కాకుండా, దీనిపై సి.బి సి.ఐ.డిచే ఎంక్వయిరీ చేయించాలి. ఇందులో ఘరానా పెద్దమనుషులు వున్నారు, టైటిల్ పేజీకి లోపల విషయానికి సంబంధం లేదు. బాలల సంవత్సరం కొరకు దొంగ టైటిల్స్ అచ్చువేసి. 40 పేజీలు 7 రు.లు, 30 పేజీలు 5 రు.లు పెట్టి లక్షల రూ.లు యీ విధంగా కాజేశారు, దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎం బాగారెడ్డి:—అధ్యక్షా, ఇప్పుడే రెండు నిమిషాల కిందట నాకు కొంత ఇన్‌ఫర్మేషన్ వచ్చింది అది చదివి వినిపించమంటే చదివి వినిపిస్తాను. ఇందులో కొంతమందిని సస్పెండు చేశారు కొంత యాక్షన్ తీసుకున్నారు. ఆ యాక్షన్ తీసుకున్నది నాకు శాటిస్‌ఫాక్టరీగా లేదు. గవర్నమెంటుకు శాటిస్‌ఫాక్టరీగా లేదు, ఇందులో సరియైన చర్య తీసుకోమనే అనుమానం వారికి వుండవలసిన అవసరం లేదు, ఇటువంటి విషయం వచ్చినప్పుడు తప్పకుండా ఎవరయితే యీ పని చేశారో, ఇందుకు బాధ్యులయిన వారిని తప్పకుండా శిక్షించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. కఠినంగా శిక్షించడం జరుగుతుంది. ఇక్కడ నుంచి అధికారులను పంపించి దీనిపై నేను ఎంక్వయిరీ చేయిస్తాను. ఆర్.డి.ఓ కూడా ఎంక్వయిరీ చేశారు. ఆ రిపోర్టు ఇంకా నాకు రాలేదు. నేను చూస్తాను. రిపోర్టు త్వరగానే తెప్పించుకుంటాను ఇక్కడనుంచి ఆఫీసర్సును పంపించి, ఎంక్వయిరీ చేయించి కఠినంగా శిక్షిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:—ఇది మామూలు ఆఫీసర్సు ద్వారా అయ్యేదికాదు, సి.బి.సి.ఐ.డి ద్వారా చేయించాలి. లేదా ఒక ఆనెస్ట్, ఇంపార్షియల్ ఐ.ఎ.ఎస్ ఆఫీసర్‌ను పంపించాలి. అక్కడ జిల్లా కలెక్టరు, పరిషత్తు సెక్రెటరి వల్ల లాభం లేదు...

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఇక్కడ నుంచి పంపిస్తామని మనవి చేశాను.

Sri S. Jaipal Reddy :—This is a capital fraud of the year. సమగ్రమైన సమాచారం మంత్రిగారు ఇవ్వలేదు. అందుకు మేము వారిని బ్లేమ్ చెయ్యడం లేదు. ఇప్పుడు ఓంకార్ గారు ఇంత పెద్ద విషయాన్ని బయట పెట్టిన తరువాత, మంత్రిగారికి తెలిసినదంతా మాకు తెలియకపోవడం న్యాయంకాదు. వారికి పూర్తిగా తెలియలేదు కాబట్టి వారు చెప్పలేదు. దానిని మేము అర్థం చేసుకుంటాము. అయితే, రేపో ఎల్లుండో దీనిపై సమగ్రమైన సమాచారం మీరు సభకు అందజేయవలసిన అవసరమున్నది. తరువాత, ఏమి యాక్షన్ తీసుకున్నారో అది కూడ.

శ్రీ ఎం. బాగారెడ్డి :—నేను ఇన్‌కంప్లీట్ ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చే బదులు, యీ హౌస్ సెషన్‌లో ఉన్నప్పుడే, నేను తీసుకున్న యాక్షన్ కూడ చెబుతాను.

Mr. Speaker :—Not only information but also the punishment meted out will be informed to the House

re : (2) Agitation by the Students of Post-Graduate Centre, Anantapur.

శ్రీ ఆ వెంకటరామయ్య :—అధ్యక్షా, ఇది అనంతపురం పి.జి సెంటర్‌లో జరిగిన ఉదంతం. నాటిమాటికి అనంతపురం పి.జి. సెంటరులో విద్యార్థులకు, డైరెక్టరుకు, స్టాఫ్‌కు మధ్య జరుగుతున్న అల్లర్లవలన ఆర్థిక నష్టాలు చాలా దారుణంగా ఉన్నాయి. అక్కడ కొంతమంది గార్డనర్స్‌ను మార్చినందువలన గొడవ ప్రారంభమైంది. డైరెక్టరును కొట్టడం, తరువాత డైరెక్టరు స్టూడెంట్సును కొట్టించడం, ఆసుపత్రిలో ఎడ్మిట్ చెయ్యడం, ఎగ్జామినేషన్స్ పోస్టుపోన్ చెయ్యడం చివరకు పి.జి. సెంటరు క్లోజ్ చెయ్యడం యిదంతా జరిగింది. దీనిపై మంత్రిగారు స్టేట్‌మెంట్ చేసిన తరువాత నేను మాట్లాడతాను

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె):— అధ్యక్షా, వెంకట్రామయ్య గారు చెప్పినట్లుగా, అక్కడ పి.జి. సెంటరు డైరక్టరు చాలా హైహ్యాండెడ్‌గా 9-50 a.m.
వ్యవహరిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. స్టూడెంట్స్ యూనియన్ చైర్మన్ రామకృష్ణ ఇతర విద్యార్థి మిత్రులు తమ కష్ట నిష్ఠూరాలు చెప్పుకోడానికి ఆయన ముందుకు వెళ్ళారు. సామాన్యమైన మర్యాద ఐనా చూపకుండా వారు చెప్పింది వినకుండా గెట్ ఔట్, గెట్ ఔట్ అనడం, జవానుల చేత గెంటిస్తాను అనడం జరిగింది. వారు ప్రొటెస్ట్ చేసి పైకి వచ్చారు తరువాత కాంపస్‌కు పోలీసులను పిలిపించి వారిని సస్పెండ్ చేయడం జరిగింది. దానికి నిరసనగా విద్యార్థులు వర్కింగ్ బహిష్కరిస్తే, ఆయన తమ అనుయాయులను ప్రోత్సహించి విద్యార్థులను కొట్టించడం, పోలీసులు లాఠీ ఛార్జి చేయడం, విద్యార్థులు గాయపడటం — మొత్తము పరిణామాలు ఈ పరిస్థితికి వచ్చాయి. - ఈ పి.జి. సెంటర్లో డైరక్టర్లు అనేక సందర్భాలలో విద్యార్థుల న్యాయమైన కోరికలను పెడచెవిని పెట్టడం

జరిగింది అక్కడ ఆందోళన పెరిగి చివరకు పి.జి. సెంటరు మూత పడడం జరిగింది దీనికి డైరక్టర్‌గా ఉన్న విశ్వనాధం దారుణమైన ప్రవర్తన సహించలేని విషయం, అక్కడ లాఠీ ఛార్జి జరగడానికి బాధ్యులైన వారిపై విచారణ జరపాలి, అక్కడ డైరక్టరును ట్రాన్స్‌ఫరు చేస్తే తప్ప అక్కడ పరిస్థితులు ప్రశాంతం కావు.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్):— అధ్యక్షా, విద్యార్థులపై అన్యాయాలు అక్కడ శ్రీదేవి గారి కాలం నుండి జరుగుతున్నవే, ఇప్పుడు ఆమె పోయింది, తరువాత విశ్వనాధంగారు వచ్చారు, ఆయన వచ్చిన తరువాత విశ్వ శాంతికలిగే పరిస్థితులు పోయి మరలవారిపై దౌర్జన్యాలు జరగడం ప్రారంభమైనవి. విద్యార్థులు డైరక్టరు వద్దకు తమ సమస్యలను చెప్పుకోడానికి పోతే వినడం సబబు. అట్లా కాకుండా వినకుండా వారిని పొమ్మని, పోకుంటే మెడ పట్టి గెంటించారు, అందుకు వారు ఇదేమి అన్యాయం అంటే పోలీసుల చేత లాఠీ ఛార్జి చేయించారు, కొంతమందికి దెబ్బలు తగిలి హాస్పటలులో పడి ఉన్నారు. ఈ విషయం మంత్రి గారికి చెప్పడం జరిగింది. పి.జి. సెంటరును మూసివేసారు, తరువాత పోలీసులతో కేసులు పెట్టించారు, అక్కడ వెంటనే ప్రశాంతత నెలకొనాలంటే విద్యార్థులపై జరిగిన పోలీసుల ప్రవర్తనపై ఇంక్వైరీ చేయించాలి, వారిపై కేసులు బనాయించారు, వాటిని ఉపసంహరించుకోవాలి, ఆ విధంగా అక్కడ ప్రశాంతత నెలకొల్పి డైరక్టరు గారిని ట్రాన్స్‌ఫర్ చేయడానికి మంత్రి గారికి అధికారం లేక పోవచ్చును కనుక ఏ ఇతర చర్యలు తీసుకుని ఐనా వారు అక్కడ లేకుండా చేయడం అవసరం, లేకపోతే అక్కడ ప్రశాంతత ఏర్పడడం అసాధ్యం కనుక అవసరమైతే ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చి ఐనా వారు అక్కడ లేకుండా చేయాలి, ఈ పి.జి.సెంటరే కృష్ణదేవరాయ యూనివర్శిటీ కావలసి ఉంది అక్కడ ప్రశాంతత ఉంటే తప్ప అది సాధ్యం కాదు, అది మంత్రిగారి చేతుల్లో విశ్వనాధంగారి చేతుల్లో ఉంది, అందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—గౌరవ సభ్యులు రూలు 329 క్రింద ఈ నోటీసు ఇవ్వగానే అక్కడి విషయాలనుగురించి సమాచారం సేకరించడం కొంత జరిగింది. పూల సుబ్బయ్యగారు చెప్పినట్లు, కొంతమంది విద్యార్థులువచ్చి ఒక మెమొరాండం ఇవ్వడం కూడా జరిగింది. 16-2-80 వ తేదీన రామకృష్ణ సూర్యనారాయణాచారి అనే ఇద్దరు విద్యార్థులు ఇంకా 20 మంది కలిసి అక్కడఉండే గార్డెనరు అపాయింట్‌మెంటు గురించి మిగతా కొన్ని విషయాలు గురించి డైరక్టరుగారితో మాట్లాడడానికి వెళ్లినప్పుడు. వారు చెప్పిన దానిపై ఎడ్మినిస్ట్రేటివ్ మాటర్సు గురించి మీకు ఎందుకు, మీకేమైనా ఇబ్బందులుంటే నేను చూస్తాను అని చెప్పినప్పుడు ఆయనపై ఫైల్సు ముఖాన కొట్టారనే మాట చెబుతున్నారు. దానిపై

విద్యార్థులు తగాదా పడడం, రెండు ముఠాలు కావడం, పోలీసులను రప్పించడం తరువాత డైరెక్టరు రక్షణ కోసం పోలీసులను కోరడం జరిగినట్లు తెలుస్తున్నది. ఏది ఏమైనప్పటికి, ఇందులో ఏమైనా కొంత నిజంఉన్నా, అబద్దం ఉన్నా, వాస్తవం ఏమిటి అనేది దర్యాప్తు చేయడానికి రేపే మా డిపార్టుమెంటు నుంచి ఒక సీనియర్ అధికారిని పంపి ఇంక్వైరీ చేయిస్తాము. ఆ ఇంక్వైరీ రిపోర్టు వచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. డైరక్టరుగారిని అక్కడ ఉండే ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరును ఇక్కడకు రావాలని కోరడం జరిగింది. వారితో కూడా మాట్లాడుతాము. విద్యార్థులకు ఎకడమిక్ ఇయర్ నష్ట్ కాకుండా వీలైనంత త్వరలో పి.జి. సెంటర్ ఓపెన్ చేయడానికి తగిన కట్టుదిట్టాలు ఏర్పాటు చేస్తామని మనవిచేస్తున్నాను. కేసుల విషయంలో వారు ఒక మాట చెప్పారు. అన్నింటి పై సమగ్రంగా రిపోర్టు వచ్చిన తరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. డైరక్టరు గారిని మార్చాలనే మాట చెప్పారు. ఒక వైపు యూనివర్శిటీలు ఆటోనమస్‌గా ఉండాలనే మాట మనం మాట్లాడుతున్నాము. పి.జి. సెంటరు ఆటోనమస్ బాడీ. దానికి ఒక డైరక్టరును వేసిన తరువాత ఆయనను మార్చాలంటే ఎస్. వి. యూనివర్శిటీ చట్టం ప్రకారం కొన్ని ప్రొవిజన్సు ఏవైతే ఉన్నాయో వాటి ప్రకారం చర్య తీసుకోగలుగుతాము. ఏదైనా ఇన్సిడెంటు జరిగినప్పుడల్లా అప్పటి కప్పుడు మార్చే అవకాశం లేదు. పరిస్థితులను అదుపులో పెట్టడానికి సరైన పరిస్థితులు ఏర్పడడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మనవిచేస్తూ రేపు మా సీనియర్ ఆఫీసరు వెళ్ళి ఇంక్వైరీ చేసి రిపోర్టు వచ్చిన తరువాత నిర్ణయం తీసు కోడం జరుగుతుంది. ఏమి నిర్ణయం తీసుకున్నామనే విషయం సభ వారికి తరువాత తెలియచేస్తాము.

శ్రీ కె. వెంకట్రామయ్య:— మంత్రిగారు ఇంక్వైరీ చేస్తాం అన్నారు. ఇంతకు ముందు అక్కడ జరిగినవి కూడా కొన్ని విషయాలు అశాంతి కారణాలుగా ఉన్నాయి. ఇవి ఎందువల్ల జరుగుతున్నాయి అనేది చూడవలసి ఉంది. ఆటోనమస్ బాడీ ఐనంత మాత్రంచేత హెల్ప్‌లెస్ కండిషన్‌లో ప్రభుత్వం ఉందా? ఆ డైరక్టరు అక్కడ ఇన్‌డిస్పెన్సబులా అనేది చూడాలి. అక్కడ ప్రశాంత పరిస్థితులు కోసం ఆయనను మార్పు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— ప్రభుత్వం హెల్ప్‌లెస్ కండిషనులో ఉందని నేను చెప్పలేదు. తీసుకునే చర్య చట్టబద్ధంగా తీసుకోవాలి కనుక ఎస్. వి. యూనివర్శిటీ చట్టం ప్రకారం తీసుకోవాలి కనుక రెండు వైపులా ఫాక్ట్స్ తెలుసుకుని చర్య తీసుకోడం ఉంటుంది.

re: (3) Boycotting Examination by Girl Students of Osmania University as a protest against In-human Behaviour against them on the occasion of Holi Festival.

10 00 a.m. శ్రీ ఎ. వెంకయ్య నాయుడు (ఉదయగిరి):—అధ్యక్షా, ఈ నెల రెండవ తారీకున హోలీ పండుగ రోజున ఉస్మానియా యూనివర్శిటీ మహిళా వసతి గృహంలోను ఆంధ్ర మహిళా సభ విద్యార్థినుల వసతి గృహంలోను చెప్పడానికి వీలు లేని అసహ్య కరమైన అనాగరికమైన సంఘటన జరిగింది. ఈ విషయాన్ని శాసన సభ ముందుకు తీసుకురావడానికి చాలా బాధపడుతున్నాను. ఆ రోజు హోలీ పండుగ కావడంతో యూనివర్శిటీ విద్యార్థులు కొంతమంది మహిళా విద్యార్థినుల హాస్టలులో బలవంతంగా ప్రవేశించి ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు మూడు బాచెస్‌గా 100—150 మంది విద్యార్థినులు గదుల్లో ఉన్నా, బాత్ రూముల్లో ఉన్నా, కిచెన్ దగ్గర ఉన్నా, వారి అనుమతి లేకుండా ప్రవేశించి బలవంతంగా అనేక రకాల రంగులు రుద్దడం, చేతుల్లో పట్టుకోడం, వారి కాస్మెటిక్స్ తీసుకుని బలవంతంగా రుద్దడం చేయడం జరిగింది. వారు ముఖానికి రంగు పూసుకుని ఐడెంటిఫికేషన్ లేకుండా రెండు హాస్టల్సులోని మొత్తం విద్యార్థినులను భయ భ్రాంతులను చేసిన సంఘటన మన దృష్టికి వచ్చింది.

హోలీ పండుగ సందర్భముగా గాని రాగింగ్ విషయంలో కాని రాష్ట్రంలోని ఏ యూనివర్శిటీలోను, ఏ లేడీ హాస్టల్‌లోను, ఎప్పుడూ కూడ యిలాంటి దారుణ సంఘటన జరిగిన విషయం మన దృష్టికి రాలేదు. ఎంత తీవ్రమైనది కాకపోతే విద్యార్థినులు ఊరేగింపుగా వచ్చి ముఖ్యమంత్రిగారికి, స్పీకర్ గారికి చెప్పుకొనవలసిన పరిస్థితి వచ్చినదో ఆలోచించండి. వారు ఎంత బాధ పడ్డారో, వారు ఎంత అవమాన పరచబడినారో ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరం వుందని అనుకొనడం లేదు. అన్నింటికన్న ముఖ్యమయిన విషయం ఈ యావత్తు సంఘటన జరుగుతున్న సందర్భములో ఆ హాస్టల్ ముందు పోలీసులు కాపలా వున్నారు. 15, 20 మంది పోలీసులు వున్నారు. అక్కడ నిలబడి వున్నారు. **Moreover,** when the final batch entered into the ladies hostel, 4, 5 Sub-Inspectors also came to the Hostel. They did not do anything to obstruct the students from doing all obscene activies in the hostel. అక్కడ సబ్ ఇనస్పెక్టరు, పోలీస్ కానిస్టేబుల్సు వున్నారు. వార్డెన్ వసతి గృహం ఈ లేడీస్ హాస్టల్ కి ఎదురుగా వుంది. వారంతా అక్కడ వున్నప్పటికి వారెవ్వరూ పట్టించుకోకపోతే విద్యార్థినులు భయపడి ఏదో రూములో దూరే పరిస్థితి వస్తే వాటి తలుపులు బద్దలు కొట్టిన సంఘటన జరిగింది. యూనివర్శిటీ హాస్టల్‌లో ఈ విధంగా జరిగినందుకు మాజీ విద్యార్థి నాయకుడైన నాకు తలతీసివేసినట్లుగా వుంది. మన సోదరీమణులకు ఈ అవమానం జరిగింది. వారు ఏవిధంగా అవమానపడి వుంటారో? విద్యార్థులు ఏదో చిలిపి చేష్టలు చేస్తారు అనుకోవచ్చు. కాని ఇక్కడ జరిగిన చర్య సభ్యత, మానవత్వము గల ఏ వ్యక్తి సహించడానికి వీలులేదు. శాసనసభలో చెప్పడానికి వీలులేని సంఘటనలు కూడ అక్కడ జరిగిపోయినవని మనవిచేస్తున్నాను. దానినిబట్టి దీనితీవ్రతను సభ అర్థము చేసుకొనవచ్చు. వార్డెన్ వసతి గృహము ఎదురుగా వున్నా కూడా విద్యార్థులు యిటువంటి సంఘటనలు

పాల్పడుతూ వుంటే ఎందుకు చర్య తీసుకోనలేకపోయారు? పోలీసు ఎందుకు జోక్యము చేసుకోనలేకపోయింది ? ఆతరువాత సాయంత్రం 4 గంటలకు వార్డెన్ వచ్చి ఆమెతో ఎందుకు చెప్పలేదని చెప్పి విద్యార్థినులను చివాట్లు పెట్టినదట, ఈ విధంగా బాలురు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వుంటే భయముతో, ఆందోళనతో వెంటనే వార్డెన్‌కి చెప్పే ఆలోచన విద్యార్థినులకు వుండకపోవచ్చు. What the Warden was doing at that time. She was expected to reside infront of the Hostel only where she is having an official residence. She has faild utterly in discharging her responsibility. Police also faild in taking action or atleast approching the University authorities also. ఏ వర్గానికి చెందిన విద్యార్థులు వున్నప్పటికి జరిగిన తప్పు విషయంలో చాల కఠినంగా వ్యవహరించవలసిన అవసరం వుంది I am assuring the Chief Minister that we are one with the Government in this issuse. గూండాలు రాజకీయాలు వున్నా కఠినంగా వ్యవహరించాలి. రాజకీయంగా వుంటారని అనుకోను. ప్రభుత్వంతో అందరూ సహకరిస్తారు. మొత్తము విచారణ జరిపించవలసిన అవసరం వుంది. డి.ఐ.జి. ఇంటెలిజెన్స్‌తో విచారణ జరిపించాలి. ఎవరైతే ఈ సంఘటనకు లోను అయినారో వారు బాలుర పేర్లు చెప్పడానికి భయపడినారు. విద్యార్థుల పేర్లు చెప్పే పరిస్థితిలేదు. ఈ సంఘటన జరిగిన తరువాత విద్యార్థినిలు తీసిన ఊరేగింపులో విద్యార్థినులకు తోడుగా పాల్గొన్న బాలురను వారికి సహాయంగా వస్తారా అని వారిపైన అంతకు ముందు విద్యార్థినుల పైన అటాక్ చేసినవారే వీరిపైన అటాక్ చేయడం జరిగింది. When this matters brought to the notice of Vice-Chancellor and the Police, Police have arrested the people who helped the girls. ఇలాంటి పరిస్థితి ఎందుకుజరిగినదో అర్థం కావడంలేదు ఈ విషయం మొత్తమును పరిశీలనలోకి తీసుకొని డి.ఐ.జి. (ఇంటెలిజెన్స్) స్థాయిలోనివారిచే విచారణ చేయించాలని వార్డెన్ సరియైన చర్య తీసుకోనలేదు కాబట్టి ఆమెపైన డిపార్టుమెంటల్ యాక్షను తీసుకోవాలని మనవి చేస్తున్నాము. అక్కడున్న 14 మంది నేరస్థుల పేర్లు యిచ్చినప్పుడు వారిని శిక్షిస్తామని చెప్పి ఈ రోజువరకు వారిని శిక్షించకుండా వుండడం జరుగుతున్నది. విద్యార్థినిలు బయటకు వచ్చి ముఖ్యమంత్రిగారిని కలుద్దామని ఊరేగింపుగా వస్తే వారిని పెట్రోల్ బంక్ దగ్గర 2 గంటల సేపు వుంచారు. అది ఏమీ రాజకీయ పార్టీల ఊరేగింపుకాదు. వారిని 2 గంటల సేపు ఆపారు. ఆ రోజున ముఖ్యమంత్రిగారు లేకపోవడంతో మరునటి రోజున కలుస్తామని చెప్పారు. తమకు చెప్పారు. ఇది ఒక మూవ్‌మెంట్‌గా తయారై దీనిపైన చర్చ జరగడం మంచిది కాదు. కనుక ఇంటెలిజెన్స్ డిపార్టుమెంటు చేత విచారణ చేయించాలని, వార్డెన్ మీద చర్య తీసుకోవాలని విద్యార్థులు ఏ వర్గానికి చెందినప్పటికి వెంటనే చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. విద్యార్థినులు ఆందోళన అర్థము చేసుకొని వెంటనే చర్య తీసుకోనపోతే దాని పరిణామాలు వేరేవిధంగా వుంటాయి. అది మంచిదికాదు. వారు పరీక్షలను బాయ్‌కాట్ చేస్తున్నారు. ఎందుకు చేస్తున్నారని అడిగితే When we are frightened

మా మనస్సులు సరిగా లేనపుడు ఎట్లా వ్రాయగలము? ఆ సంఘటనను తలచు కొంటేనే శరీరము కంపిస్తున్నదని అన్నారు. అందువల్ల ఈ విషయాన్ని అర్థము చేసుకొని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవడం అవసరం. ప్రభుత్వం ఇటువంటి సంఘటనలను సహించదని తెలిసేవిధంగా డిటరెంట్ యాక్షన్ తీసుకో వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటరావు :— ఇది చాల అసభ్యకరమైన సంఘటన. హోలీ పండుగ రోజున కొంతమంది అన్‌హోలీగా ప్రవర్తించిన తీరు కాబట్టి అన్ని రాజ కీయపక్షాల సభ్యులు డిటరెంట్ యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నారు. ఇది ప్రభుత్వానికి మంచి సూచన కాబట్టి సీరియస్‌గా తీసుకోవాలి. స్టూడెంట్స్ కమ్యూనిటిస్ వెనుక వుండి కొంత హూలిగాన్ యాక్టివిటీస్ చేసేవారు ప్రతి జిల్లా కేంద్రములలోను, రాజధాని నగరములోను వున్నారు వారిని కనుక అదుపు లోకి తీసుకొంటే స్టూడెంట్ కమ్యూనిటీ ఫ్రీగా చదువుకొనడానికి అవకాశము కలుగుతుంది. ఇప్పుడు మంచి అవకాశం వచ్చింది. అందరూ బలపరచే విషయం కాబట్టి ప్రభుత్వము సీరియస్‌గా తీసుకొని హూలిగాన్ యాక్టివిటీస్ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలి ఇటువంటివి సాగడానికి వీలులేదనే మాటను ప్రభుత్వం ఋజువు చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చాల గౌరవంగా మాట్లాడారు. యూనివర్శిటీలో జరగడం విచారించదగిన విషయం. గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ వున్న స్థలము. ఆడవారు చదువుకొనడమే తక్కువ. అందు లోను ఉన్నత విద్యలో ప్రవేశించేవారే తక్కువ. హైదరాబాదు నగరములో ఇంత అనాగరికమైన చర్య జరిగింది అంటే అది క్షమించరాని విషయము. మంత్రిగారి సమాధానము ఎట్లా వుంటుందో ఇద్దరిని సమానము చేస్తారో ఏమో

10-10 a.m. ఏమైనా జరిగిన సంఘటన క్షమించరానిది. భవిష్యత్తులో ఏ యూనివర్శిటీలోను ఇటువంటివి జరగకుండా చూడవలసిన అవసరం వుంది. కుళ్ళిపోతున్న బూర్జువా వ్యవస్థకు అరాచకపు లక్షణము. ఈ అరాచకపు లక్షణమును అదుపులో పెట్టక పోతె బాగుండదు. ఇలాంటివి జరగకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యావతి:—ఈ సంఘటన హోలీ పండుగ రోజున జరిగింది. విద్యార్థినులు తమ తలిదండ్రులకు దూరముగా వుండి హాస్టల్స్‌లో వుంటున్నారు. చెప్పడానికికూడ సిగ్గుకరమైన విషయం. నాకు చెప్పడానికి చాల బాధగా వుంది. బాత్‌రూమ్ తలుపులువేసి వుంటే వాటిని బద్దలుకొట్టి లోపలకు వెళ్ళి ఆమె బ్రెస్ట్సని ఇది చేశారని ఎంతోవిచారముతో ఆమె నాకు చెబుతూవుంటే నేను ఏమీ చేయలేక పోయినందుకు విచారపడుతున్నాను. ఆమెను బలాత్కరించ పోయారు. చాల సిగ్గుతో కూడిన విషయం. ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్నపుడు ఏ విధంగా సహించాలో అర్థము కావడము లేదు. ఇటువంటివి ఎప్పుడూ జరగకుండా చూడాలని, గట్టి చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విఠలరెడ్డి:—అధ్యక్షా, హోలీ పవిత్రమైన పండుగ. ఆ పేరే పవిత్రమయినది. ఆ చేష్టలు చూస్తే మానవులు చేసే పని కాదు. పేరు మాత్రము మంచిగా వుంది. అనాగరికముగా, క్రూరంగా ప్రవర్తించారు. ఆడపిల్లల హాస్టల్‌కి పోయి వారిమీద దాడి చేసి నీచాతినీచమైన పద్ధతులను అనుసరించారు అంటే అది సహించరాని విషయమని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఇప్పటి విద్యార్థులలో క్రమశిక్షణ లోపిస్తున్నది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలైనా ఇంతవరకూ వారిలో క్రమశిక్షణ రాకపోవటం విచారకరం, దానికి అనుగుణంగా మన విద్యావిధానంలోనే మార్పులు తేవలసివుంది. పవిత్రమైన పండుగ పేరుతో నీచాతినీచమైన పనులు చేయటం సహించరాని విషయం. ప్రజా ప్రతినిధుల బాధ్యత కూడా వుంది. ఈ పండుగలలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొనటంవల్ల విద్యార్థులలో కూడా ఇది వ్యాపిస్తున్నది. ఆ పండగరోజు గూండాలు బయలుదేరి ఈ వంకతో ఎవరిపైన పడితే వారిపై దాడిచేసి పగ సాధించుకొనే సంఘటనలు కూడా వుంటున్నాయి. క్రమశిక్షణకు విరుద్ధంగా, మానవత్వం లేకుండా ప్రవర్తించే దానిని అరికట్టాలి. అలా అక్రమ చర్యలకు పాల్పడిన వారిపై ముఖ్యమంత్రిగారు కఠినమైన చర్యలు తీసికోవాలని కోరుతున్నాను.

డా. ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, హోలీనాడు ఉస్మానియా యూనివర్శిటీ కాంపస్‌లోని, గరల్స్ హాస్టల్‌లో, ప్రక్కనేవున్న ఆంధ్ర మహిళా సభ గరల్స్ హాస్టల్‌లో జరిగిన సంఘటనలపై గౌరవసభ్యులు తెల్పిన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఎక్కడైనా ఇన్‌డిసిప్లెన్ జరిగితే లా అండ్ ఆర్డర్ బ్రేక్ అయితే టాలరేట్ చేసి సర్దుకోవచ్చునేమో కాని ఇటువంటివి జరిగితే అది సమాజానికి మాయని మచ్చగా, అపకీర్తి తెచ్చేదిగా వుంటుందనే గౌరవ సభ్యుల భావంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. పోలీసులు మొదట 5 మంది వున్నా తరువాత చాలామంది వచ్చారు. డిప్యూటి కమీషనర్ వచ్చారు. వార్డెన్‌ను తీసుకువెళ్లి విచారణ చేయించారు. యాక్చ్యువల్‌గా జరిగింది ఏమిటి అన్నదానిలో ఇన్టెన్సిటి ఆఫ్ ఎక్స్‌ప్రెషన్‌లో భేదం కనిపించింది. వైస్ ఛాన్సలర్ శ్రీమతి మణి అయ్యంగార్‌తో విచారణ జరిపించటానికి ఏర్పాటు చేశారు. ఆ నివేదిక నేను చదివాను. మోలెస్టేషన్ జరగలేదనే వివాదం లోకి నేను పోదలచుకోలేదు. ఇది చాలా తీవ్రమైన సంఘటన అని నేను భావిస్తున్నాను. పోలీసువారు 5 మందిని అరెస్టు చేశారు. 17 మంది పేర్లు వున్నాయి. యింకా ఇద్దరు స్టూడెంట్స్ కాకుండా ఔట్‌సైడర్స్ వున్నారు. మొత్తం 7 మందిని అరెస్టు చేశారు. ఇంటిలిజెన్స్ వారితో విచారణ చేయించాలని చెప్పాను. గరల్స్ స్టేటుమెంటులో అది సరికాదన్నట్లుగా పత్రికల్లో వచ్చింది నేను ఆ వివరాల జోలికి పోదలచుకోలేదు. ఎలా రిపోర్టు వస్తే అలా పత్రికలు వ్రాస్తాయి. జరిగినా, జరగపోయినా అటువంటివి జరిగితే అలా జరగటం తప్పు అనే భావంతో నేను ఏకీభవిస్తున్నాను. మీకు పంపిన ఉత్తరం చూడటం జరిగింది. వైస్ ఛాన్సలర్‌తో ఇదివరకే చెప్పాను, గౌరవ సభ్యులు చెప్పింది కూడా సరైనదే.

రాష్ట్రంలో చాలాచోట్ల-కో ఎడ్యుకేషన్ వున్నచోట్ల ఇలా జరిగితే తల్లిదండ్రులు బాధపడతారు. స్పష్టంగా ఏమి చర్య తీసుకొంటామో ఇప్పటికిప్పుడే చెప్పలేక పోయినా తప్పకుండా చర్యలు తీసికొంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) —ఈ సంఘటనలో తప్పు జరిగిందా లేదా అన్న చర్చ అనవసరం. తప్పు జరిగింది. ఇకముందు జరగకుండా చూస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. భావి పౌరులు అయిన విద్యార్థులు కొత్త కళా విజ్ఞానం అనుకొంటూ ఇలా పాశ్చాత్య పద్ధతుల్లో పోతే ఇది మన విజ్ఞానానికి ఎలా తోడ్పడుతుందో నాకు అర్థం కావటంలేదు. పండుగ అయితే ఇండ్లలో చేసుకోవాలి. బలవంతంగా పండుగ జరపుకొంటాము, మా ఇష్టం వచ్చినట్లు చేస్తాము. మాకు హక్కువుంది అనుకొంటే అది గర్హించవలసిన విషయం. ఇటువంటి రాక్షస పండుగను 20వ శతాబ్దంలో ఈ విధంగా చేయటం తప్పు. ఇటువంటివి జరుగకుండా ఉపాధ్యాయులతో విద్యావేత్తలతో సంప్రదించి ఏరకమైన చర్యలు తీసికోవాలో నిర్ణయించాలని ప్రభుత్వం తగు హెచ్చరిక చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

10-20 a.m. శ్రీ గొట్టు లచ్చన్న (సోంపేట) :—ముఖ్యమంత్రిగారు చర్య తీసికొంటామని చెప్పినందుకు సంతోషం. ఇది ఆంధ్ర జాతియొక్క నాగరికతకు, ప్రతిష్ఠకు కళంకం కలిగించే సంఘటన అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మన రాష్ట్ర యువతరం ఏ మార్గాన వెడుతున్నదో తెలుసుకోవటానికి ఇదొక సంఘటన. ఇది మనకు కనువిప్పు కలిగించాలి. కళాశాలలు, హైస్కూల్స్‌లో కూడా మనం సాంఘిక మర్యాదలు నేర్పవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రతి విద్యార్థి ప్రతి విద్యార్థినిని కూడా మర్యాదగా ప్రవర్తించే విధంగా వారిని తీర్చిదిద్దటానికి తగిన చర్యలు తీసికోవాలి. దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు తగిన చర్యలు తీసికోవాలని కోరుతున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, మేము ముఖ్యమంత్రిగారు చెప్పిన సమాధానంతో తృప్తిపడ్డాము. దాని గురించివాదన ఏమీ లేదు. ముఖ్యమంత్రిగారికి యింతకుముందు చెప్పడం జరిగింది. మీకు విద్యార్థులు చెప్పారు, మాకు చెప్పారు. ఎవరైతే గూండా చర్యలు ప్రోత్సహిస్తున్నారో వారిని వదలిపెట్టి వారి రక్షణ కొరకు ఊరేగింపులో పాల్గొన్నవారిని అరెస్టు చేశారని మీ దృష్టికి తెచ్చారు, మా దృష్టికి తెచ్చారు, ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకు రావడం జరిగింది. వారను రిపోర్టు చదివారు, వారి వర్షన్ వారు యిస్తున్నారు. అసలు దాని పూర్వాపరాలు ఆలోచించకుండా రియల్ కల్ప్రిట్స్‌ను తొలగించి వేరే వారిని పట్టుకున్నారు. సబ్ ఇన్స్‌పెక్టరు రిపోర్టును సభలో చదివారు. యిటు కూడ వెల్లడించారు. దానివల్ల మంచి జరిగేదాని కంటే నష్టం ఎక్కువ జరుగుతుంది. అందుకని ముఖ్యమంత్రిగారు ఇంటెలిజెన్సు వారికి దీనిని అప్పగించి మొదటి నుండి ఆఖరువరకు ఆ ఇన్సిడెంట్ యొక్క

పూర్వాపరాలు విచారణ జరిపించి, విద్యార్థులు యిచ్చిన కంప్లైంట్సును కూడ పరిగణలోకి తీసుకొని ఎవరైతే నిజమైన కల్ప్రిట్స్ వున్నారో వారి మీద కఠినమైనటువంటి చర్య తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారి దృష్టికి అదనంగా యీ విషయాన్ని తీసుకువస్తున్నాను.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, నేను ఇదివరకు మనవి చేసినట్లు యిందులో ఎవరైతే అరెస్టు చేయబడ్డారో అది న్యాయం అనేది కాదు అనే మాట చెప్పలేదు కావలసిన ఆధారాలు నావద్ద కూడా లేవు. ఇంటలిజెన్సు వారితో ఎంక్వయిరీ చేయిస్తానని మనవి చేస్తున్నాను. గౌరవనీయ సుందరయ్యగారు లక్ష్మన్నగారు చెప్పిన మాటలు - విద్యార్థులు ఎట్లా ఉండాలి అనదానికి కోడ్ ఆఫ్ కాండక్టు జాగ్రత్తగా వుండాలని రాష్ట్రములోని ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌లో అన్నింటిలో వుండాలని చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. పండగల సందర్భములో మిగతా సందర్భాలలో కోడ్ ఆఫ్ కాండక్టుకు కావలసిన విషయాలు చర్చించడానికి ఒకవేళ ప్రతిపక్షనాయకులకు నచ్చితే వారితో కూడ జాయింట్‌గా ఎడ్యుకేషనలిస్టుతో కూర్చుని ప్రతిపక్షనాయకులతో మాట్లాడి జనరల్ కాన్‌సెన్సస్ రాష్ట్రములో క్రియేట్ చేస్తే we want to ensure that in future such things do not recur. నిజంగా సొసైటీలో లా అండ్ ఆర్డరు వ్యవహారం మంచి వాతావరణములో చేసుకోడానికి వుపయోగపడుతుందని ఆశిస్తున్నాను. వారుకూడా ఆలోచించాలి. వేరుగా No issue should triple down to the lowest. This is an isolated issue. వారు మాట్లాడినప్పుడు స్ఫురించింది గాబట్టి మనవి చేస్తున్నాను.

I think, I should share with them through you on this Forum. ఆ మాట కూడా మనవి చేస్తున్నాను.

re : (4) Strike by the Singareni Colliries Workers Demanding Regularisation of their Services.

శ్రీ డి. నరసయ్య (అసీఫాబాద్):—అధ్యక్షా, సింగరేణి కాలరీస్ యొక్క రామకృష్ణాపురం గ్రూప్ మైన్స్ లోపల 23 రోజుల నుండి మైన్స్ పని చేయడం లేదు. అంతకుముందు సూపర్వయిజరీ స్టాఫ్ వారిని పర్మనెంటు చేయాలనే వుద్దేశముతో గత నెల 14 వ తేదీన స్ట్రయిక్ చేయడం జరిగింది. దానివల్ల మేనేజిమెంటు ఆ మైన్స్‌కు లే ఆఫ్ యిష్యూ చేయడం జరిగింది. ఆ తరువాత పది రోజుల్లో సూపర్వయిజరీ స్టాఫ్‌ను పర్మనెంటు చేయడం జరిగింది. వారి యింటికి ఉత్తర్వులు పంపిస్తూ ఆఫీసు డ్యూటీలో జాయిన్ కమ్మని చెప్పారు. వారు డ్యూటీలో జాయిన్ అయిన తరువాత 3500 మంది లేబరర్స్ మేము స్ట్రయిక్‌లో లేము, అనవసరంగా సూపర్వయిజర్స్ చేస్తే మీరు లే ఆఫ్ ప్రకటించారు గాబట్టి ఆ పీరియడ్‌ను సిక్ క్రింద గాని క్యాజువల్ లీవ్ క్రిందగాని ప్రకటించాలని కోరితే దానికి మేనేజిమెంటు ఒప్పుకోలేదు, ఇంతకుముందు సింగరేణి కాలరీస్‌లో అలవాటు వుంది, మేనేజిమెంటువల్ల స్ట్రయిక్ చేసినప్పుడు ఎడ్వాన్సు యివ్వడం అనే అలవాటు వుంది. ఆ అడ్వాన్స్ యివ్వమంటే యింతవరకు మేనేజిమెంటు యివ్వలేదు. దాదాపు 3500 మంది స్ట్రయిక్‌లో వున్నారు. వారికి ఒకవైపు

ఉద్యోగం పోయింది, రెండవవైపు నాలుగు మైన్స్‌లో పని జరగనందున 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి తగ్గిపోయింది. కార్మికుల వుద్యోగం పోయింది, యిండస్ట్రీకి లాసెస్ వస్తున్నాయి. కార్మికులు ఎడ్వాన్స్ కావాలని కోరుతున్నారు. వీటి అన్నింటిని కార్మిక మంత్రిగారు దృష్టికి తీసుకొని లేబర్సుకు ఎడ్వాన్స్ యిప్పించడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య (వరంగల్):— అధ్యక్షా, ఇది అనేక వందల మంది గని కార్మికులకు సంబంధించిన సమస్య. మొట్టమొదట యీ స్ట్రైక్ మొదలు పెట్టినటువంటిది సూపర్వైజర్లు. బాధకు గురి కావలసి వచ్చింది లేబరర్స్. మొదట స్ట్రైక్ మొదలుపెట్టిన సూపర్వైజరు డిమాండు పూర్తి చేస్తూ టెంపరరీగా వున్నవారిని పర్మనెంట్ చేస్తూ ఆర్డర్సు యివ్వడం జరిగింది. వారు స్ట్రైక్‌లో పోతున్నారు గాబట్టి ఆగనిని లేఆఫ్ చేసినందున కార్మికులు పది రోజుల వరకు లేఆఫ్‌లో వుండిపోయారు. వర్కర్లు వచ్చి జాయిన్ అయినప్పుడు వారు పెద్ద కోరిక ఏమీ కోరలేదు, పదిరోజులు లీవ్ క్రింద ట్రీట్ చేస్తూ ఎడ్వాన్సు సాలరీ యివ్వాలని కోరారు. ఎన్ని రోజులు పోయినా రెండువందల రూపాయలకంటే మించకుండా అడ్వాన్సు ఇచ్చేది వుంది. సాలరీలో కట్ చేసుకునే కన్వెన్షన్ వుంది. అటువంటి కోరికను మేనేజిమెంటు ఒప్పుకోకపోవడం వల్ల లేబరర్సు స్ట్రైక్ కంటిన్యూ చేయడం వల్ల బొగ్గు వుత్పత్తి దెబ్బతిన్నది. ఇది పెద్ద సమస్య కాదు. లేబరు మినిష్టరుగారికి యీ సమస్యలు అన్నీ తెలుసు. వారు యినిషియేటివ్ తీసుకుంటే, తప్పకుండా ఫలితముంటుందనే సంపూర్ణమైన విశ్వాసం వుంది. ఇప్పటికైనా లేబరు మినిష్టరుగారు మేనేజిమెంటు వారిని పిలిచి గట్టిగా మాట్లాడి యీ స్ట్రైక్ కాలాఫ్ చేయించేట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా, నర్సయ్యగారు, సమ్మయ్యగారు చెప్పిన ప్రకారము యీ రామకృష్ణాపురములో జరుగుతున్నటువంటి సమ్మె అనండి, లేఆఫ్ అనండి, జరుగుతూ వుంది. అక్కడ వుండే షార్ట్ ఫిల్లర్సు, సర్దార్సు స్ట్రైక్ చేశారు. వారి డిమాండ్ ఏమంటే నాలుగు సంవత్సరాలు అయిపోయింది పర్మనెంటు చేయాలని. దానిమీద సమ్మె జరిగింది. ఆ సమ్మె వల్ల 3500 మంది వర్కర్సు కోల్ షార్ట్ ఫిల్లర్సు, సర్దార్సు స్ట్రైక్ వల్ల కోల్ ఫిల్లర్సుకు కూడా పని వుండదు. కోల్ మైన్స్‌లో గురించి ఆటోమేటిగ్గా గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుండి పర్మిషను తీసుకొని యీ 3500 మంది వర్కర్సును లేఆఫ్ చేయడం జరిగింది. ఎప్పుడైతే వారి డిమాండ్సు కన్సీడ్ చేశారో వారు కాలాఫ్ చేసుకున్నారు. అది చేసుకున్న తర్వాత యీ 3500 మంది వర్కర్సు మా తప్పు ఏమీ లేదు, మీరు లేఆఫ్ యిచ్చారు, జీతాలు యివ్వాలన్నారు కాని దానికి మేనేజ్‌మెంటు ఒప్పుకోలేదు, దానివల్ల కంటిన్యూగా లేఆఫ్ స్ట్రైక్ రెండు జరుగుతున్నవి. నర్సయ్యగారు అక్కడ వుండేవారు వారి నియోజకవర్గం. వారు నిన్న నాతో చెప్పడం జరిగింది. 289 క్రింద నోటీసు యిచ్చారు, మీరు ఏమైనా చేయాలన్నారు, వారికి తెలుసు. ఇది స్టేటు గవర్నమెంటుకు సంబంధం లేదు, యీ ఇండస్ట్రియల్ డిస్ప్యూట్

గవర్నమెంటు ఆవ్ యిండియాకు సంబంధించినది. అయితే అక్కడ వుండే 10-30 a.m.
మేనేజింగు డైరక్టరు, ఐ. ఎ. ఎస్. ఆఫీసరు, సి. ఎస్. శాస్త్రి. స్టేటు నుండి పోయాడు గాబట్టి మేనేజింగు డైరక్టరు, చైర్మన్‌గా వున్నాడు గాబట్టి నాతో అయినంతవరకు వారిని పిలిచి స్ట్రయిక్ కాలాఫ్ చేయడానికి వారికి ఎడ్వాన్సు యిప్పించేదానికి ప్రయత్నం చేస్తానని వారికి ఎస్యూరెన్సు యిస్తున్నాను.

Businses of the House

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (మహబూబాబాద్) :—అధ్యక్షా, దేవరకొండ తాలూకాలో కలరా వ్యాపిస్తున్నది అక్కడ నలుగురు చనిపోయారు. నేను దానిని గురించి 329 ఇచ్చి 5 రోజులు అయింది. అది ఏమి అయిందో తెలియకుండా ఉంది.

మిస్టరు స్పీకర్ :—అది ఎడ్మిట్ అయిందో లేదో నేను ఆఫీసులో తెలుసుకోవాలి.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :—నేను 329 క్రింద ఇచ్చి 5 రోజులు అయింది. 329 అర గంట ముందు ఇస్తేనే సరిపోతుంది కదా.

మిస్టరు స్పీకరు :—అంతకుముందు వచ్చినవి కూడా ఉన్నాయి.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :—అటువంటప్పుడు 329 ఇచ్చి ప్రయోజనమేమిటి ? ఏది ముందు వస్తే దానికి ముందు ప్రయారిటీ ఇవ్వండి. నేను ఇచ్చిన 329 తొందరగా వచ్చేట్లు చూడండి.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, నేను కేంద్ర మంత్రిగారి మీద ఒక ఆరోపణ చేశానని అది మొత్తం రికార్డునుంచి తొలగించినట్లు పేపర్లలో వచ్చింది. అది తొలగించేటట్లయితే అప్పుడే తొలగించాలి కాని తరువాత మీరు ఆ రికార్డ్సును తెప్పించుకొని నా ఉపన్యాసాన్ని రికార్డునుంచి ఏ పరిస్థితులలో తొలగించారు. దానికి కారణం ఏమిటి? స్వాతంత్ర్య సమరయోధులకు పెన్షను ఇచ్చు సందర్భంలో ఫలానావారు స్వాతంత్ర్య సమరయోధులని ఆ కేంద్ర మంత్రి సర్టిఫికేట్సు ఇచ్చారని, అవి బోగస్ సర్టిఫికేట్సు అని, దానిని నేను రుజువు చేస్తానని, ఒకవేళ నేను రుజువు చేయలేకపోతే నా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా ఇస్తానని కూడా సవాలు చేసాను. కాని ఆ కేంద్ర మంత్రిగారి పేరు, నేను చేసిన ఆరోపణ ప్రతికలలో రాలేదు. నేను చెప్పిన విషయాలను మీరు ఛాంబరులో కూర్చుని ఏ రూలు ప్రకారం తొలగించాలని నిర్ణయం తీసుకున్నారో తెలపాలని కోరుతున్నాను.

మిస్టరు స్పీకరు :—ఇక్కడ నేను చెప్పాను. ఒక మినిస్టరు మీద కాని కేంద్ర మంత్రి మీద కాని ఇంకొకరిమీద కాని ఎలిగేషను చేసేముందు వ్రాత మూలకంగా నోటీసు ఇవ్వాలి. మీరు ఆ విధంగా చేయకుండా ఆ కేంద్ర మంత్రి మీద ఎలిగేషను చేయడంవల్ల ఆ రిఫరెన్సు మాత్రమే తొలగించాలని అన్నాను, మీరు డాక్యుమెంటరీ ఎవిడెన్సు ఏమీ ఇవ్వలేదు.

శ్రీ సి. జంగారెడ్డి :— అది ప్రశ్నల సందర్భంలో వచ్చినప్పుడు చెప్పాను, కొన్ని గ్రామాలలో స్వాతంత్ర్య సమరయోధులని చెప్పి కేంద్ర మంత్రిగారు ఇచ్చిన సర్టిఫికేట్సు బోగస్ సర్టిఫికేట్సు అని నేను చెప్పాను.

మిస్టరు స్పీకరు:— ఈ సభలో లేనటువంటి వారిమీద ఎలిగేషన్సు చేసేటప్పుడు, అటువంటి పర్సనల్ అటాక్ చేసేప్పుడు డాక్యుమెంటరీ ఎవిడెన్సు చూపించాలి.

సి. జంగారెడ్డి:— కొంతమందికి బోగస్ సర్టిఫికేట్సు ఇచ్చారు. వాటిపైన విచారణ జరిపి వారికి పెన్షన్ మంజూరు చేయాలని ప్రశ్నల సందర్భంలో చెప్పాను. వారిమీద పర్సనల్ అటాక్ చేయడం కాదు. వారిమీద చేయవలసి వస్తే సి.బి.సి.ఐ.డి. కే పంపిస్తాము.

మిస్టర్ స్పీకర్:—శ్రీ నరసింహారావుగారు ఆ విధంగా బోగస్ సర్టిఫికేట్సు ఇచ్చారని ఆనాడు చెప్పారు. అటువంటిది ఏమైనా ఎవిడెన్సు ఉంటే మీరు డాక్యుమెంటరీగా ఇవ్వాలి.

శ్రీ సి. జంగారెడ్డి — దానిని ఎక్స్ప్లెయిన్ చేయవలసిన అవసరం లేదు కదా ? నేను ఇక్కడ గట్టిగా మాట్లాడితే మీరు నన్ను ఎక్స్పెల్ చేయగలుగుతారు, ఇక్కడ నా నోటికి సీలు వేయగలుగుతారు కాని బయట చేయలేరు కదా బయట మేము కరపత్రాలు వేయవచ్చు కదా.

It is not the privilege of the Speaker or anybody.

మిస్టర్ స్పీకరు :— మీరు తక్కువ మాట్లాడితే బాగుంటుంది. తోటి శాసన సభ్యులమీద కాని మంత్రులమీద కాని ఎలిగేషన్సు చేయాలంటే నాకు డాక్యుమెంటరీ ఎవిడెన్సు ముందు చూపించాలి.

శ్రీ సి. జంగారెడ్డి — మన శాసన సభలో మొత్తం 295 మంది మెంబర్సు ఉన్నారు. అందులో మా పరకాల తాలూకానుంచి ఏ గురు శాసన సభ్యులు ఉన్నారు. ఆనాడు ప్రశ్నల సందర్భంలో కేంద్ర మంత్రిగారు కొన్ని గ్రామాలలోని వారికి బోగస్ సర్టిఫికేట్సు ఇచ్చారు, దానిమీద విచారణ చేయిస్తారా అని అన్నాను.

మిస్టరు స్పీకరు:— మీరు ఏమి చెప్పినా లాభం లేదు.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : (1) The non-availability of Drinking Water in the Bobbili Municipality.

మునిసిపల్ పరిపాలన, పౌర సంబంధాల శాఖ మంత్రి (శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి):— బొబ్బిలి మునిసిపాలిటీ కోసం పైలెటు నీటి సరఫరా పథకం ఒకటి రూ. 1 229 లక్షల అంచనా వ్యయంతో అమలు జరిగింది. బొబ్బిలిలోని శ్రీరామ షుగరు మిల్సుకు చెందిన చెరువునుండి లభ్యమగు నీటితో ఈ పథకం క్రింద పరిమిత వడపోత జరుగుతుంది. ఈ పథకం 1977 ఫిబ్రవరి నుండి వినియోగంలోనికి వచ్చింది. ఈ పట్నంలో 39 పబ్లిక్ కొళాయిల ద్వారా ప్రతి రోజు సుమారు ఒక లక్ష గ్యాలెనుల నీరు సరఫరా అవుతున్నది. 7-10-72వ తేదీగల మునిసిపల్ పరిపాలనా శాఖ వారి ఎం.ఎస్. నెం. 778 జి.ఓ.లో మెయిన్ పథకం కోసం రూ. 34.40 లక్షలు మంజూరు అయినది. ఆ పైకం ఈ క్రింది వనరుల ద్వారా సమకూరింది.

1.	ప్రభుత్వ గ్రాంటు	...	రూ.	4.61	లక్షలు
2.	ప్రభుత్వ రుణం	...	రూ.	6.85	లక్షలు
3.	ఎల్.ఐ.సి. రుణం	...	రూ.	22.94	లక్షలు
	మొత్తం	...	రూ.	34.40	లక్షలు

ఈ పథకానికి వేగావతి నదిలోని వడపోత బావుల ద్వారా నీరు అందుతున్నది, మునిసిపాలిటీకి నిధులు అందినమీదట అంటే 1976లో మాత్రమే ఈ పథకాన్ని చేపట్టటం జరిగింది, రిజర్వాయరు నిర్మాణం పని తప్ప తక్కిన ఇతర చిన్న పనులన్ని పూర్తి అయ్యాయి, ఈ పథకం విద్యుచ్ఛక్తి సప్లయి లేనందువల్ల వినియోగంలోనికి రాలేదు. మార్చి 10వ నాటికి విద్యుచ్ఛక్తి విడుదల అవుతుందని భావించబడుతున్నది, ఆ వెనువెంటనే ఈ పథకం వినియోగంలోకి వస్తుంది.

సామాగ్రి, లేబరు ఖర్చులలో పెరుగుదల ఏర్పడినందువల్ల అంచనాను సవరిస్తూ రూ. 48.40 లక్షలు మంజూరు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

ఇందుకోసం మునిసిపాలిటీ రూ, 34.28 లక్షలు డిపాజిటు చేసింది. 1980 జనవరి ఆఖరునాటికి ఈ పథకం కోసం రూ, 34.50 లక్షలు ఖర్చు అయింది.

శ్రీ కె. వెంకట కూర్మినాయుడు(బొబ్బిలి):— అధ్యక్షా, బొబ్బిలి టౌనుకు నీటి సదుపాయం ఏమాత్రమూ లేదు. మనిషి బ్రతకడానికి గాలి, నీరు, ఆహారం ముఖ్యమైనవి. అటువంటి నీరు లేకపోతే ఎవరైనా ఎంతకాలం భరించగలరు ? అచ్చట నీటి కోసం ప్రజలంతా ఎంతో బాధ పడుతున్నారు. స్త్రీలు మగవారు, పిల్లలు మైళ్ళకొలది వెళ్ళి నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వారు నీటికోసం వెళ్ళి రాత్రి సమయానికి ఇళ్ళకు చేరుకుంటారు. ఈ పట్టణంలో 39 పబ్లిక్ కొళాయిలద్వారా ప్రతిరోజు సుమారు ఒక లక్ష గ్యాలెనుల నీరు సరఫరా అవుతున్నదని మంత్రిగారు ఇప్పుడే చెప్పారు. 40 వేల జనాభా ఆ పట్టణంలో ఉంటే ఆ 39 కొళాయిలు ఏమి సరిపోతాయో ఒకసారి ఆలోచించండి. అందులోను ఆ కుళాయిలలో రోజుకు 4 గంటలు మాత్రమే నీరు వస్తుంది. గంటకు కుళాయి దగ్గర 10 ఇండ్లకు కూడా సరిగా నీరు అందదు మెయిన్ పథకం కోసం 34-60 లక్షలు ఖర్చు అయింది. దానికి రివైజ్డు ఎస్టిమేటు 48 లక్షల 40 వేల రూపాయలకు వేసి పంపించారు కాని దానిని ప్రభుత్వం ఇంతవరకు మంజూరు చేయలేదు. అది శాంక్షను చేసి ఆ స్కీమును ప్రభుత్వం అమలు చేస్తుందా ? అక్కడ స్నానాలు చేయుటకు కూడా కష్టంగా ఉంది. కాబట్టి అచ్చట వెంటనే ప్రజలకు నీరు అందించే ఏర్పాటుచేసి ఆ ప్రజలను ఆదుకోవాలని

మనవి చేస్తున్నాను ... గా ఆ మునిసిపాలిటీకి ఆర్థికస్తోమత లేదు కాబట్టి ప్రభుత్వం దానికి ఏదైనా ఋణ సౌకర్యం కాని కొంత గ్రాంటు కాని ఇప్పించి ఆ స్కీమును త్వరలో అమలులోకి తీసుకొని రావాలి. ఆ 36 లక్షల చిల్లరకు బొబ్బిలి మునిసిపాలిటీవారు ప్రతి సంవత్సరం 3 1/2 లక్షల రూపాయల వడ్డీ కడుతున్నారు. వారు ఆ వడ్డీ కట్టడమే కష్టంగా ఉంది. కాబట్టి ఆ మునిసిపాలిటీకి ప్రభుత్వం ఏదైనా ఋణ సౌకర్యం కాని కొంత గ్రాంటు కాని ఇచ్చి ఆ స్కీమును వెంటనే అచరణలో పెట్టాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి:— ప్రస్తుతం అక్కడ ఒక లక్ష్య గ్యాలెనుల నీరు సరఫరా అవుతున్నది. ఇప్పుడు 38 పబ్లిక్ కొళాయిలు ఉన్నాయి, ఇప్పుడు మరొక 62 కొళాయిలు ఇస్తున్నాము. మొత్తం 100 అవుతాయి, గ్రైల్వే క్రాస్ లైను అక్కడ వస్తున్నది. దానికోసం 11, 12 సంవత్సరాలు వారు టైము తీసుకొన్నారు. యల్. ఐ.సి. వారు లోను సాంక్షను చేయడానికి ఎంత టైము పడుతుందో తమకందరికి తెలుసు. ఈ పవర్ ఫెయిల్యూర్సువల్ల కొంత కష్టం అవుతున్నది. అది లేకుండా చూసుకుంటాము.

All these thing will be seen. The power would be received within 3 or 4 days. There is no delay.

re; (2) Serving of Notice by the National Tobacco Company to the Workers reducing their Wages.

కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి *(శ్రీ జి. వెంకటస్వామి) :— యజమానులకు, కార్మికులకు మధ్య జరిగిన పలు ఒప్పందాల ద్వారా నేషనల్ టుబాకో కంపెనీ కార్మికుల వేతనాలు నిర్ణయించబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాల స్థాయి మేరకు వేతనాలను తగ్గించడానికి ప్రతిపాదిస్తూ 1979 నవంబరులో యాజమాన్యం పారిశ్రామిక వివాదాల చట్టంలోని 9 (ఎ) విభాగం క్రింద ఒక నోటీసు జారీ చేసింది. నోటీసు అందిన తరువాత, ఆంధ్రప్రదేశ్ నేషనల్ టుబాకో స్టాఫ్ యూనియను, వేతనాల తగ్గింపును నిరసించింది. కార్మిక శాఖ కమీషనరు సమక్షంలో ఒక పారిశ్రామిక వివాదాన్ని లేవనెత్తింది. కార్మిక శాఖ కమీషనరు చేసిన ప్రతిపాదనను పరిశీలించినతరువాత ప్రభుత్వం పొగాకు పరిశ్రమ విషయంలో వేజ్ బోర్డు చేసిన సిఫారసుల మేరకు 1-1-1978 నుండి 1-1-1979 వరకు వేతనాలను పెంచాలన్న కోర్కెకు సంబంధించిన వివాదాన్ని పారిశ్రామిక వివాదాల చట్టంలోని 9(ఎ) విభాగం క్రింద జారీచేసిన నోటీసు చెల్లుబడి సమస్యను న్యాయ నిర్ణయంకోసం గుంటూరులోని పారిశ్రామిక ట్రిబ్యునలుకు పంపింది. ఆ వివాద సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించడం కోసం కార్మిక శాఖ జాయింటు కమీషనరు సమక్షంలోను, కమీషనరు సమక్షంలోను సమావేశాలు ఏర్పాటు చేయబడినప్పటికీ పరిష్కారం కుదరలేదు.

పొగాకువ్యాపారంలో తమకు భారీనష్టాలు సంభవించాయన్న కారణంపై యాజమాన్యం 9-ఎ విభాగం క్రింద నోటీసు జారీచేయడానికి ముందున్న రేట్ల

చొప్పున వేతనాలు చెల్లింపును కొనసాగించలేదు. అయినప్పటికి డిపోలను నిర్వహించి 9-ఎ నిబంధన క్రింద నోటీసు జారీ చేయడానికి ముందున్న రేట్ల చొప్పున కార్మికులకు వేతనాలను చెల్లించవలసింది యాజమాన్యం వారికి నచ్చ చెప్పడానికి ప్రయత్నాలు గుగుతున్నాయి.

శ్రీ కొరటాల సత్యనారాయణ: అధ్యక్షా, ముఖ్యంగా పొగాకు పరిశ్రమ ఈ క్రొత్త సంస్థలుగా ఉన్నటువంటి ప్రధానమైన సంస్థలు అన్ని ఇప్పుడు ఇదే తంతు ప్రారంభించారు. ఒకటి తరువాత ఒకటి ఇట్లాగే కొనసాగిస్తూ ఉన్నారు. ఈ వేతనాలు ధరవరలకు అనుగుణంగా పెంచాలి అని పరిశీలన జరుగుతున్న ఈ సమయంలో 4, 5 సంవత్సరాల క్రితం నిర్ణయించిన వేతనాలను కూడా తగ్గించడానికి ఈనాడు మేనేజిమెంటు ప్రయత్నం చేస్తున్నది. ఈ ఎన్.టి.సి 7000 మంది కార్మికులు కలిగినటువంటిది 835 ఉన్నదానికి 625 కి తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నది అన్ని ఏర్పాట్లు అయిపోయాయి. తాను బినామి కంపెనీలు పెట్టుకొని వాటిద్వారా చేయడానికి ప్రయత్నాలు జరుగు తున్నాయి. తప్పుదారిని వ్యవహరించడానికి పూనుకుంటున్నాడు. అందుచేత వారిని గట్టిగా మందలించి అవసరమైతే చట్టములో సవరణలు అయినా తెచ్చి ప్రభుత్వం దానిని అరికట్టాలి. ఎన్.టి.సి.కి విపరీతమైన లాభాలు వస్తున్నాయి. నష్టం లేనేలేదు. దగా చేయడానికి ప్రయత్నం స్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం అవసరమైతే ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ చట్టాని సవరణలు తెచ్చి అయినా ఇప్పుడు ఇస్తున్న 8.80 పైసలు అయినా ఇప్పించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

10-40 a.m.

శ్రీ పూల సుబ్బయ్య:—ఇది చాల విచిత్రంగా ఉంది. అసలు పొగాకులో ఎన్.టి.సి.కి, ఐ.ఎల్.టి.డి కి చాల విపరీతమైన లాభాలు వచ్చాయి. తగ్గించాలని వారు కోరడం ఏమాత్రం తుంగవ్యంకాద. ఇది మనం ఒప్పుకోడానికి వీలులేని పరిస్థితి. ఇప్పుడు వారు ఇంకా ఎక్కువలాభాలు సంపాదించేదానికి పూనుకున్నారు. దానికి గాను వెంటనే వారిపైన తగిన చర్య తీసుకోవాలి. కార్మికునికి ఇబ్బంది కలిగించే ప్రొవిజనులుకూడా చట్టములో ఉన్నవి ఆ కంపెనీలవారు ఆల్టర్నేటు మార్గాలలో పొగాకు కొనుగోలు చేయాలని దానిని బట్టి వేతనాలు తగ్గించాలని చూస్తున్నారు. కార్మికుల వేతనాలు దోపిడీచేయడంద్వారా లాభాలు గడించాలని పూనుకుంటున్నారు. ఈ విషయములో ప్రభుత్వం ఎఫెక్టివ్ స్టెప్స్ తీసుకోవాలి. ఆ చట్టం మనం అధిగమించి చర్య తీసుకునేదానికి మార్గాలు ఉన్నాయి. అది అనుభవంగల మంత్రివర్యులకు అధికారులకు తెలుసు వారు చేయదలచుకున్న అక్రమాన్ని అరికట్టి వెంటనే ఆ కార్మికులకు సరిఅయిన వేతనాలు ఇచ్చేటట్లుగా చూడాలని కోరుతున్నాను.

*శ్రీ జి. వెంకటస్వామి:—ఎక్కడా నాగాని వేజెస్ కాను ఆఫ్ లివింగు ఇండెక్సు పైన ఆధారపడి ఉండాలి. పొగాకు ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులు

[illegible] Demands for Grants.

[illegible] అందుకనే 21-8-1970న [illegible] మేనేజిమెంటు [illegible] చేయాలి [illegible] ఎన్. [illegible] అసలు ఉన్నదానినే [illegible] కమీషనరు, కమీషనరు [illegible] ఈ రోజు [illegible]

PAPER PLACED ON THE TABLE

[illegible] Business Advisory Committee.

[illegible]

To reduce the allotment of Rs. 198,55,34,000 for Education by Rs. 100

రాష్ట్రములో గ్రామ సీమలలోని పాఠశాలలకు సరియైన భవనములు, ప్రయోగశాలలో పరికరములు, ఉపాధ్యాయులు లేక విద్య రోజురోజుకు పడిపోతూవున్నందుకు నిరసనగా.

Sri M. Omkar:—Sir, I beg to move:

To reduce the allo‘ment of Rs. 198,55,34,000 for Education by Rs. 100

పాఠశాలలు శిథిలమగుచున్నా, సరియైన స్థలం లేకున్నా పట్టించుకోని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 198,55,34,000 for Education by Rs. 100

విద్యార్థుల సంఖ్యకు తగిన నిష్పత్తిలో ఉపాధ్యాయులను నియమించకుండుట, భాషా పండితులను నియమించకుండా ఉంటున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 198,55,34,000 for Education by Rs. 100

Sri Poola Subbaiah:—Sir, I beg to move,

6-14 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు నిర్బంధ విద్యాబోధన చేస్తామని చేయని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 198,55,34,000 for Education by Rs. 100

నర్సాపూర్ తాలూకాలో ప్రతి ఫిర్కా (రెవెన్యూ) పైన హై స్కూల్ భవనంలో సరిపడు గదులు లేనందున విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున వెంటనే గదుల సంఖ్య పెంచగలందుకు డబ్బులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 198,55,34,000 for Education by Rs. 100

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలో అత్యధిక గ్రామాలలో అంటే రెవెన్యూ ఫిర్కా సెంటర్ అయ్యాక హెడ్‌మార్టర్లో స్కూల్ భవనములు (రూమ్స్) నిర్మించేందుకు డబ్బులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 198,55,34 000 for Education by Rs. 100

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలో అత్యధిక గ్రామాదులలో స్కూల్ భవనములు లేక రెంట్ భవనములో లేక చెట్టు క్రింద బడులు నడిపించుతూ వున్నారు. ఇంతవరకు అధిక డబ్బులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 198,55,34 000 for Education by Rs. 100

హుస్నాబాదలో కరువు ప్రాంతము కాబట్టి కంట్రిబ్యూషన్ లేకుండా జూనియర్ కాలేజి నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 198,55,34,000 for Edu0ation by Rs. 100

For failure to ratify the refund of the school fees collected by the authorities of A.M.A A. High School, Anakapalli, Visakhapatnam District, for the year 1978-79 as per Government i structions

Sri B. Machender Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 198,55,34,000 for Education by Rs. 500

For the delay in upgrading the old Government Junior College Bolaram on the recommendation of D. E. O., Rangareddy District.

To reduce the allotment of Rs 198,55,000 for Education by Rs. 100

Delay in consideration in upgrading the Z. P. High School, Malkajigiri into Junior College.

To reduce the allotment of Rs. 198,55.34,000 for Education by Rs. 100

For not alloting sufficient funds to grant the salaries of Aided School, E.G.B.T. teachers.

To reduce the allotment of Rs. 198,55 34,000 for Education by Rs. 100

Delay in construction of stadium at Secunderabad parade ground by the A.P. Sports Council.

To reduce the allotment of Rs. 198,555,34,000 for Education by Rs. 100

For not providing funds for renovation of the Audaiah Memorial High School Secunderabad. though constructed by late Sri Audaiah, Harijan Leader now been direc ly under the supervision of Government, it is damag d considerably.

Sri P. Janardhan Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 198,55,34,000 for ucation by Rs. 100

[illegible] పాఠశాల నిర్మాణము చేయుటయందు.

To reduce the allotment of Rs. 198,55,34,000 for Education Rs. 100

మన గ్రామాల్లోని పాఠశాలలను కొన్ని సంవత్సరముల పాటు రిపేరు చేయక వాటిని శిథిలముగావించినందుకు.

Sri V. Sobhanadreswara Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 198 55,34,000 for Eduation by Rs. 100

For the failure of the Government to take necessary stpes for recovery of funds from the President, Akunuru Junior College Governingbody who misappropriated it. The Hon'ble Education Minister assured that necessary steps will be taken immediately, on the floor of the Assembly long back but no action taken till today.

To reduoe the allotment of Rs. 198,55,34,000 for Edueation by Rs. 100

For the failure of the Government to start Abhyudaya Pathasala in Upper Primary School at Aginaparru in Viyyuru Panchayat Samithi. Not even a single Abhyudaya Pathasala is started in Vuyyuru Panchayat Samithi.

Mr. Speaker:—Cut motions moved:

శ్రీ కొరటాల సత్యనారాయణ:—అధ్యక్షా, మన విద్యామంత్రిగారు 198 కోట్ల రూపాయల విద్యాపద్దు ప్రవేశ పెట్టారు. ఈ నాడు మన విద్యారంగం చాలా అస్తవ్యస్తంగా ఉందని, సంక్షోభంలో ఉందని మనం అంతా అంగీకరిస్తాము. మన లక్ష్యం సోషలిజం. లౌకిక రాజ్యాంగం మన లక్ష్యం. ఈ నాడు మన లక్ష్యాలకు అనుగుణంగా మన విద్యావ్యవస్థ ఉన్నదా ? లేద నేది స్పష్టంగా కనబడుతూ ఉంది. విద్య అనేది విజ్ఞానానికి వెలుగుబాటనివ్వాలి. ఉద్యోగానికి ఊతనివ్వాలి, జాతి ప్రయోజనానికి ఇది వినియోగ పడాలి. ఈ నాటి విద్యా సంస్థ ఈ లక్ష్యాలకు అనుగుణంగా ఉందా ? ఎప్పుడో బ్రిటిష్ వాడు లార్డు మెకాలే ప్రవేశ పెట్టిన విద్యావ్యవస్థనే ఎక్కడో అక్కడక్కడ తప్పనిసరి అయిన కొన్ని మార్పులు చేసుకొని అనుసరిస్తున్నాము. స్వరాజ్యం వచ్చి 30, 32 సంవత్సరాలు అయినప్పటికి ఇప్పటికి కూడా మన దేశ అవసరాలకు అనుగుణమైన విద్యా వ్యవస్థను మనం రూపొందించుకోలేదు—

(Sri A. Eswara Reddy in the Chair)   10-50 a.m.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—విద్యామంత్రి ఎడ్యుకేషన్ డిమాండు మూవ్ చేసి వెళ్లిపోయారు.

Chairman:—He has taken the permission of the Chair.

(At this stage the Education Minister entered the House)

Sri B. Venkatarama Reddy:—I have got one submission to make I have requested the speaker to give me permission because I am not

well. I am suffering from fever. I will hear all the proceedings in the Speaker's chambers and I may be permitted. I did not like that this should be brought out on the Floor of the House. My Parliament tary Secretary is taking note of every thing and I am also following.

Sri M. Venkaiah Naidu:—I am happy with the explanation of the Minister. I want it should not be a practice. Once in a year we discuss the Demand of particular department.

Sri B. Venkatarama Reddy:–All right. I am ready to sit even.

Sri M. Venkaiah Naidu :—I am not objecting the Education Minister going to the chamber and hear. But it should not be the precedent.

శ్రీ కొరటాల సత్యనారాయణ:— మాకు అభ్యంతరం లేదు. వారు కూర్చోలేని స్థితిలో ఉంటే ఏమీ చేస్తాము? మనకు స్వాతంత్ర్యం వచ్చి 32 సంవత్సరాలు అయినా మన అవసరాలకు, మన ప్రయోజనాలకు అనుగుణంగా మన విద్యా వ్యవస్థను ఇంతవరకూ రూపొందించుకొనలేదు. ఏవో అప్పుడప్పుడు కొన్ని మార్పులుచేసు కొన్నప్పటికి ప్రాథమికమైన మార్పులు చేయడం విషయంలో విఫలం అయ్యాము. అందువల్ల ఈనాడు విద్యారంగంలో చాల తీవ్రమైన అసంతృప్తి నెలకొని ఉంది. విద్యాలయాలు ఎంతకాలం పని చేస్తాయో ఎవరికి తెలియదు. ఈ సంవత్సరం కాలేజస్ చూస్తే, 60 రోజులకు మించి పని చేయలేదు. విద్యార్థులలో ఉన్న అసంతృప్తి, అధ్యాపకులలో ఉన్న అసంతృప్తి, ఈ చెడులు అన్నిటివల్ల ఈనాడు విద్యాలయాలు చిక్కులలో ఉండి, మూతపడుతున్నాయి. అందువల్ల ప్రాథమికంగా ఈ విద్యా వ్యవస్థను మార్చవలసి ఉంది. అది మార్చకుండా విద్యార్థుల పైన, అధ్యాపకులు పైన ఆరోపణలు చేస్తే లాభంలేదు. వారే కారణమని రాజకీయ పార్టీలు వాటిని ప్రోద్బలంచేస్తున్నాయని అంటే ప్రయోజనంలేదు ఈనాడు విద్యావేత్తలు, పాలకులు అందరూ అంగీకరించారు ఈ విద్యా వ్యవస్థను సమూలంగా మార్చాలని, కొఠారి కమిషన్ మంచి ప్రాథమికమైన మార్పులు సూచిస్తూ కొన్నిముఖ్యమైన విషయాలు సూచించింది. అయినప్పటికి, ఈనాటికి కొఠారి కమిషన్ నివేదిక వచ్చి 8,9 సంవత్సరాలైనా. ఆ మంచి సూచనలు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినప్పటికి. ఎవరు అధికారంలో ఉన్నాకూడా వాటిని అమలు జరపడానికి ప్రయత్నం జరగలేదు. ఈనాడు విద్యా పద్దుపైన 198 కోట్లు ఖర్చు పెట్టాలని చెపుతున్నాము. ఇది గతం కంటే కొంచెం మెరుగు. కానీ మొత్తం కేంద్రం రాష్ట్రం ఖర్చుపెడుతున్నది అంతకలిపిచూస్తే క్రమంగా తగ్గుతున్నదని చెప్పవచ్చు. కేంద్రం రాష్ట్రం కలిపి నూటికి 12 రూపాయలు మాత్రమే బడ్జెటులో విద్యక్రింద ఖర్చుపెడుతున్నాయి. విద్యా వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యమైనదని, ప్రధానమైన జాతి అభివృద్ధికి, విద్యాభివృద్ధి మూలమని గుర్తిస్తున్నప్పటికి అవసరమైన నిధులు కేటాయింపలేకపోతున్నవి. ఈనాడు చూస్తే అన్ని సమస్యలే. విద్యాలయాలు

ప్రారంభం అయినప్పటి నుంచీ పుస్తకాల కొరత. బ్లాకు మార్కెటులో పుస్తకాల కొనుక్కోవలసిన పరిస్థితి. ప్రాథమిక విద్యాలయాలలో పిల్లల మానసిక వికాసానికి ఎలాంటి వాతావరణం ఉండాలో అది ఉండడం లేదు. వాటికి సరైన భవనాలు ఉండవు పాకలు కూడా లేవు పిల్లలు కూర్చునేందుకు బెంచీలు ఉండవు సరికదా ఉపాధ్యాయుడు కూర్చుని బోధించేందుకు కుర్చీ ఉండదు, వ్రాసేందుకు బ్లాకు బోర్డుఉండదు. అలాంటి ప్రాథమిక విద్యాసంస్థలు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఈ రకమైన పరిస్థితుల్లో, వాతావరణంలో మన విద్యార్థులు చదువుకుంటున్నారు. వారి విద్యాభ్యాసానికి కావలసిన కనీస అవసరాలనుగానీ కనీససౌకర్యాలనుగాని వాటికి కల్పించలేక పోయాము.అటువంటి విద్యాలయాలలో మనపిల్లలు విద్యనుఅభ్యసిస్తే వారికి ఎంతచదువు వస్తుందోమనం తేలిగ్గా ఊహించవచ్చును.మన రాజ్యాంగంలో 10 సంవత్సరాలలో యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనే దానిని ఒక ఆదేశిక సూత్రంగా తీసుకున్నాము. రాజ్యాంగంలో అది చెప్పబడింది. మొత్తం పదిసంవత్సరాలలో అందరికిప్రాథమిక విద్య ఉండాలని అందులో ఉంది. కానీ నూటికి 30మందికి మాత్రం విద్య గరుపుతున్నాం. 70 మంది నిరక్షరాస్యులుగానే ఉన్నారు. ఆ విద్యను అభ్యసిస్తున్నారని వారిలో చాలా విచారకరమైన పరిస్థితులు ఉన్నాయి. ఒకటవ తరగతిలో 100మంది ఉంటే 2 వతరగతి వచ్చేప్పటికి 40మంది మానుకొంటున్నారు 5 వ తరగతి వచ్చేసరికి మొదట్లో ఉన్న వారిలో 60 మంది విద్యార్థులు చదువు మానుకుంటున్నారు. 7వ తరగతికి: అప్పర్ ప్రియిమరి స్కూల్సుకు వచ్చేప్పటికి నూటికి 20 మంది మాత్రమే అక్కడ చేరుతున్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల సంఖ్య నూటికి 10 మంది. కాలేజీ విద్యలో నూటికి 2 మాత్రమే ఉన్న పరిస్థితి ఉంది. అందువల్ల ప్రాథమికమైన లక్ష్యంగా రాజ్యాంగం దేన్నైతే ఆదేశించిందో దాని విషయంలో మనం విఫలమయ్యాము. 5 వ తరగతికి వచ్చేప్పటికి 20 లక్షల మంది విద్యార్థులు చదువు మాని వేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంది. దీనికి కారణం ఏమిటి? డ్రాప్ అవుట్స్ ఇంత ఎక్కువగా ఉండడానికి కారణం ఏమిటి? పరిశీలించవలసిన అవసరం ఉంది. మన దేశంలో ఉన్న సాంఘిక ఆర్థిక పరిస్థితులను గమనించకుండా నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ అని చెప్పి వయోజన విద్యను 15-35 సంవత్సరాల మధ్య ఉన్నవారి బోధిస్తాము, ఎడ్యుకేషన్ అభివృద్ధి చేస్తాము అని చెపుతున్నారు. 11.00 a.m.

ఇప్పుడు ఈ ఆ విద్యకు, డ్రాపవుట్స్‌కు ప్రధానమైన కారణము ఈనాడు విద్యావేత్త ఇప్పటివరకు వైస్-ఛాన్సలర్‌గా ఉన్నటువంటి యం. ఆదిశేషయ్యగారు ఒక ఆర్టికల్‌లో స్పష్టముగా చెప్పారు. ఈనాటి ఆర్థిక, సాంఘిక అసమానతల వల్లనే నిరక్షరాస్యత ఉద్భవిస్తూ ఉంది, విద్యార్థులు సైతము అసాధ్యమైన విద్యను అభ్యసించడం సమాజములో ఉన్నటువంటి ఒక ప్రధానమైన భాగానికి ఇది అసమ్మతమని, అసాధ్యమని, ఆర్థిక సాంఘిక పరిస్థితులవల్ల ఏర్పడిందని వారు ఒక ప్రధానమైన విషయం చెప్పారు. ఇలాంటి దానికి మనము ఈనాడు ఇస్తున్నది ఏమిటి? ఈ విద్యను నిర్మూలించడానికి 15-35 సంవత్సరాల మధ్య ఉన్న వారిని ఎన్‌రోల్ చేసి వయోజన విద్యను గరపడానికి మనము ఇస్తున్నటువంటి కేటాయింపులు

చూస్తే చాలా నామమాత్రంగా ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఇప్పటికి దీనికి మన రాష్ట్రములో రు. 35 లక్షలు కేటాయించారు. ఇదే మొత్తము వచ్చే సంవత్సరం కొనసాగుతుందట. 1-1-80 కి కొత్త డిపార్టుమెంటును దీని కోసం ఏర్పాటు చేశారు. 1-1-80కి డిపార్టుమెంటంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ మాత్రమే ఏర్పాటయింది. ఈనాడు మన రాష్ట్రములో ఉన్నటువంటి — 15-35 సంవత్సరాల మధ్య ఉన్న వారి సంఖ్య ఎంత, వారికి అయిదు సంవత్సరాలలో విద్య గడపాలి అంటే ఎంత అవసరం, మనము ఎంత ఇస్తున్నాము అన్నది చూస్తే చాలా ఆశ్చర్యముగా ఉంది. ఇది ఈనాడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఉందా? కేంద్ర ప్రభుత్వం ఏరకమైన సహాయంకూడ నామ మాత్రముగా ఉన్నటువంటి పరిస్థితులు కనబడుతూ ఉన్నాయి. అందువల్ల ఈ రకంగా 15-35 సంవత్సరాల మధ్య ఉన్న వారందరికి విద్య గరపడానికి ఇలా అయితే కొన్ని వందల సంవత్సరాలు అయినప్పటికి కూడా ఇది సాధ్యమయ్యే విషయం కాదని మనవి చేస్తున్నాను. 1-5 తరగతుల మధ్య ఉన్న బిడ్డలకు కొన్ని ఇన్‌సెన్‌టివ్స్ ప్రవేశపెట్టి విద్యార్థులు బడి మధ్యలో మానకుండా ఉండడానికి కొన్ని స్కీమ్సు ప్రారంభించామని చెప్పారు. అవి కూడా అనుపోనుగా ఉన్నాయి. రు. 60 లక్షల కేటాయించారు. వచ్చే సంవత్సరానికి చాలినన్ని ఫండ్సు లేవు. ముఖ్యముగా యస్.సి. పిల్లలకు ఈ కన్సెషన్సు ఇవ్వాలని ప్రారంభించిన ఈ స్కీము వచ్చే సంవత్సరము కొనసాగడానికి మాకు ఆర్థిక వనరులు లేవని చెప్పి విద్యా శాఖ మంత్రిగారు చెప్పిన విషయం వారి నోటులో ఉన్నది తమరు చూస్తే ఆ విద్యను, డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలు నామమాత్రముగా తీసుకున్నటు వంటి స్థితి కనపడుతోందని మనవి చేస్తున్నాను. వయోజన విద్యకు ప్రాధాన్యము ఇస్తున్నామని మాటలలో అంగీకరిస్తూ ఉన్నప్పటికి ఆచరణలో, బడ్జెట్ వనరులు చూపించవలసి వచ్చేటప్పటికి ఫార్మలైజ్ అయిపోతోంది. అందువల్ల విద్యా వ్యవస్థలో ఈ అవిద్యను నిర్మూలించడం ఈ పద్ధతిలో కొనసాగేటట్లు లేదని నేను తమకు మనవి చేయవలసిన అవసరం ఉంది. ఈనాడు ప్రాథమిక విద్యాలయాలలో చూస్తే భవనాలు లేవు, అక్కడ కనీసమైన ఫర్నిచర్, ఇతర సౌకర్యాలు లేని స్థితిగతులు ఉన్నాయి. ఇలాంటి దానిని మనము అభివృద్ధి చేయడానికి ఉన్న వనరులలో ప్రాతినిధ్యం ఇచ్చి చేయవలసి ఉండగా మొత్తము రాష్ట్రములో కాలేజీలకు, హైస్కూల్సు, ప్రాథమిక విద్యకు ఈ విద్యా పద్దులో వారు పెట్టినటువంటి మొత్తము రూ. 45 లక్షలు. రూ. 198 కోట్ల బడ్జెటు ప్రవేశ పెడుతూ కేవలం వీటి కోసమని రూ. 45 లక్షలు ఖర్చు పెడుతున్నాము అంటే ఈనాడు విద్యాలయాలలో ఉన్నటువంటి దుస్థితి తమకు తెలియనిది కాదు. ఈ మొత్తము చాలా నామమాత్రంగా ఉంది. మన ముఖ్యమంత్రిగారికి ఏవో ఆలోచనలు వస్తూ ఉంటాయి. అభ్యుదయ ప్రాథమిక విద్యా సంస్థలు అన్నారు. ఈనాడు ప్రాథమిక విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి మీరు మొత్తముగా చర్యలు తీసుకోండి. 670 అభ్యుదయ పాఠశాలలు తీసుకొని మేము ఏదో అభివృద్ధి చేస్తాము, అక్కడ భవనాలు కడతాము, కిచెన్స్ కడతాము, టిటిడి

నుంచి డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ నుంచి తీసుకొచ్చి రూ. 35 లక్షల పాలు ఉచితముగా ఇస్తాము, కాస్తోకూస్తో భోజనము పెట్టి అభివృద్ధి చేస్తాము అని చెప్పి ఈ అభ్యుదయ ప్రాథమిక విద్యా సంస్థలు ప్రారంభించారు. వీటిలో ప్రధానమైనటువంటి వ్యాయామము, ఆటలు వీటికి ప్రాముఖ్యం ఇవ్వాలంటే మొత్తం ప్రాథమిక విద్యా వ్యవస్థలో ఇవ్వవచ్చు. వీటికోసం కొన్ని ప్రత్యేకంగా డిస్క్రిమినేట్ చేసి విచక్షణ చూపించి కొన్ని విద్యా సంస్థలనే ఎంచుకోవలసిన అవసరం లేదు అలా ఎంచుకోవలసి ఉంటే సోషల్లీ బ్యాక్‌వర్డ్—సాంఘికంగా వెనుకబడి ఉన్నటువంటి హరిజన్ చెరీలలోని విద్యా సంస్థలను మీరు ఎంచుకొని వీటిల్లో మధ్యాహ్నపు భోజనం, పాలు ఇచ్చి వీరందరూ విద్యాలయాలకు వచ్చేలా మీరు ప్రయత్నము చేయాలి. మీయొక్క కరిక్యులమ్, టైమింగ్సు చూస్తూ ఉంటే చాలా ఆశ్చర్యముగా, మన లౌకిక రాజ్యాంగానికి అనుగుణముగా ఉందా అని నేను అడుగుతున్నాను టైమింగ్సు చూస్తే చాలా ఆశ్చర్యముగా ఉంది. టైమింగ్సు తమరు చూస్తే ఉదయం ప్రారంభమవుతుంది—ఆరు-ఏడున్నర గంటల మధ్య, తరువాత తొమ్మిది గంటలకు వెళ్ళి మరల రావాలి. మరల 12-40 వరకు సాగుతూ ఉంది. 4, 5 తరగతుల బదులకు 9 గంటల నుంచి 1-20 వరకు ఎట్ ఎస్ట్రెచ్ నాలుగు గంటల ఇరవై నిమిషాలు ఉండవలసిన పరిస్థితులు ఉన్నాయి. మరల సాయంత్రము 4-30 నుంచి 6-00 వరకు ఉండాలి. నేను కొన్ని విద్యాలయాలను చూశాను 100 మంది ఉదయం వస్తూ ఉంటే తరువాత వచ్చేటప్పటికి 50 మంది ఉంటారు. ఆ తరువాత వచ్చినప్పుడు 40. ఈ రకంగా పెర్సంటేజ్ ఆఫ్ స్టూడెంట్సు అటెండెన్సు తగ్గిపోతూ ఉంది. ఉదయం పాలు ఇచ్చినప్పుడు మాత్రము 100 మంది వస్తారు. 9 గంటలకు వచ్చేటప్పటికి సగం మంది మాత్రమే వస్తారు, మధ్యలో వెళ్ళి మరల స్కూలుకు వచ్చేటప్పటికి నూటికి 25, 30 శాతం వస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఇది చూసి మంత్రిగారు గర్వపడితే గర్వపడొచ్చు. వారి నోట్‌లో గర్వంగా చెప్పుకొన్నారు. గర్వపడితే మాకేమీ అభ్యంతరం లేదు. మీరు రెవ్యూ చేయండి, ఎగ్జామిన్ చేయండి. ఈ ఆదర్శ పాఠశాలలలో ఉన్నటువంటి బిడ్డలు అసంతృప్తి చెందుతున్నారు. అన్ని గంటలు కూర్చొనగల పరిస్థితులలో లేరని స్పష్టమవుతోంది. ఉపాధ్యాయులు కూడా ఆప్షన్ ఇచ్చారు మాకు ఈ ఆదర్శ పాఠశాలలు వద్దు, మమ్ములను ప్రాథమిక విద్యాలయాలకే తరలించండని వారు చెపుతున్నారు. అందువల్ల మనము ఏమి సాధిస్తున్నాము? నిజముగా విద్యాలయాలలో వ్యాయామానికి, ఆటలకు ప్రాముఖ్యం ఇవ్వాలి అంటే మొత్తము సిలబస్‌లో ప్రత్యేకమైన మార్పులు చేయాలి. ఆ విషయానికి తరువాత వస్తాను. ఈ ఆదర్శ విద్యాలయాలు నిరుపయోగమైనవని అనుభవం చెబుతూ ఉంది. ఇక లౌకిక రాజ్యాంగ విషయం అంటే— అక్కడ ప్రార్థనా, దేవుడు ఇక ఇవన్నీ వ్యవహరిస్తున్న స్థితి ఉంది. చాలా విచారకరమైన విషయం. మనము ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ అభివృద్ధికి ఈ ప్రాథమిక విద్యాలయాలు దోహదం చేయాలని నేను ఈ సందర్భములో మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రధానముగా మన విద్యా వ్యవస్థ మార్పు చెందాలి. ఏ

ఏ మార్పులు చెందాలి అంటే కొఠారి కమిషన్ వారు చెప్పారు. వారు కొన్ని సూచనలు చేశారు. ఈనాడు ఇది ఒక జానిన విద్యా విధానం కాదు. విద్య కొనసాగింపు కొద్ది మార్పులతో—ప్రొఫెషన్ ఓరియంటెడ్, జాబ్ ఓరియంటెడ్, వొకేషనలైజ్డు ఎడ్యుకేషన్ కావాలని చెప్పి అందరూ అంగీకరిస్తున్నారు. అయితే ఈ విషయంలో మార్పు తీసుకురావాలి అంటే సమగ్రమైన మార్పు తీసుకురావాలి.

ఈ ప్రాథమిక విద్య అంటే ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ వచ్చినప్పుడు బిడ్డలకు మాతృభాష, లెక్కలు చెప్పి 5, 6, 7 తరగతులు వచ్చేటప్పటికి ఇతర సబ్జెక్ట్సు అంటే మాతృభాష తెలుగు గణితం తోపాటు ఇతర సబ్జెక్ట్సు, సివిక్సు హిస్టరీ, జాగ్రఫీవంటివి ఇంటర్‌డ్యూస్ చేయండి, ఇక జూనియర్ కాలేజెస్‌లో 23 చోట్ల మాత్రమే మనం ప్రవేశపెట్టాం వొకేషనల్ కోర్సెస్ అని. ఇది అసలు మనం ప్రయోగాలు చేయవలసిన అవసరంలేదు. కొఠారి చాలా అనుభవంతో చెప్పిన విషయాలు. సోషలిస్టు దేశాలన్నిటిలోనూ ఎడ్యుకేషనల్ వర్క్ షాప్, రెండూ ఒకే కంటిన్యుయిటీగా, ఆ విధంగా కోటర్మినస్‌గా రెండూ కొనసాగుతున్న స్థితి చూస్తున్నాం. అంతగా అక్కడ నిరుద్యోగ సమస్యలేదు. మన విద్యా వవ్యస్థ నిరుద్యోగ సమస్యను సృష్టిస్తోంది. ఎం. కాం., ఎం. ఏ., చదివినా కూడా ఉద్యోగాలు లేవు. మెడికల్ గ్రాడ్యుయేట్స్‌కు, ఇంజనీరింగ్
11-10 a.m. గ్రాడ్యుయేట్స్‌కు కూడా ఉద్యోగాలు లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ విధంగా మన విద్యావ్యవస్థ నిరుద్యోగుల సైన్యాన్ని పెంచుతోందని మనవి చేస్తున్నాను. అందువల్ల ఒకేషనలైజ్‌డ్ ఎడ్యుకేషన్ అనేది ప్రవేశపెట్టాలి. 8, 9, 0, తరగతుల్లోనే మన చుట్టు ఉన్న వాతావరణాన్ని బట్టి, అక్కడ ఉన్న ఆర్థిక పరిస్థితులను, మంచి చెడ్డలను బట్టి కొన్ని కోర్సులు ప్రారంభించవచ్చు. ఉదాహరణకు చెబుతాను. వ్యవసాయానికి మనది ప్రధానమైన ప్రాంతం. వ్యవసాయానికి తెగుళ్లు వస్తున్నాయి. ఏ రకమైన తెగుళ్ళు వస్తున్నాయి, అందులో మంచి చెడ్డలు ఏమిటి, వ్యవసాయంలో వచ్చే మార్పులు ఏమిటి, ఏ రకమైన విత్తనాలు వేసుకోవాలి మొదలైనవి నేర్పాలి. ఇప్పుడు భూసారాన్ని పరీక్ష చేయాలంటే గుంటూరు జిల్లాలోని బాపట్లకు పంపాలి. వ్యవసాయానికి ప్రధానమైన సాయిల్ టెస్టింగ్ గురించి మన పిల్లలకు చెబితే వారికి సులభంగా వుంటుంది. అలాగే పంటలకు వచ్చే తెగుళ్లు గురించి చెప్పవచ్చు. సామాన్యమైన వెటర్నరీ కాంపౌండింగు, ఇలాంటివే అనేక కోర్సులు పెడితే 10వ తరగతి చదువు చుండగానే ఉద్యోగం ఎవరిస్తారు అని తిరగవలసినపని లేదు. ఊరిలోనే వెటర్నరీ కాంపౌండర్‌గా బ్రతుకుతాడు సాయిలింగ్ టెస్టింగ్ చేసి బ్రతుకుతాడు, మరోపని చేసుకొని బ్రతుకుతాడు. ఇకపోతే మనం ఈ 10 ప్లస్ 2 విద్యా విధానాన్ని మనం ప్రవేశపెట్టాం. అది కూడా చాలా తక్కువ చోట్ల ఇంటర్‌డ్యూస్ చేశాం. కాని ఇంకా ఎందుకు అనుమానాలు? అది సఫలమవుతుందో లేదో అని అనుమానమా? లేక ఆర్థిక వనరులు లేకపోవడం ప్రధాన కారణమా అని అడుగుతున్నాను. 10 ప్లస్ 2 విద్య అయిపోగానే ఉద్యోగం చేసుకోగలిగే శక్తి అతనికి రావాలి, స్వయం పోషకత్వం కావాలి. మరి

స్వయం పోషక శక్తి కావాలంటే ఆంధ్ర ప్రదేశ్‌లో మీరు చాలా పరిమితంగా పెట్టారు. ఈనాడు మన ప్రాంతంలో ఉన్న పరిస్థితులనుబట్టి, చుట్టూ ఉన్న వాతావరణాన్ని బట్టి కోర్సులు ప్రవేశపెట్టాలి. మన ఆంధ్ర ప్రదేశ్‌లో విస్తారమైన సముద్రతీరం 600 మైళ్ళ పొడవున ఉంది. ఫిషింగ్ అనేది ఈనాడు చాలా లాభసాటిగా కనబడుతోంది. దానిని ఎందుకు అభివృద్ధి చేయరు ? అలాగే ప్రింటింగ్ టెక్నాలజీ ఉంది. ఈ రోజు మనకు మంచి కంపోజిటర్స్ కావాలంటే దొరకని పరిస్థితి ఉంది. ఈనాడు ప్రింటింగ్ టెక్నాలజీ ప్రపంచంలో ఎంతో అభివృద్ధి చెందుతోంది. కాని మనదేశంలో చూస్తే ఇది అభివృద్ధి చెందుతున్న పరిస్థితులు కనిపించడంలేదు. కాబట్టి ఒకేషనలైజ్‌డ్ ఎడ్యుకేషన్ జాబ్-ఓరియంటెడ్ ఎడ్యుకేషను మనం 8 వ తరగతి నుంచి సెకండరీ ఎడ్యుకేషన్ లెవల్ వరకు ప్రవేశపెడితే మన పిల్లలకు నిరుద్యోగంతో బాధపడే అవస్థ ఉండదు. అందువల్ల ఇది మనకు ఎక్కువగా ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను. ఇక ఈశ్వరీబాయి పటేలు కమిటీ రిపోర్టులో కరిక్యులమ్ గురించి చాలా సమగ్రంగా చెప్పారు. దానిని ఎందుకు అసలు జరపడంలేదు ? పిల్లల పుస్తకాలు చాలా ఉన్నాయి, వారు మోయలేని బరువును మోస్తున్నారు. వారి ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. వారు చదవలేకుండా ఉన్నారు అనే విషయాన్ని అందరం అంగీకరిస్తున్నాం. మన సిలబస్‌లో రావలసిన మార్పుల గురించి ఇలాంటి ఎక్స్‌పర్ట్స్ ఇచ్చిన రిపోర్ట్సు ఉన్నాయి. వాటికి అనుగుణంగా వెంటనే మార్పులు తీసుకురండి. ఈనాడు సిలబస్‌లో చాలా దారుణమైన విషయాలు ఉన్నాయి. వడ్డీరేటు, కస్తీ, లాభనష్టాలు మొదలైన అనేకమైన చాదస్తమైన పాఠ్యాంశాలు ఉన్నాయి తప్ప నేటి ఆధునిక పరిస్థితులకూడ అభివృద్ధికి అనుగుణమైన పాఠ్యాంశాలు లేవు. నేను ఒక పుస్తకంలో చూశాను. మనకు ఇప్పటికీ ధాన్యం కొరత ఉన్నట్లు, ధాన్యం దిగుమతి చేసుకొంటున్నట్లు ఉంది. అలాంటివి మార్పు చేయాలని కోరుతున్నాను. ఇక ఎగ్జామినేషన్స్ అనేవి జ్ఞాపకశక్తిని పరీక్షచేసేవిగా కాకుండా విద్యార్థుల నాలెడ్జిని పరీక్ష చేసేవిగా ఉండాలి. ఇప్పుడు పోస్టు-గ్రాడ్యుయేషన్‌లో సెమిస్టర్ సిస్టమ్ అనేది పెట్టాం సరే, ఇక క్రింద లెవెల్‌లో వచ్చేసరికి పర్సెంటేజి ఆఫ్ ఎటెండెన్సు, పర్‌ఫార్మెన్స్ ఇన్ ది క్లాస్ రూమ్, రెగ్యులర్ క్లాస్ టెస్ట్స్, ఇవన్నీ కూడా పరిగణలోకి తీసుకుని వాటికి కూడా వెయిటేజ్ ఇచ్చే విధంగా ఎగ్జామినేషన్ సిస్టమ్‌ను మార్పు చేయవలసిన అవసరం ఉంది. ఛాయిస్ అనేది కూడా అన్ని తరగతులలోను ఇంకా ఎక్కువ ఇవ్వవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. ఇక భాషా విషయం టెక్స్ట్ బుక్స్ విషయం గురించి కూడా ఒక మాట చెప్పాలి. టెక్స్ట్ బుక్స్ మనకు అవసరమైన మేరకు అచ్చువేసుకోలేకుండా ఉన్నాం. టెక్స్ట్‌బుక్స్ ఇప్పటికీ లోటుగానే ఉన్నాయి. స్కూల్స్, కాలేజెస్ అన్నీ కూడా జూన్, జూలైలో ప్రారంభిస్తే ఆగస్టు 15 వరకు కూడా పుస్తకాలు రాలేదు. వచ్చే సంవత్సరం 2 కోట్ల 20 లక్షలు మనకు కావలసివుంది. పోతే 1 కోటి 60 లక్షలకు మాత్రమే మనం ప్లాన్ చేశామనేది మనం చూడవలసివుంది. దానివల్ల ప్రైవేట్

గైడ్స్ వాటి స్థానంలో చోటు చేసుకుంటున్నాయి. గైడ్స్ పైన ఆధారపడి చదివే చదువు చాలా అన్యాయమైన చదువు. టెక్స్ట్‌బుక్స్ పైన మనం వ్యాపారం చేస్తున్నామా అని అడుగుతున్నాను? ఇతర రాష్ట్రాల విషయం, మన రాష్ట్రం విషయమై ఒకటి, రెండు ఉదాహరణలు చెబుతాను. ఒకటవ తరగతి వాచకం ఇప్పుడు 80 పైసలు ఉంటె, వచ్చే సంవత్సరం దానిని 30 పేజీలు చేసి రూ. 1.35 పైసలు చేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలో 80 పేజీల పుస్తకం 90 పైసలు ఉంది. అలాగే మూడవ తరగతి పుస్తకం ఈనాడు 98 పేజీలు ఉండి దాని ధర 1.28 పైసలు ఉంది. వచ్చే సంవత్సరం 74 పేజీల పుస్తకాన్ని రూ. 2.45 పైసలు చేస్తున్నారు. ఈ విధంగా పేజీలను తగ్గించి ధరను ఎక్కువ చేస్తున్నారు. కాని కర్ణాటకలో 104 పేజీల పుస్తకం ధర రూ. 1.20 పైసలు మాత్రమే ఉంది. ఇక ఇక్కడ మూడవ తరగతి గణితం ఇప్పుడు 16 పేజీలు ఉండి 90 పైసలు ధర ఉంది. దానిని 222 పేజీలు చేయబోతున్నారు, ఎందుకో తెలియదు. దాని ధర రూ. 3.80 చేయబోతున్నారు. ప్రక్కన ఉన్న కర్ణాటకలో 165 పేజీల పుస్తకం రూ. 1.85 పైసలకు ఇస్తున్నారు. నాలుగవ తరగతి పుస్తకం 100 పేజీలు ఈనాడు ఉంటే దాని ధర రూ. 1.10 పైసలు ఉంది. ఇది వచ్చే సంవత్సరం 200 పేజీలు చేసి దాని ధరను రూ. 3.35 పైసలకు పెంచుతున్నారు. అక్కడ 136 పేజీలతో 25 పైసలకు వస్తుంది.

ఇకపోతే నేను ముఖ్యంగా మనవి చేసేది ప్రైవేట్ మేనేజిమెంట్స్ విషయం. ఈ ప్రైవేటు మేనేజ్‌మెంట్స్ విషయం నిత్యం మన శాసన సభలో, శాసన మండలిలో కూడా ఒక సమస్యగా ఉంది. ఈ మేనేజ్‌మెంట్స్ ఇర్రెగ్యులారిటీస్, మిస్-మేనేజ్‌మెంట్, విపరీతంగా వసూళ్లు చేయడం, ఉపాధ్యాయులకు, లెక్చరర్సుకు సరిగా జీతాలు ఇవ్వకపోవడం మొదలైన విషయాలు ఉన్నాయి. ఎంక్వయిరీలు కూడా చేశారు. గుంటూరులో టి. జె. పి. ఎస్. కాలేజ్ ఉంది. చాలా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయని స్టాఫ్, స్టూడెంట్స్ మరియు పబ్లిక్ కూడా రిపోర్టు చేసినట్టు శ్రీ చలపతిరావుగారి రిపోర్టులో ఉంది. ఆ రిపోర్టుపై ప్రభుత్వం ఉత్తర్వు కూడా ఇచ్చింది. ఈనాటికి ఆ ఉత్తర్వును మేనేజ్‌మెంట్ అమలు జరపడం లేదు. మనం ఏ చర్య తీసుకోలేకుండా ఉన్నాం. అలాగే విజయవాడలో ఒ ందూ హైస్కూల్ విషయం కూడా ఉంది. మనం విచారణ జరుపుతున్నాం, రిపోర్టు వస్తూ ఉంది, దానిమీద ఉత్తర్వులు ఇస్తున్నాం. కాని ఆ ఉత్తర్వులను మేనేజ్‌మెంట్ అమలు జరపలేనప్పుడు దానిపై తగు చర్య తీసుకొనే అధికారం గాని, అవకాశం గాని మనకు లేదా? సీరియస్ ఇర్రెగ్యులారిటీస్ కంటిన్యూ అవుతూంటే, మనం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోతే మనం ఏమీ చేయడం లేదు. ఈ రిపోర్టుపై ఇప్పటికీ టి.జె.పి.ఎస్. కాలేజీవారు శ్రద్ధ వహించడం లేదు, అయినా మనం దానిమీద ఏ చర్యా తీసుకోలేదు. అందువల్ల మనం ఈ విషయాలపై శ్రద్ధ తీసుకోవాలి. అన్ని ప్రైవేట్ కాలేజీలకు మనం డబ్బు ఇస్తున్నాం. కాబట్టి ప్రైవేట్ కాలేజెస్‌ను మనం తీసుకొని మేనేజ్ చేసి టీచర్స్‌కు డైరెక్టు పేమెంటు చేయడం అనేది చాలా ముఖ్యమైన విషయమని

మనవి చేస్తున్నాను. ఇకపోతే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అనేవి వచ్చినప్పుడు గవర్నమెంట్ స్కూల్సులో, కాలేజెస్‌లో ఇస్తున్న బెనిఫిట్స్ 'ఎయిడెడ్ మేనేజ్ మెంటు క్రింద, లోకల్ బోర్డ్సు మేనేజిమెంటు క్రింద ఉన్నటువంటి విద్యాసంస్థల విషయంలో మనం ఇవ్వడం లేదు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అయిన గ్రాట్యుటీ, పెన్షన్ ఫిక్సేషన్, కమ్యుటేషన్ ఇవన్నీ ఇక్కడ ఏ.జి. ఆఫీసులో చేయాలి. గవర్నమెంటు ఉద్యోగులకైతే వాళ్లు రిటైర్ అవుతుండగానే పించన్, గ్రాట్యుటీ ఇవన్నీ వస్తాయి వీరికి వచ్చేటప్పటికి ఎ. జి. ఆఫీస్‌కువచ్చి యివన్నీ అయ్యేటప్పటికి మూడు సంవత్సరాలు, 5 సంవత్సరాలు కూడ పడుతున్నది. మహీధర రామశాస్త్రి అనే ఆయన 1976 లో రిటైర్ అయ్యారు. ఈనాటి వరకు ఆయనకు రాలేదు. అని జాబు వ్రాస్తూ ఆయన బాధను వ్యక్తం చేశారు. అనేకమంది ఉపాధ్యాయులు ఈ రకంగా అవస్థ పడుతున్నారు. యూనిఫార్మిటి ఇన్ స్కూల్ ఫీజెస్. అనేక విద్యాలయాలలో, కాలేజీలలో ప్రభుత్వం కాలేజీలలో ఒక రకం ఫీజ్, మరొక కాలేజీలో యింకొక ఫీజు. ఈ రకమైనటువంటి అస్థవ్యస్థమైన పరిస్థితులు ఉన్నాయి అని మనవి చేసున్నాను అప్లికేషన్ ఫీజెస్ కూడ మనది ఒక రూపాయి ఉంటే ప్రైవేటు మానేజిమెంట్ కాలేజెస్ 3,5 రూపాయలు ఉన్నాయి. ట్యూషన్ ఫీజ్ డిగ్రీ కాలేజీలలో 60 రూపాయలు మనది ఉంటే వారిది 90 రూపాయలు ఉన్నాయి. ఇంటర్‌మీడియేట్ ఫీజ్ మనది 30 రూపాయలు ఉన్నది. వారిది 40,70 రూపాయలు వున్నాయి. స్పెషల్ ఫీజులు రెండు మూడు రెట్లు ఎక్కువ ఉన్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. ప్రైవేటు మానేజిమెంట్ రద్దు చేయండి. మైనారిటీ యిన్‌స్టిట్యూషన్స్ విషయంలో సుప్రీంకోర్టు ఒక తీర్పు యిచ్చినది. దానిని ఎట్లా దాటాలో, తిరిగి దానిని ఫుల్ బెంచ్‌కి ఎప్పీల్ చేయమని కోరుతున్నాను. చాల అన్యాయం జరుగుతున్నది. మన కండిషన్సును గాని, మన ఉత్తరువులను, మన రెగ్యులేషన్సునుగాని మైనారిటి యిన్‌స్టిట్యూషన్స్ పాటించడం లేదు. నాకు తెలుసు. రాయన్న అనే ఉపాధ్యాయుడిని ఆరు సంవత్సరాల నాడు తీసివేస్తే మనం పెట్టుకోలేదు. సుప్రీం కోర్టుకు పోయారు. జడ్జిమెంటు తెచ్చుకున్నారు. ఇలాంటి మైనారిటి యిన్‌స్టిట్యూషన్స్ కనీసం మన సర్వీసు కండిషన్సు పాటించేటట్లు చూడాలి. అన్యాయానికి గురి అయినటువంటి ఉపాధ్యాయులకు ఇతరంగా ఉద్యోగాలు యిచ్చి వారిని కాపాడాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— అధ్యక్షా, మన అందరికీ చాల విశ్వాసం. అన్ని దానాల కంటె విద్యా దానం మిన్న అని. విద్యా దానం అనేది మా నియోజకవర్గంలో కరువు అయిపోయింది. మా నియోజకవర్గంలో గాని, తాలూకాలోగాని డిగ్రీ కాలేజీ యిప్పటివరకు లేకపోవడమే ఉదహారణ. అయితే కేవలం విద్యకే ప్రాధాన్యత యివ్వాలనే మనసిని కాదు, కాదు. విద్యతో పాటు డిసిప్లిన్ చాల అవసరం. డిసిప్లిన్ లేని విద్య అనవసరం తల్లి తండ్రుల కడుపున తెలివి తక్కువ వాడు పుట్టినా కూడ సమర్థించుకోవచ్చు గాని 11-20 a.m.

డిసిప్లిన్ లేనటువంటి కుమారుడు ఉంటే దానివల్ల తల్లిదండ్రులు ఆత్మహత్య చేసు కొన్న విషయాలు కూడ మనకు తెలుసు. డిసిప్లిన్ లేక పోవడం అనేది ఎంత ప్రమాదకరమైనదో యిప్పటికే చాల అనుభవిస్తున్నాము. అందుచేత విద్యకుఎంత ప్రాధాన్యత యిస్తున్నారో దానికంటె ఎక్కువప్రాధాన్యత డిసిప్లిన్‌కుయివ్వాలని కోరుకుంటున్నాను. తల్లితండ్రి గురువు, దైవము అన్నాము. తల్లి దండ్రులు, దైవము గౌరవించవలసిందే. గురువుకు గౌరవం యివ్వడం మనలో తగ్గింది. వారు మనకు యివ్వవలసిన క్రమశిక్షణా దానం తగ్గింది. గురువుమ గురించే క్రిందటి సారికూడరిప్రిజంట్ చేసుకొన్నప్పుడుయిదే హౌస్‌లో 50రూపాయలు పెన్షను తీసు కొన్నటువంటి మనషికి 100రూపాయలు పెన్షన్ కావాలని అడిగారు. అడిగినమీదట విద్యామంత్రిగారు ప్రియత్నం చేస్తామని హామియిచ్చారు. ఇప్పటికి అడిగినటువంటి టీచర్స్ 50 పర్సంట్ 50పర్సంట్ అప్లికెంట్స్ చనిపోయారు. మిగతా 50 పర్సంట్‌వారు పెన్షన్ అడిగే లోపల చస్తారు అని చెప్పారు. అప్పుడు నవ్వి ఊరు కున్నారు. నేను తెలియక అడుగుతున్నాను. నేను మాట్లాడినప్పుడు నవ్వు తున్నారు గాని పట్టించుకోవడం లేదని నాకు అనుమానిస్తి వచ్చినది ఈ రెండు సంవత్సరాలలో. అది న్యాయం కాదు. ఇప్పుడు రిటైర్ అయిన టీచర్సుకు 50 రూపాయలు పెన్షన్ అన్యాయం. 100 రూపాయలు కావాలని కోరి నప్పుడు ఆ 100 రూపాయలు యిప్పటిదాకా యివ్వకపోవడంవల్ల బాధపడి అడగడం జరిగింది. గురువులకు యిమీడియేట్‌గా 100 రూపాయలు పెన్షన్ యిచ్చి తగిన న్యాయం చేస్తే బాగా ఉంటుంది.

బడ్జెట్ గురించి, ప్రజల గురించి, పిల్లల గురించి మాట్లాడి తాపత్రయ పడే మనకు వారికి యిచ్చే వసతులు సక్రమంగా యిచ్చి సహాకరించమని అడగడంలో మనకు న్యాయం ఉంటుందని ప్రస్తావన చేస్తున్నాను. మా కానిస్టిట్యూయన్సిలో స్కూల్స్ ఉన్నాయి కొన్ని స్కూల్స్ దేవాలయాలలో, కొన్ని పెద్ద రైతుల యిళ్ళ అరుగుల మీద, కొన్ని నిట్లాళ్లు జారిపోయి నేలకు ఆనిన పాకలలో వున్నాయి. వారికి తాటాకుల పాక అయినా కట్టుకోడానికి బడ్జెట్ అమర్చుకో లేకపోతే ఎంత దురదృష్టకరంగా ఉంటుందో ఆలోచించండి. విద్య ఎంతోఅవసరం అని ప్రపంచములో ఎంతో మంది నాయకులు అరచి, అలసి చచ్చిపోయారు. కాని విద్య ఏ రకంగా అందజేయాలనేది యిప్పటిదాకా పూర్తి చేయలేకపోయి నాము. విద్యా మంత్రిగారు మంత్రి పదవి స్వీకరించిన తరువాత మొట్టమొదట ఫస్ట్ విజిట్ మా ప్రాంతానికి వచ్చారు. చాల ఉదారమైన వారు. ఇప్పటికి కూడ అదే అభిప్రాయంలో ఉన్నాము. ఆ కాలేజి గురించి అడిగితే కార్పస ఫండ్ కట్టాలి. కట్టిన తరువాత గాని అవకాశం ఉండదు అని చెప్పారు. కార్పస ఫండ్ కట్టాలి అంటే దిక్కులేని మనుష్యులం కాబట్టి యివాళ్టిదాకా కట్టలేకుండా ఉన్నాము. ఈ రకంగా రెండు లక్షల రూపాయలు కట్టకపోతే శాశ్వతంగా డిగ్రి కాలేజి లేకుండా అట్లాగే ఉంచేస్తారా అనే అనుమానము వున్నది. రెండు లక్షల రూపాయలు కట్టలేకుండా వున్నామనే దానికి ఉదాహరణ కొన్ని కోట్ల రూపాయల [illegible] లలో వున్నాము. ఇలాగే రెండు సార్లు కంటిన్యూగా

ఎఫెక్టు అయితే కాన్‌స్టిట్యుయెన్సీ వదిలిపెట్టే భయము వున్నది. విద్యామంత్రి గారిది ఉదారస్వభావం అని చెప్పి ఊరుకోకుండా ఆయన ఉదారత్వాన్ని ఏదైనా స్వీకరించాలనే కుతూహలంలో వున్నాను. కార్పస్ ఫండ్ అని కాకుండా ప్రత్యేకమైన అవకాశం యిస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను

ఆశ్రమ స్కూల్స్ గురించి మాట్లాడుతున్నారు. కొల్లేటి కోటలో కొల్లేరు మధ్యలో పాఠశాల వున్నది. ఆ రోజులలో ఉపాధ్యాయులు ఎలా ఉన్నారో నాకు తెలియదు గాని ఈ వేళ చలిలో కొల్లేరు మధ్యలో ఆశ్రమ పాఠశాల చేస్తే చాల ఆదర్శంగా ఉంటుంది దానిని ప్రత్యేకంగా ఆశ్రమ పాఠశాలగా నిర్ణయించాలని కోరుతున్నాను. మధ్యాహ్నం పూట భోజనాలు పెడుతున్నారు. ఎంత దురదృష్టకరమో? అటువంటిది చెప్పుకోడానికి కూడ యాసగా ఉంటుంది. ఒకసారి స్కూలుకు వెళ్లాను. భోజనం వసతులు కాదు. టిఫిన్ వసతులు కాదు. ప్రసాదం వసతులు చేస్తున్నారు అని అనండి. తిరుపతి దేవస్థానమే కాదు. ఏ చిన్న గుడి దగ్గరకు వెళ్లినా వాళ్లు యిచ్చే మధ్యాహ్నం వసతుల కంటె ఎక్కువ ప్రసాదం పెడతారేమోనని మనవి చేస్తున్నాను. భోజన వసతులు అని కాగితం మీద వ్రాసుకొని పిల్లలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకోవడం దురదృష్టకరమైన విషయము. భోజనం కాకపోతే కనీసం టిఫిన్‌లాగా చేసేటట్లు అయినా ప్రభుత్వము యిచ్చేటట్లు ప్రయత్నం చేయాలని మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

HALF-AN HOUR DISCUSSION

re: Removal of Restrictions Imposed by the Government on "Food for Work" Programme.

(Discussion arising out of LAQ *5402 dt. 13-2-80)

శ్రీ పూల సుబ్బయ్య:—అధ్యక్షా, పనికి ఆహార పథకం మన రాష్ట్రంలో అమలు జరుగుతున్నది. మంత్రిగారి మాటల ప్రకారం దాదాపు 100 కోట్ల వరకు ఆహార పథకం క్రింద మన రాష్ట్రంలో ఖర్చు అయినది. ఖర్చు కాబోయేది మొత్తము ఉంటూ ఉన్నదని చెప్పారు. కాని ఈ ఆహార పథకం ఏ లక్ష్యాలతో ప్రారంభించాము? 1. గ్రామీణ ప్రాంతాలలో పేద జనానికి పనులు కల్పించే ఉద్దేశ్యం. 2. డ్యూరబుల్ ఎసెట్స్. శాశ్వత వనరులు గ్రామ సీమలలో కల్పించడం. ఈ రెండు లక్ష్యాలు నెరవేరాయి అంటే గ్రామ సీమలలో పేద ప్రజానీకానికి కొంత పని జరగలేదా, పని కల్పించలేదా అంటే పని కల్పించాం. 11-30 a. m

అయితే, పనితో పాటుగా దుర్వినియోగం కూడా పెద్దయెత్తున జరిగిందనే విషయం మనం మరచిపోకూడదు. అందువలన జరుగుతున్న దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని, దానిని అరికడితే మన పని ఇంకా పెద్దయెత్తున జరగడానికి, ఆశించిన ఫలితాలు సాధించడానికి ఎంతో దోహదమవుతుందన్నది విషయం మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి.

మరొక విషయం—డ్యూరబుల్ ఎసెట్స్. శాశ్వత వనరులు. ఇందులో మనం విఫలమైనామని నా భావన. మనం ఎక్కువగా రోడ్ల పైన, ఆహార పథకం క్రింద పేదజనానికి ఇళ్లు కట్టించడంలో, రూ. 200లు బియ్యం వగైరాలు ఇవ్వడం యీ విధంగావుంది. అయితే రూ. 200లు బియ్యంక్రింద ఇచ్చింది చాలావరకు దుర్వినియోగమైనదని మనవిచేస్తున్నాను. అట్లానే దీనికి సంబంధించి కాంట్రాక్టర్లు బి.డి.ఓస్. చేసే అకృత్యంచూస్తే చాలా పెద్దయెత్తున జరిగిపోతున్నది. ఒక పెద్ద వ్యాపారం అక్కడ నడుస్తున్నది 140 ది 120 కి కొనడం, ఆ వచ్చింది కాంట్రాక్టరు, బి.డి.ఒ. మధ్య పంచుకోవడం జరుగుతున్నది. దీనిని గమనించి, అరికట్టడానికి ప్రయత్నించకపోతే దీనివలన వచ్చే నష్టం చాలా పెద్దయెత్తున ఉంటుందని మనవిజేస్తున్నాను. ఇది నేను చెప్పడంకాదు, ప్లానింగ్ కమిషన్ ఇవాల్యుయేషన్ కమిటీవారు ఏమి చెప్పారు ? చాలా రాష్ట్రాలలో వారు సర్వే చేశారు. ఆహార పథకం క్రింద బియ్యాన్ని బ్రోకరేజ్‌గా కొన్న అధికారులు వారికి కావలసిన ఫర్నిచర్ క్రింద, వారి జీపుల పెట్రోలుక్రింద ఇలా వారు చేసిన పనులు అనేకం రివీల్ అయినాయి

శ్రీ ఎం. బాగారెడ్డి :—మన రాష్ట్రంలో అటువంటిదేమీ జరగలేదు. వారు చెప్పేది ఇతర రాష్ట్రాలగురించి.

శ్రీ పూల సుబ్బయ్య :—మన రాష్ట్రంలో సర్వే జరగలేదు. సర్వే జరగలేదు కాబట్టి అద్దంలో మనకు ముఖం కనిపించడంలేదు. నేను స్వయంగాచూశాను ప్రతి వారూ వారి సమితులలో ఏమి జరుగతున్నదో మనసువిప్పి చెప్పండి, గమనించండి, కాంట్రాక్టర్లు, సూపర్‌వైజర్లు, వీరందరి మధ్య ఎంతగా దీనిక్రింద వ్యాపారం నడుస్తున్నదో గమనించండి.

ఇంక, డ్యూరబుల్ ఎసెట్స్‌కు సంబంధించిన కన్‌స్ట్రయింట్స్ రోడ్లు వేసుకోవాలి ; వ్యవసాయానికి ఉపయోగపడే బావులు త్రవ్వుకోవాలి ; కాని, వ్యవసాయోత్పత్తులు పెంచుకోవడానికిగాని, తద్వారా డ్యూరబుల్ ఎసెట్స్ పెంచుకోడానికిగాని యీ కన్‌స్ట్రయింట్స్‌వల్ల చాలా నష్టం వస్తున్నది. ఆహార పథకంవలన ప్రయోజనం ఉన్నది. ఇది సజావుగా జరగాలంటే యంత్రాంగం అంతా కదలాలి. ప్రతి జిల్లాలోను సర్వే చేయండి, ప్రతి తాలూకాలోను సర్వే చేయండి, ఇప్పుడు యీ కార్యక్రమం ఎట్లా అమలుజరుగుతున్నదో తెలుస్తుంది. మనకు యీ ఎసెట్స్ ఎట్లా వచ్చాయి ? ఎట్లా అమలుజరుగుతున్నవి యీ కార్యక్రమాలు ? పరిశీలన జరగాలి. పరిశీలన జరగాలంటే నిష్పాక్షికమైన కమిటీని మన రాష్ట్రంలో వేయండి. అప్పుడు దాని వర్కింగ్ కండిషన్స్ బయటపడతాయి. ఏమైనప్పటికి, యీ పథకం మంచిదే, దీనిలోవున్న లోపాలను సవరించాలి. ఆ విధంగా ఇందులోని బలహీనతలను, లోపాలను సవరించి యీ కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు జరపడానికి పూనుకుంటారని ఆశిస్తూ, యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి మచ్చేంద్రరావు:— అధ్యక్షా, పనికి ఆహార పథకం క్రింద మన రాష్ట్రానికి కేంద్రం సక్రమంగా కేటాయించలేదు. కేటాయింపేగాక, పనుల పంపిణీ కూడా ఆయా జిల్లాలలో, తాలూకాలలో సమానంగా లేవు. నా పరిధిలో, మల్కాజిగిరి పంచాయతీ గ్రామంలో ఇంతవరకు ఒక్కపని కూడా యీ కార్యక్రమం క్రింద సాగలేదు. ఇచ్చే కంట్రిబ్యూషన్ విషయంలో కూడ చాలా డిలే చేస్తున్నారు. అంతేగాక, దీనిక్రింద సప్లయ్ చేసే బియ్యంగాని, గోధుమలు గాని మంచి వెరైటీవి కాదు. పురుగులు పట్టినవి సప్లయ్ చేస్తున్నారు. అమ్ముడానికి కూడా పనికిరానటువంటివి, కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర ప్రభుత్వము యీ విషయంలో వ్రాయాలి, అవసరమైన కోటా సప్లయ్ చేయమని. డిలే లేకుండా సప్లయ్ చేయమని, మంచి వెరైటీ సప్లయ్ చేయమని వ్రాయవలసిఉంది, అలాగే, ఇవి సక్రమంగా డిస్ట్రిబ్యూట్ కావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. సీరియస్‌గా దీనికి సంబంధించి లెటర్ వ్రాస్తారని, అవసరమైన చర్యలన్నీ తీసుకుంటారని ఆశిస్తున్నాను.

డా. వి. శివరామకృష్ణారావు :—అధ్యక్షా, ఈ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాంలో—మన రాష్ట్రంలో మన ప్రభుత్వం వారు చేపట్టిన వాటికి సంబంధించి ఆచరణలో కొన్ని సమస్యలు వున్నా, సమితులలో, జిల్లా పరిషత్తులలో ఒక మంచి పని జరుగుతున్నదన్నది యదార్థం. అయితే, మితం లేని పనులు తీసుకోవడంవలన, యీ ఇబ్బందులు వస్తున్నాయి. మనకు రావలసినంత స్టాక్సు రాకపోవడంవలన చేసిన పనులకు ఇవ్వవలసిన డబ్బు ఇవ్వలేక నిలబడిపోవడం జరుగుతున్నది. మా కడప జిల్లాలో కొన్ని పనులు పూర్తయి తొమ్మిది నెలలైనా ఇంకా పేమెంట్ జరగలేదు. అలాగే, మధ్యలో ఆగిపోయినవి కూడా కొన్ని ఉన్నాయి. ఈ కార్యక్రమాన్ని పొడిగించి, డిలే లేకుండా చేసి, మధ్యలో ఆగిపోకుండా చూసి, పేమెంట్ సక్రమంగా సరియైన సమయంలో చేసేందుకు చర్యలు తీసుకుని యీ ప్రోగ్రామును అమలుజరపవలసి వుంది. అప్పుడే ఇది ప్రజలకు చాలా ఉపయోగకరమైన పద్ధతిలో కొనసాగుతుంది. అలాగే ఇతర డిపార్టుమెంట్సు—ముఖ్యంగా పి.డబ్ల్యు.డి, ఇది మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి జరిగిన పనులు కొన్ని మా జిల్లాలో ఉన్నాయి. సెంట్రల్ గవర్నమెంట్ రెస్ట్రిక్షన్స్ కొన్ని వున్నాయని మంత్రిగారు చెబుతున్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి, ఆ రెస్ట్రిక్షన్స్ తీసివేసి, వీలయినంత ఫుడ్ తీసుకొచ్చి ఇతర డిపార్టుమెంట్సుకు కూడా ఇవ్వాలని మనవిజేస్తున్నాను. ఇటువంటిది వీలుకాకపోతే, కనీసం డిపార్టుమెంట్సు ద్వారా కాష్ అయినా యివ్వడానికి ప్రయత్నిస్తే—మా జిల్లాలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొమ్మిది నెలలుగా—డబ్బులేదు. ఫుడ్ లేదు—అటువంటి ఇబ్బందులు తీరి, యీ కార్యక్రమం అమలుజరగడానికి, తద్వారా ప్రజలకు కొంతయినా ప్రయోజనం చేకూరడానికి అవకాశం కలుగుతుందని మనవిజేస్తున్నాను.

మేము జిల్లా పరిషత్తు రివ్యూ కమిటీ సమావేశాల్లో మంత్రి గారికి చెప్పుకోవడం జరిగింది. కడప జిల్లాకు 10 వేల టన్నులైనా ఇస్తే తప్ప పంచాయతీరాజ్ ద్వారా జరిగిన పనులకు పేమెంటు జరగడానికి వీలులేదు. మా జిల్లా నుంచి కలెక్టరుగారు యుటిలైజేషను సర్టిఫికేటు పంపామని చెప్పారు. తప్పకుండా మాజిల్లాకు కావలసిన ధాన్యాలు మంత్రిగారు పంపుతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11-40 a.m. శ్రీ కె. నరసింహారెడ్డి (భువనగిరి) :—అధ్యక్షా, 1964 తరువాత 1978 వరకు పంచాయతీరాజ్‌లో ఎటువంటి కార్యక్రమాలు లేకుండా స్తంభించిపోయిన తరువాత ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జాగారెడ్డిగారి నాయకత్వంలో పనికి-ఆహారం పథకం క్రింద గ్రామ పంచాయతీలకు పంచాయతి సమితులకు ఒక విధమైన ఉత్సాహం, ఉత్తేజం కలిగించిన సంగతి మనందరికి తెలుసు. పెద్దలు కొందరు మాట్లాడుతూ పనులు బాగా జరగలేదని అన్నారు. కేంద్ర రూరల్ డెవలప్‌మెంటు సెక్రటరీ వర్మ గారు ఇక్కడ విజిట్ చేసినప్పుడు మన వద్ద ఇంజనీరింగు స్టాఫ్‌తో రికార్డు చేయించి పనులు చేయిస్తున్నారని మిగతా రాష్ట్రాలలో కంటె ఇక్కడ బాగా జరుగుతున్నాయని చెప్పడం జరిగింది. మేము కూడా చర్చించాము సెంట్రల్ సెక్రటరీ చెప్పిన మాటలు ఇవి. 9-10 మాసాలు మాత్రమే ఉజ్వలంగా నడచిన ఈ స్కీము ఈ మధ్యన కుంటుపడి క్రొత్త స్కీములు తీసుకోకపోవడం విచారకరం. మనకు ఇచ్చిన ధాన్యం హ్యూమన్ కన్‌సంప్షన్‌కు ఉపయోగపడనివి. మా వద్ద ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. పనికి-ఆహారం పథకం క్రింద పనులు పూర్తి చేయడానికి సిమెంటు కొనుగోలుకై జనరల్ ఫండ్ నుంచి ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు పర్మిషనుతో తీసుకోడానికి కలెక్టర్లు ఆక్షేపణ తెలిపారు. తీసుకన్న పనులు పూర్తి కావాలంటే సిమెంటు మనం సప్లయి చేసే పరిస్థితిలో ఉండాలి. ఇవన్నీ ఎప్పటికి పూర్తి అవుతాయి ? ఎన్నడూ ఊహించని చిన్న గ్రామాలలో రోడ్లు చేయించటం జరిగింది ఇంటర్నల్ రోడ్లు వేయడం జరిగింది. వీటిని పూర్తి చేయాలంటే ఇంకా ఎక్కువ కార్యక్రమాలు చేపట్టాలని సిమెంటు ఇచ్చే ఏర్పాటు ఉండాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, పనికి-ఆహారం కార్యక్రమం సక్రమంగా అమలు జరిగితే దేశాభివృద్ధికి చక్కటి అవకాశం ఉండేది. దురదృష్టవశాత్తు ఇది ఒక రాజకీయ పథకంగా మారిపోయింది. మంత్రులకు ఎవరు ఎక్కువ దగ్గరగా ఉంటారో వారికి ఎక్కువ అలాట్‌మెంట్సు జరుగుతుంటాయి. మా జిల్లా పరిషత్తు ఎడ్వైజరీ కమిటీ సమావేశాల్లో ఈ విషయం చర్చకు వచ్చింది. మినిట్సు కూడా ఉన్నాయి. నేను ఇప్పటికీ అభిప్రాయపడేది ఏమిటంటే— మొత్తం యూనిఫారం పాలసీ పెట్టుకుని వివిధ జిల్లాలకు జనాభా నిష్పత్తి ప్రాతిపదికనో వేరే ఏదైనా ప్రాతిపదికనో కేటాయించండి. అదే విధంగా ఆయా జిల్లాలలో వివిధసమితులకు పంపకం ఉండాలి. రెండవది-ఇప్పటికి చేసినపనులలో కొన్నిచోట్ల 80 శాతం చెల్లింపు జరగలేదు. కొన్నిచోట్ల 60 శాతం చెల్లింపు జరుగలేదు.

ఇదికూడా చాలా అక్రమంగా ఉంది. తుంగభద్ర కమాండు ఏరియాలో రైతు లందరూ కలిసి చేసుకున్న కార్యక్రమానికి వారికి 80 శాతం పేమెంటు జరుగ లేదని నిన్న వచ్చి చెప్పారు. నా నియోజక వర్గంలో అనేకమంది 60 శాతం పేమెంటు కాలేదని రకరకాలుగా చెప్పారు. ఇక్కడే కాదు. రాష్ట్రవ్యాపితంగా ఉన్న సమస్య. పేమెంట్సు సరిగా జరగడం లేదు. భవిష్యత్తులో ఈ స్కీము కంటిన్యూ అవుతుందో లేదో, కంటిన్యూ అయితే ఏ మేరకు అవుతుందో, ఎన్ని పనులు తీసుకోవాలో, ఎన్ని తీసుకోకుండా ఉండాలో ఇటువంటి తేడాలు వస్తు న్నాయి. కొన్నిచోట్ల ఎడ్వాన్సుగా పోతున్నారు. పేమెంటు లేకున్నా తీసు కుంటున్నారు. తరువాత రాకుండా పోదనే గ్యారంటీ విష్యులైజ్ చేసి తీసు కుంటున్నారనుకుంటాను. కొన్నిచోట్ల అయిన దానికే పేమెంటు లేదని ఉండి పోతున్నారు. యూనిఫారం పాలసీ లేదు. సప్లయి చేసే ధాన్యం నాణ్య మైనదిగా ఉండాలి. కొన్ని రిస్ట్రిక్షన్సు పెడుతున్నారు. సిమెంటు, రాయి, ఇనుము వగైరాలపై రిస్ట్రిక్షన్సు తగ్గించి గ్రెయిన్ కాంపోనెంటు పెంచండి, క్యాష్ కాంపోనెంటు తగ్గించండి అని కోరుతున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (ముంగొండె) :—అధ్యక్షా, ఈ కార్యక్రమం ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే ప్రారంభించారు. అప్పుడే బీహారు, రాజస్థాన్, ఒరిస్సా రాష్ట్రాలు ఉపయోగించుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ మాత్రం మన చెన్నారెడ్డి గారు, జాగారెడ్డి గారి ఆధ్వర్యంలో కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది. నేను ఢిల్లీకి వెళ్ళినప్పుడు రావ్ బీరేంద్రసింగ్ గారితో మార్చినెల లోపల ఎక్కువ ఎలాట్‌మెంటు కావాలని అడిగాను. మొత్తం భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ చేసినట్లు కాంక్రీట్ వర్క్ ఏ రాష్ట్రమూ చేయలేదు. తప్పకుండా ఆంధ్రప్రదేశ్‌కు ప్రిఫరెన్స్ ఇస్తాం, యుటిలైజేషన్ సర్టిఫికెట్లు పంపండి అన్నారు. మన ప్రభుత్వం కలెక్టర్లకు నేరుగా ఎలాట్‌మెంటు చేసారు. 6వ వేల టన్నులకు కలెక్టర్ల నుంచి యుటిలైజేషను సర్టిఫికేట్లు రాలేదు. డైరక్టుగా పంచాయతీ సమితులకు ఎలాట్‌మెంటు చేయాలని కోరుతున్నాను. అట్లా అయితే ప్రిసైడింగ్ మెంబరుగా ఉన్న శాసనసభ్యులు ఎక్కువ చొరవ తీసుకుని ఎక్కువ కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. బీహారు మంత్రి గారు వచ్చారు. మన దగ్గర జరిగిన పనులు చూపించాము. ఇంత బ్రహ్మాండమైన కార్యక్రమాలు ఎట్లా చేసారని ఆశ్చర్యపోయారు. బెంగాల్‌లో దీనిని పూర్తిగా పార్టీ కార్యక్రమంగా వాడుతున్నారు. ఓంకార్ గారు చెప్పినట్లు, రాజకీయ ఉద్దేశాలు లేకుండా, మంత్రిగారు న్యాయంగా ప్రతి సమితికి వంద టన్నులు ఎలాట్‌మెంటు ఇచ్చారు. అది చూడకుండా వైల్డు ఎలిగేషన్సు చేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. పనికి-ఆహారం పథకం క్రింద ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టడానికి ప్రయత్నం చేయాలి. క్యాష్ కాంపోనెంటు నేరుగా పంచాయతీ సమితికి వచ్చేట్లు చేయాలి. ఇప్పుడు కలెక్టరుకు ఇవ్వడంవల్ల ఆయన ఇష్టం వచ్చినట్లు చేస్తున్నాడు దీనిని గమనించాలని కోరుతున్నాను. మంచి బియ్యం రావడంలేదు. హ్యూమన్ కన్‌సంప్షన్‌కు పనికిరానివి వస్తున్నాయి.

తించే వాంతులు వస్తున్నాయి. కోళ్ళ ఫీడ్‌గా మాత్రమే ఉపయోగిస్తున్నారు, కనుక మంచి బియ్యం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—అధ్యక్షా, పనికి—ఆహారం పథకం ఉద్దేశ్యం కటిక దారిద్రంతో బాధపడుతున్న జనానికి భృతి కలిగించడం. వేరే రాష్ట్రాలలో బెంగాల్‌లో, రాజస్థానులో నిరుద్యోగ భృతి ఇస్తున్నారు. బాగారెడ్డిగారు కేంద్రం నుంచి వస్తేనే పంచి పెడుతాను అని గంభీరంగా కూర్చున్నారు. ఎసెట్స్ క్రియేట్ చేయడము అనేది సెకండరీ. అదే ఉద్దేశము కాదు. ఇక్కడ షెడ్యూల్డు కులాల వారు 88 లక్షల మంది ఉన్నారు. 68 లక్షల మంది ట్రైబ్స్ ఉన్నారు. 77 లక్షల మంది వ్యవసాయ కార్మికులున్నారు. 232 లక్షల మంది జనానికి భృతి కల్పించవలసిన అవసరం, బాధ్యత బాగారెడ్డి గారిపై ఉంది. ముఖ్యమంత్రి గారిపై ఉంది. ఆ బాధ్యత మేము మోయము, కేంద్రం నుంచి రెడుబస్తాలు వస్తేనే పంచుతాము అనడం విడ్డూరమయిన విషయం కేంద్రం నుంచి వచ్చినా రాకున్నా, ఎసెట్స్ క్రియేట్ చేయడము సంతోషమైన విషయమే కాని దీనిని ఛాలెంజిగా తీసుకుని గ్రామాలలో నిరుద్యోగం పోవడానికి పగడ్బందీగా చేయండి. సమితిలో డే-టు-డే యాక్టివిటీస్ శాసనసభ్యుడు చూస్తారని అన్నారు కాని అతడు చేస్తున్నదేమీ లేదు. బి.డి.వో అధికారమే పెరుగుతోంది. స్పష్టమైన ఆర్డర్లు ఇస్తేనే ప్రతి ఆర్డరుపైన ప్రతి వర్కులోను అతని సూపర్విజను ఉంటుంది. కరప్షన్ రాంపెంట్‌గా ఉంటోంది. దానిని కంట్రోలు చేయడం సాధ్యము కాకుండా ఉంది. నేను చెప్పినట్లు చేస్తేనే, కొంత కరప్షన్ కంట్రోలు అవుతుంది.

11-50 a.m. శ్రీ సి. వి. శేషారెడ్డి (సర్వేపల్లి):-అధ్యక్షా, పనికి ఆహారం పథకం ఆంధ్ర ప్రదేశ్‌లో సుమారు 100 కోట్లతో ఎంతో ఉజ్వలముగా, ఉదాత్తముగా అభివృద్ధి పథకంలో జరిగిందనేదానికి ఏ విధమైన సంకోచము లేదు ఈ శాఖను నిర్వహించిన మంత్రి బాగారెడ్డిగారు ప్రతి ఒక్కరితోను ఎంతో సమ్మతతో మాట్లాడుతూ మా జిల్లాలో కార్యక్రమాలను ఈ విధంగా అమలు జరిపాము, మా జిల్లాలలో కూడ ఫలానా కార్యక్రమాలను తీసుకోండి, జయప్రదముగా జరుగుతుందని ఒక విధమైన ఉత్సాహాన్ని యిచ్చిన వ్యక్తిగా వారిని కీర్తించవచ్చు. పనికి ఆహార పథకము ఏ సమితికి ఆ సమితికి యిచ్చినందువల్ల దానిని సూపర్‌వైజ్ చేసే అధికారము శాసన సభ్యులకు వుంది. దీనిలో శాసనసభ్యులకు కూడ భాగము వుందనేది మరచిపోరాని విషయము సమితి అభివృద్ధి కార్యక్రమాలలో దుర్వినియోగం జరగలేదు. కేవలం ప్రతిపక్షము వారు ప్రతిపక్షముగా మాట్లాడాలనే ఉద్దేశముతో అక్కడ దుర్వినియోగం జరిగిందని ఒకవిధమైన చెడ్డ ప్రచారం చేసి కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే నిధులు రాకుండా చేయడానికి అవకాశం కలుగుతుంది. జయప్రదముగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జయప్రదముగా జరిగిందని అందరూ చెప్పుకోనడం వల్ల కేంద్రమునుంచి ఎక్కువ రాబట్టుకోవడానికి అవకాశం వుంది. నెల్లూరు, ఒంగోలు జిల్లాల్లో ఇటీవల సంభవించిన తుఫానుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడినాయి, ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్ అని కార్యక్రమాలను చేపట్టడం

జరిగింది. ఫస్ట్ ఫేజ్ కార్యక్రమాలను తుఫాను నిధులతో నిర్వహించాము. 2, 3 ఫేజ్ కార్యక్రమాలను ఆహార పదార్థాలకు ఎక్కువగా కేటాయించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు మనకు ప్రధానంగా మూడు కోర్కెలు వున్నాయి. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద 70 కోట్ల రూపాయలు పని ప్రారంభించాము. ఇది సామాన్యమైన పని కాదు. ఇంకా చాల నెరవేర్చవలసిన అవసరం వుంది. ఫుడ్ కోసము గౌరవనీయులైన మంత్రిగారు కొంచెము ప్రయత్నము చేయవలసిన అవసరం వుంది. ఆహారం వస్తుందని ఇప్పటివరకు ఆశించాము. దాని ప్రకారం పని ప్రారంభించాము. ఇప్పుడు సమితులు చాల చెల్లించవలసిన అవసరం వుంది. కాని మనకు వచ్చిన ఫుడ్ చాల కొద్దిగా వుంది. అది కూడ సమితులనుంచి యుటిలైజేషన్ సర్టిఫికేట్ తీసుకొని నేరుగా విడుదల చేయడం విడిచిపెట్టి కలెక్టరుకు యిచ్చారు. ఇప్పుడు శాసనసభ్యులు సమితులకు ప్రాతినిధ్యము వహిస్తున్నారు. యుటిలైజేషన్ సర్టిఫికేట్ వచ్చినపుడు యివ్వాలి తప్ప దీనిని కలెక్టరుకు యివ్వడం సమంజసము కాదు యుటిలైజేషన్ సర్టిఫికెట్ వచ్చినచోట నేరుగా యివ్వవలసిన అవసరం వుంది. కలెక్టరుకు యివ్వడంవల్ల కలెక్టరు పరిశీలన చేసి ఎక్కడ ఖర్చు అయినది, ఎక్కడ ఖర్చు కాలేదు అనేది చూసి, అంచనావేసి ఇవ్వాలని కలెక్టరుమీదకు నెట్టారు. అది సరైనది కాదు. ఆలస్యం అవుతుంది. ఇప్పుడు సమితులు 3, 4 వందల టన్నుల ఆహారపదార్థాలు చెల్లించవలసిన అవసరం వుంది. పని చేసినవారందరూ సమితి ఆఫీసులకువచ్చి కూర్చొంటున్నారు కలెక్టరుకు ఇవ్వడంవల్ల వేరేవిధంగా అర్థంవస్తున్నది కలెక్టరు ఆర్ అండ్ బికి కొంత అలాట్ చేస్తారు, మైనర్ ఇరిగేషన్‌కి కొంత అలాట్ చేస్తారు. ఇంకొక డిపార్టుమెంటుకి కొంత అలాట్ చేస్తారు. సమితులు పనులు చేయించినవి. కాబట్టి అవి నేరుగా చెల్లించవలసిన అవసరం వుంది ఆహారము తెప్పించడానికి మంత్రిగారు ప్రత్యేకముగా ఢిల్లీకి పోవాలి ఉత్తరాలతో కాదు. మొత్తము వివరాలు వున్నాయి. దాని ప్రకారం రాబట్టుకొనడానికి వారి పలుకుబడిని ఉపయోగించి తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి : —అధ్యక్షా. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ పైన గౌరవ సభ్యులు ఎన్నో సూచనలు చేయడం జరిగింది. నిజముగా చెప్పాలంటే బాగా రూరల్ పాప్యులేషన్ వున్న మన రాష్ట్రానికి ఈ స్కీము ఒక కల్పవృక్షము, కామధేనువు అంటే పొరపాటు కాదని అనుకొంటాను. కల్పవృక్షము, కామధేనువు అని ఎందుకు అంటున్నాను అంటే గత 10 సంవత్సరాల చరిత్రలో రూరల్ డెవలప్‌మెంట్ తీసి చూస్తే 100 కోట్ల కార్యక్రమము రూరల్ ఏరియాస్‌లో మనము తీసుకొన్న సంఘటన ఎక్కడా కన్పించడం లేదు. ఇది కేంద్రమునుంచి వస్తున్నది. జనార్దనరెడ్డిగారు చెప్పారు. కేంద్రమునుంచి ఎందుకు ఆశపడాలి మనమే పెట్టుకొని చేసుకొంటే బాగుంటుంది అన్నారు. మన

రిసోర్సెస్‌ని మనము యుటిలైజ్ చేసుకొనడానికి ఎవరు వద్దు అంటారు? అదనముగా మనము తెచ్చుకొంటే గొప్ప కాని మనకు వున్నది ఖర్చుపెట్టి కూర్చొంటే వద్దు అని ఎవ్వరూ అనరు. అది తెలివైన పని కాదు. కొన్ని ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ సభ ముందు వుంచుతాను. ఈ కార్యక్రమము 1977-78 లో ఉత్తర భారతదేశములో ప్రారంభించడం జరిగింది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో అక్కడ ప్రారంభమైనా కూడ ఒక సంవత్సరం వరకు మన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కిలో ధాన్యము కూడ వాడుకోకుండా, కేంద్రమునుంచి ఎన్ని ఉత్తరాలు వచ్చినా అట్లాగేవుండి. మీటింగులు పెట్టుకొనడం జరిగింది. ఇది సాధ్యము కాదనే నిర్ణయానికి almost వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నేను చూశాను. ఇటువంటి పథకాన్ని మనము కూడ వాడుకోవాలనే ఉద్దేశ్యముతో శాసన సభ్యులతో మాట్లాడాను. కొన్ని జిల్లాల శాసన సభ్యులను పిలిచి మాట్లాడాను. నాకు అంత ప్రోత్సాహం కన్పించలేదు. తరువాత 90, 95 సమితి సమావేశాలలో పాల్గొని అక్కడున్న సర్‌పంచ్‌లకు చెప్పాను. 100కోట్లు యిచ్చినా, 200 కోట్లు యిచ్చినా ప్లానులో ఏమీ తక్కువకాదు. ఔట్‌సైడ్ ది ప్లాను వస్తుంది. మన రాష్ట్రానికి ప్రత్యేకముగా ఫ్రీ ఎయిడ్‌గా వస్తున్నది. వాడుకోవాలని చెప్పడం జరిగింది. శాసనసభ్యులు సమితి సమావేశాలను ప్రిసైడ్ చేయాలని చెప్పినప్పటి నుంచి వారుకూడ ఇంటరెస్ట్ తీసుకొనడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభమైనది. ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. ఫిగర్స్ యిస్తాను. పూల సుబ్బయ్యగారు చెప్పినదానికి ఒక మాట చెప్పదలచుకొన్నాను. మిస్ అప్రాప్రియేటి చేసిన 2, 3 చోట్ల బి. డి. ఓ లను సస్పెండ్ చేశాము. చాల మిస్‌అప్రాప్రియేట్ అవుతున్నది కాబట్టి కేంద్ర ప్రభుత్వం మనకు అలాట్ చేయ కూడదనే ధోరణి సరియైనది కాదు ఇవాల్యుయేషన్.........

శ్రీ పి. సుబ్బయ్య:—అది నా అభిప్రాయము కాదు.

12-00 noon శ్రీ యం. బాగారెడ్డి:—నా వాక్యాన్ని పూర్తి చేయనివ్వండి. మొత్తం రాష్ట్రాలలో ఇవాల్యుయేషన్ కమిటీ తిరిగినది. ఈ రాష్ట్రములో పరిశీలించినది. వారు ఎటువంటి అబ్జెక్షన్స్ తెలుపలేదు. ఇవాల్యుయేషన్ కమిటీయే కాదు. ఫుడ్ ఫర్ వర్క్ గురించి మొత్తము రాష్ట్రమంత్రుల సమావేశము ఢిల్లీలో జరిగినప్పుడు అప్పటి కేంద్ర మంత్రి భాను ప్రతాప్‌సింగ్ గారు ఓరల్‌గా కాకుండా రిటెన్ స్పీచ్‌లో చెప్పిన మాట యిది. I wish to congratulate the Andhra Pradesh Government. I also wish that other Governments also should follow the Andhra Pradesh Government. I am sorry that Andhra Pradesh has lost one precious year. మనం ఇనిషియల్ స్టేజిలో ఒక సంవత్సరం పోగొట్టుకున్నాము. దాని గురించి ఆయన బాధపడ్డారు. పార్టీలు, గ్రూపులు అని కాకుండా మన రాష్ట్రాభివృద్ధి కోసం అన్ని పార్టీల వారూ పాటుపడ్డారు. అటువైపు వారిలో కూడా సమితి అధ్యక్షులుగా వున్నవారు వున్నారు. వారు శ్రద్ధ తీసుకుంటున్నారు. బాగా పని చేసినప్పుడు ఎవరికైనా ధన్యవాదాలు తెలుపవలసినదే. ఇనిషియల్ స్టేజిలో ఎంకరేజ్

మెంట్ రాకపోయినా రానూరానూ శాసనసభ్యులు ఒకరితో ఒకరు పోటీపడి ఆ నియోజకవర్గంలో కంటే నా నియోజకవర్గంలో ఎక్కువగా జరగాలి అనుకొని పనులు చేశారు. కాని మనం మొదలు పెట్టిన అన్ని పనులు పూర్తి కావాలంటే చాలా పెద్ద మొత్తం డబ్బు కావాలి. దానిని మేము క్రిందటి సంవత్సరంనుండి అడుగుతున్నాము. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం మొత్తం భారతదేశంలో ఎంత ఎలాట్ చేస్తుందో, మన రాష్ట్రం కోటా ఎంత వుంటుందో ఇంకా బయటకు రాలేదు. ఈ మధ్య ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు మన ముఖ్యమంత్రి గారు ఆమెతో మా రాష్ట్రంలో ఇది బాగా జయప్రదంఅయింది, మేము చాలా వర్క్స్ టేకప్ చేశాము. అవి పూర్తి కావాలంటే ఎడిషినల్‌గా కావాలి అని చెప్పి నప్పుడు ఆమె మీరు వ్రాయండి. మేము పరిశీలిస్తాము అని చెప్పడం జరిగింది. ఈ వారం రోజులలో 20 వేల టన్నులు రిలీజ్ చేశారు. జిల్లాలకు ఎలాట్ చేశాము. ముందుగా తీసుకున్న వర్క్స్ పూర్తి కాకుండా కొత్త వర్క్స్ తీసుకుంటే అవీ, ఇవీ కూడా పూర్తి కాకుండా వుంటాయని ముందుగా తీసుకున్న వర్క్స్‌ను పూర్తి చేయాలన్నాము. కేంద్రం నుండి ఎంత ఎలాట్ అవుతుందో క్లియర్ పిక్చర్ ఇంతవరకూ మనకు తెలియదు. గత రెండు సంవత్సరాలలో ఒకసారి 15 లక్షల న్నారు, ఒకసారి 10 లక్షలు ఇస్తామన్నారు. అలా ఫిగర్స్ మారుతూ వచ్చాయి. దానివల్ల మాకు కూడా ఇబ్బంది వచ్చింది. శాసనసభ్యులు తమ తమ నియోజక వర్గాలలో పని జరగాలనే ఉద్దేశంతో తీసుకున్న పనులను పూర్తి చేయడానికి షేర్ ఎమౌంట్ 2,2 కోట్లు రిలీజ్ చేశాము. వచ్చే బడ్జెట్‌లో 2.12 కోట్లు ప్రొవైడ్ చేయడం జరిగింది. 78–79 లో మన రాష్ట్రానికి లక్షా 26 వేల టన్నులు రిలీజ్ అయింది. అందులో 61 వేల టన్నుల గోధుమలు, 65 వేల టన్నుల బియ్యము వున్నాయి, 79-80 లో లక్షా 28 వేల టన్నులు నార్మల్ ప్రోగ్రాం క్రింద రిలీజ్ అయ్యాయి. 67,900 టన్నులు సైక్లోన్ క్రింద, 72 వేల టన్నులు స్పెషల్ స్కీమ్ డ్రాట్ క్రింద రిలీజ్ అయ్యాయి. ఇంగా 25 వేల టన్నులు ఈ మధ్య రిలీజ్ అయ్యాయి. మొత్తం లెక్కకడితే 3 లక్షల 93 వేల 9 వందల టన్నులు. యుటిలైజేషన్ సర్టిఫికెట్ జిల్లాలనుండి వచ్చినవి 2 లక్షల 96 వేల 429 టన్నులకు, ఇంకా 48,600 టన్నులకు రావలసివుంది. అభ్యుదయపాఠశాలలకు 720 టన్నులు ఎలాట్ చేయబడింది. ఇక ఎఛీవ్‌మెంట్సు చూస్తే 6,841 కిలో మీటర్ల రోడ్డు ఫార్మేషన్ పూర్తి అయింది, మెటలింగ్ 5410 కిలో మీటర్స్ తీసుకుంటే 3034 కిలో మీటర్లు పూర్తి అయింది..

Sri S. Jaipal Reddy :—It is a very lengthy statement. Let him read it, but let him also supply written copies to us, because it is very difficult for us to take note of those figures.

Sri M. Baga Reddy :—Alright, I will supply.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—మంత్రిగారు ఇటునుండి చెప్పిన దానిని అపార్థం చేసుకున్నారు. మనం బాగా పని చేశాము. భానుప్రతాప్ సింగ్ గారు

చెప్పింది మేమూ చదివాము. దానిని కాదనడం లేదు. కాని అక్కడక్కడ జరుగుతున్న లోటుపాట్లను తమ దృష్టికి తీసుకువస్తూ అటువంటివి జరగకుండా చూడాలని ఈ చర్చల సందర్భంలో మేము చెబుతున్నప్పుడు అటువంటివాటిపై చర్యలు తీసుకోవాలి. మంత్రిగారు తమసమాధానంలో He must also admit the fact that there are certain irregularities at certain levels and see that they are rectified. ఉదాహరణకు నేను వింజమూరు సమితిలో బి. డి. వో మొత్తం అజా 25 వేల టన్నులు అమ్మేసి బ్యాంకులో వేశారని చెప్పాను. అటువంటివాటిపై ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎం. బాగారెడ్డి :—అటువంటివి ఏమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు తప్పక చర్యలు తీసుకుంటాము. వెంకయ్యనాయుడుగారు చెప్పినదానిపై వెంటనే చర్య తీసుకుంటాము.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—తప్పులు జరిగాయి. మిస్ యూజ్ జరిగిందని సభ్యులు చెబుతున్నారు. ఎమ్.ఎల్.ఏ.లే ఎడ్వైజరీ కమిటీ చైర్‌మన్‌లుగా వుంటున్నారు. ఏ తప్పు జరిగినా వారి వల్లనే జరగాలి. మనలను మనం రెక్టిఫై చేసుకోకుండా మంత్రిగారిని అంటే ఏమి లాభం? ఎడ్వైజరి కమిటిలో మనమే వుంటే మనలను మనమే కించపరచుకుంటే ఏమి ప్రయోజనం?

శ్రీ ఎం. ఓంకార్ :—అది మాకు సంబంధంలేదండి. ఆ పాపపుపనికి మేము బాధ్యత తీసుకోలేము. గోవర్ధనరెడ్డి గారు తీసుకోవచ్చు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—How can Mr. Omkar forget it, I am unable to understand. Omkar is the Chairman of the Panchayat Samithi. He has to look after it. That is his responsibility.

శ్రీ ఎం. ఓంకార్ :—మేము లంచాలు తీసుకోటానికి లేము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఎం.ఎల్.ఏ.లు రెక్టిఫై చేయవచ్చును కదా అని గోవర్ధనరెడ్డిగారు చెబుతున్నారు, కాని ఎమ్. ఎల్. ఏ. లకు ఆ పవర్స్ లేవు. M.L.A. is only an advisory chairman. Whatever advice we give the B.D.O. may or may not take it. There are number of instances where the B.D.Os have rejected the advice given by the Hon. Members. If the Member is ignorant of it, what can we do?

శ్రీ ఎం. బాగారెడ్డి :—అటువంటి కేసులు మా దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటాము, కొందరిపై తీసుకున్నాము. కొంతమందిని వెంటనే సస్పెండ్ చేశాము, వారింకా సస్పెన్షన్‌లోనే వున్నారు. మా దృష్టికి వచ్చినప్పుడు తప్పక చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను. పంచాయితి రాజ్ [illegible] 79-80 లో అజా 29 వేల 749 ఎంప్లాయీస్ జనరేటెడ్ 78-79 లో 2 కోట్ల 88 లక్షల 640 అయితే 79-80 లో 2 కోట్ల 29 లక్షల

చిల్లగ వుంటుంది ఈ విధంగా కార్యక్రమం నడుస్తున్నది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా అభివృద్ధి కావడానికి అవకాశం వుంది. అవసరం అనుకుంటే ఢిల్లీకి వెళ్ళి అయినా ఎక్కువ తేవటానికి తప్పక ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. మచ్చేందర్ రావు :—అధ్యక్షా, మంత్రిగారు ఒక విషయం గురించి చెప్పలేదు. ఎఫ్. సి. ఐ. అవసరమున్న క్వాలిటీ ఫుడ్ గ్రేన్స్ పంపించడం లేదు. సక్రమమైన పద్ధతిలో పంపకం లేదు. దాని గురించి చెప్పాలి. 12.10. p.m.

శ్రీ యం. బాగారెడ్డి :—మచ్చేందర్ రావు గారు చెప్పింది కొన్ని కేసుల్లో మంచి బియ్యం సప్లయి చేయండలేదు. నల్లగొండ, శ్రీకాకుళం, కర్నూలు, చిత్తూరు లాంటి చోట్ల యింకా అక్కడక్కడ కొన్ని యిబ్బందులు వస్తున్నవి. వచ్చినప్పుడు అక్కడి కలక్టర్సు యింటరెస్టు తీసుకొని పర్స్యూచేయాలి. రైట్ ఆఫ్ యాక్సెప్టెన్స్ మనకు వుంది. బియ్యం బాగాలేవు యాక్సెప్ట్ చేయము అని చెప్పడానికి అవకాశం వుంది. ఎక్స్ఛేంజ్ చేసుకోవచ్చు. ఆ లెవలులో కాకపోతే దానికొరకు ప్రత్యేకంగా వున్న ఎడిషనల్ సెక్రటరీ గారి దృష్టికి తీసుకువస్తే ఎఫ్. సి. ఐ. వారిని పిలిపించి మాట్లాడి సెటిల్ చేయడానికి అవకాశం వుంది.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, పనికి ఆహారం పథకంకు సంబంధించి ప్రభుత్వ పక్షాన్ని సమర్థించడానికి మేము వెనక్కుపోము. అందరం కలసి యీ పథకము క్రింద ఎక్కువ తీసుకురావాలి. దానితో ఏకీభవిస్తున్నాము. కాని భిన్నాభిప్రాయం ఎక్కడ వుందంటే యీ పథకము ద్వారా వచ్చే ప్రయోజనం ప్రజానీకానికి, రాష్ట్రానికి కలుగాలంటే కొన్ని బలహీనతలు వున్నవి—వాటిని సరిచేయండి అని చెబుతున్నాను. ప్రభుత్వ పక్ష సభ్యులు చెప్పారు. మనమే అడ్వయిజరీ కమిటీస్‌లో వున్నాం, సలహాలు యిస్తున్నాం అని. కాని అవి స్టాట్యూటరీ పవర్సు కానందున ఆ మాటలు ఎవరు అమలుపరుస్తారు. కాబట్టి అధ్యక్షులుగా వున్నంతమాత్రాన—అధికారం లేనందువల్ల—ఆ మాటలవల్ల లాభం క్రియేటులేదు. డ్యూరబుల్ ఎసెట్సు అయి గ్రామీణ ప్రాంతములో జీవనోపాధి కల్పించే ఆహార పథకాన్ని అటువైపు నుండి యిటువైపు నుండి ఏకగ్రీవంగా అందరు బలపరుస్తున్నారు. అది శ్రేయోదాయకం మన రాష్ట్రానికి అని. వెంటనే ఢిల్లీకి పోయి ప్రధాన మంత్రిగారితో చర్చించి—కేంద్రములో వారి మంత్రివర్గమే వుంది గాబట్టి—ఎక్కువగా తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు ఎన్నో ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్సు యిచ్చారు. కాని యింతవరకు చేయబడిన పనులలో యివ్వవలసినటువంటి ఫుడ్ రాష్ట్ర స్థాయిలో ఎంత ఉంటుంది, జిల్లావారీగా ఎంత వుంటుంది అనేది తెలుపాలి. రెండవది, యీ పథకాన్ని కొనసాగించాలా లేదా అనేది కేంద్రములో కొత్తగా వచ్చిన ప్రభుత్వాన్ని పీడిస్తున్నట్లుగా మాకు తెలుస్తున్నది.

అందుకని కొత్త ప్రభుత్వం దీనిని బలపరచడానికి ఎటువంటి వత్తిడిలు తీసుకు రాదలచుకున్నారు ?

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆమదాలవలస) :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు, కొన్ని జిల్లాల్లో డైరక్టుగా వీటు గాని రైస్ గాని సమితులకు యిస్తున్నారని. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి వచ్చేవరకు త్రూ జిల్లాపరిషత్తు, కలక్టరు అంటున్నారు. ఏమి ఖర్చు కావడం లేదు మంత్రిగారు చూశారు. ఇక్కడ కూడ డైరక్టుగా సమితులకు వారి రిక్విజిషను ప్రకారము సప్లయి చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, మెదక్ జిల్లాలో అన్ని సమితిల్లో యుటిలైజేషను సర్టిఫికెట్స్ యిచ్చాము. బాగా ముమ్మరంగా పని జరుగుతున్నది వారికి చెల్లించవలసింది ఎక్కువ డిమాండు వుంది. డిస్ట్రిక్టు కలక్టరుకు వేయి టన్నులు చొప్పున యిచ్చామన్నారు. కలెక్టరుకు యిచ్చే బదులు సమితుల నుండి యుటిలైజేషను సర్టిఫికెట్సు ఇస్తే వారికే ఇస్తే బాగుంటుంది. కలెక్టరు యివ్వడం అంటే ఆక్షను వస్తుంది. యుటిలైజేషను సర్టిఫికెటు ఇవ్వకపోయినా కలెక్టరు ఎలాట్ చేస్తాడు. మొదట ఎవరు యుటిలైజేషను సర్టిఫికేటు ఇస్తారో వారికి రిలీజు చేసే పద్ధతి వుండినది. ఇప్పుడుకూడా యుటిలైజేషను సర్టిఫికెటు ఇచ్చినవారికే యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :—కేంద్ర ప్రభుత్వం వారు యిండివిడ్యువల్ ప్రోగ్రామ్స్ కు వాడవద్దని చెప్పినా మీరు వాడారు. అటువంటివాటికి ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద ఖర్చు పెట్టిన డబ్బును రాష్ట్రప్రభుత్వం యివ్వడానికి సిద్ధంగా వుందా ?

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వరచౌదరి (చిత్తూరు) :—యుటిలైజేషను సర్టిఫికెట్సు పంచిన తరువాత త్వరత్వరగా వీట్ గాని బియ్యంగాని సప్లయి చేస్తే వర్క్స్ కంప్లీట్ చేయడానికి ఆస్కారం వుంటుంది. మొదట స్కాయి ఈజ్ ది లిమిట్ అన్నారు, అని ఎక్కువ వర్క్స్ తీసుకోవడం జరిగింది. చిత్తూరు జిల్లాలో ఎక్కువగా తీసుకున్న విషయం మినిస్టరుగారికి తెలుసు. 50, 100 టన్నులు ఇవ్వడములో బిల్స్ యివ్వడములో జాప్యం జరుగుతున్నది. తీసుకున్న వర్క్సును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎక్కువ ఎలాట్మెంటు త్వరగా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :—అధ్యక్షా, ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద స్కూల్ బిల్డింగు కట్టినా, ఏ కార్యక్రమం చేసినా 15 పర్సెంటు కంట్రిబ్యూషను కట్టాలని ముందు పెట్టబడింది. ఆ తరువాత 25 చేశారు. మెట్ట ప్రాంతాల్లో కరువుప్రాంతాల్లో కంట్రిబ్యూషను తీసివేయడానికి మంత్రిగారు ఒప్పుకోవాలని ఆ రకంగా ఆర్డర్సు యివ్వాలని కోరుతున్నాను.

Sri Ch. Parasurama Naidu :—So, far as the Advisory Committee is concerned. it is a Committee constituted with sound and good powers. I think. the latest G. O. is not within the knowledge of our friends. It has been laid down that the Advoisory Committee's advice is mandatory and binding on the B.D.O. except where it is contrary to the rules, in which case it will have to be referred to the Govern-ment. But the advice of the Advisory Committee is binding on the B.D.O. Where lies the lacuna I just submit. The disribution of food-for-work programme is done by the Collector unaided by any Advisory Committee, Therefore, a dictator distributes altogether totally ignoring the Samithis and much of which is done through the Revenue Officers and there, most of the Samithi's functioning in terms of food- for-work programme is suffering.

శ్రీ పి. సన్యాసి నాయుడు (యలమంచిలి):— అధ్యక్షా, ఈ ఫుడ్ ఫర్ వర్కు క్రింద కలక్టర్లకు ఫలానా పనికి యివ్వాలని ప్రభుత్వం ఆదేశాలు యిచ్చిందా? ఖర్చు చేసినదానికి ఆడిటు వుందా లేదా అనేది తెలియవర్చాలి.

శ్రీ యం. బాగారెడ్డి:— అధ్యక్షా, జయపాల్ రెడ్డిగారు రెండు ప్రశ్నలు అడిగినారు. వర్క్ డన్ బట్ నాట్ పేడ్ ఎంత అనేది ఒకటి. అది 49,510 నర్సు. డిస్ట్రిక్టువైజ్ ఫిగరు యిప్పుడు లేకపోయినా వాస్తవంగా మహబూబ్ నగరు జిల్లా హయ్యెస్టుగా వుంది. రెండవది, సెంట్రల్ గవర్నమెంటు నిర్ణయం గురించి నేను చెప్పాలంటే కష్టం, జయపాల్ రెడ్డి గారికి తెలుసు. ఇప్పుడు కూడ వారు రిలీజు చేశారు. 25 వేల టన్నులు రిలీజ్ చేశారు. కాబట్టి కంటిన్యూ అవుతుందని ఖచ్చితంగా అర్థం అవుతుందని మనవి చేస్తున్నాను.

రెండవ విషయం, విఠల్ రెడ్డిగారు చెప్పింది, కలక్టర్లు ఏదైతే రిలీజ్ చేస్తున్నారో అది మంచి పద్ధతి కాదని చెప్పారు. కాన్సెన్సస్ అండ్ ఒపీనియన్ యిన్ ది హౌస్ కూడ అదే విధంగా కనిపిస్తున్నది, వర్క్ డన్ బట్ నాట్ పేడ్ కొన్ని సమితులలో వుంది. కొన్ని సమితులలో లేకపోవచ్చు. కలక్టరుకు యిస్తే ఆయన ఏ సమితిలో [illegible] యిచ్చి లేని సమితులకు తక్కువ యిచ్చి కూడ ఎడ్జస్ట్ చేయడానికి వీలుంటుంది, కాబట్టి ఘియాసారికి యివ్వబడి ది. ఇది పర్మనెంటు సొల్యూషను కాదు. కలక్టరుకు యిచ్చినదానిలో తక్కువ అవుతుందనే ఒక ఒపీనియన్ కూడ వచ్చింది.

కొన్నిచోట్ల సమితులకు ఇచ్చిన దానిలో తక్కువ అయింది, కలెక్టర్లకు ఇచ్చిన దానిలో ఎక్కువ అయింది. ఇందులో శ్రద్ధ తీసుకొని పనిచేసిన దానిమీద ఆధారపడి ఉంది. ఇప్పుడు [illegible]రవ సభ్యులు ఏప డిపార్టుమెంట్సుకు ఇవ్వాలో చెప్పారు. ఇది ముఖ్యంగా రూరల్ ఏరియాలలో-మునిసిపల్ ఏరియాలో ఇవ్వ డానికి అవకాశం లేదు. రూరల్ ఏరియాలలో కమ్యూనిటీ ఎసెట్ క్రియేట్ చేయడానికి ఇవ్వాలి. అది అగ్రికల్చర్ సెక్టారులో కావచ్చు, ఇర్రిగేషనులో 12-20 p. m.

కావచ్చు, ఇంటర్నల్ డ్రెయినేజికి కావచ్చు, ఎప్రోచ్ రోడ్డుకు కావచ్చు, ఇంటర్నల్ రోడ్లుకు కావచ్చు, స్కూలు బిల్డింగ్సుకు కావచ్చు. ఇటువంటి కార్యక్రమాలన్నీ మన శాసనసభ్యులు తీసుకొంటున్నారు. వీలైనంతవరకు ఈ కార్యక్రమాలను కాంట్రాక్టర్సుకు అప్పగించకుండా గ్రామ పంచాయతీలచేత కాని బి.డి.ఓస్ చేత కాని చేయించాలనే ఉద్దేశం వారికి ఉంది. కొన్ని రాష్ట్రాలలో ఎమ్ బి. రికార్డు కాని చెక్ మెజర్మెంటు కాని లేకుండా మస్టర్ రోల్సు పైన ఇస్తున్నారు మన రాష్ట్రంలో ఇవన్నీ పాలో అవుతున్నాము. ఈ అడ్వయిజరీ కమిటీ విషయం వేరే సబ్జక్టు. ఆ విషయం వచ్చినప్పుడు నేను మనవి చేస్తాను శాసనసభ్యులు ఎవరైనా కాని మిస్ ఎప్రోప్రియేషను గురించి కాని మిస్ యుటిలైజేషను గురించి కాని మా దృష్టికి తీసుకొని వస్తే వెంటనే దానిపైన తప్పకుండా కఠినమైన చర్య తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

NON OFFICIAL BUSINESS

Chairman :—The Non-Official Bill given notice of by Sri Bhattam Sriramamurthy is postponed.

Now, we will take up the Non-Official Resolution given notice of by Mr. Omkar for further discussion. There is an amendment by Mr. Poola Subbaiah and Mr. Ch. Vittal Reddy to the Non-Official Resolution already moved by Mr. Omkar.

NON-OFFICIAL RESOLUTION

re : Steps to Improve the Living Conditions of the Agricultural Labourers.

Sri Poola Subbaiah :—Sir, I beg to move :

"After the words 'Agricultural Labourers' in the first paragraph of the Resolution insert the words 'and marginal farmers'.

Chairman :—Amendment moved.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, ఈ వేళ మనం వ్యవసాయ కార్మికుల గురించి, గ్రామాలలో నివశిస్తున్న ప్రజానీకం గురించి నాన్ అఫీషియల్ రిజల్యూషన్ తీసుకున్నాము. మనకు స్వరాజ్యం వచ్చి 30 సంవత్సరాల పైన అయినా ఈ నాటికి ఇళ్లు లేక ఇళ్ళ స్థలాలు లేక బాధ పడుతున్నారు ఎంతోమంది ఉన్నారు. వీరు ఎప్పటికప్పుడు ఇళ్లు కట్టిస్తామని అంటున్నారు. ఎల్ ఐ.సి వారు లోను ఇచ్చారు. వారు ఇచ్చినంతసేపు ఇళ్లు కట్టించారు వారు లోను ఇవ్వడం బంద్ చేసిన తరువాత ఇళ్ళు కట్టించడం బంద్ చేసారు. అదేవిధంగా హడ్కోవారు ఇస్తామని అన్నారు. హడ్కోవారి ప్రోగ్రాం ప్రకారం ఇళ్లు కట్టించమని అంటే మన వ్యవసాయ కూలీలు కాని మార్జినల్ ఫార్మర్స్ కాని వాటిని తీసుకొనుటకు సిద్ధంగాలేకపోతే వారికి ఈ వేళ ఇళ్లు కట్టించే పరిస్థితిలేదు. కేవలం ఇతరుల పైన ఆధారపడినటువంటి కార్యక్రమాలు తప్ప ఈ రాష్ట్రప్రభుత్వం ఎటువంటి

కార్యక్రమాలు తీసుకోకపోవడంపట్ల చాలా విచారకరంగా ఉంది. ఈ తీర్మానాన్ని తు. చ. తప్పకుండా ప్రభుత్వం ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను. మాకు వీకర్ సెక్షన్సు ఓట్లు వచ్చాయి. మేము వీకర్ సెక్షన్సు కోసమే ఉన్నాము అంటారు. కాని మీరు భూస్వాములకోసం ఉన్నారు. భూసంస్కరణల చట్టాలు తెస్తారు. వాటిని చివర పెడతారు. దానికి వెనకవైపున బోర్డులు కొట్టి హైకోర్టుకు వెళ్ళి కేసులు పెట్టించేదివారే. ఈ విధంగా ఎన్నిచట్టాలు తీసుకొని వచ్చినా భూమిని సేకరించిందిలేదని, పంపిణీ జరగలేదనే విషయం నగ్నసత్యం. ఈ భూమి చట్టాల వల్ల ఎవరు లాభపడ్డారంటే కేవలం ట్రిబునల్సులో ఉన్నటువంటివారు సిబ్బంది, అడ్వకేట్సు, ఈ భూములు ఎవరికీదొరక లేదనీ మనవిచేస్తున్నాను. చట్టంమాత్రం పెద్దగా ఉంటుంది, వచ్చేది మాత్రం శూన్యం కొండంత రాగం తీసి ఇంకేదో చేసినట్లు ఉంది. ఈ చట్టాలలో ఒక విధమైనటువంటి రాడికల్ ఛాంజెస్ తీసుకొని రావాలి. ఇది రాడికల్ పార్టీ అంటున్నారు, మాకు ఇమేజి బాగుందని కాంగ్రెస్-ఐ వారు అంటున్నారు. కాని శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు తీసుకొని వచ్చినటువంటి చట్టం లాంటి చట్టం ఈ ప్రభుత్వం ఎందుకు చేయలేక పోయిందని అడుగుతున్నాను ఆయన మనసులో ఒకటి ఉన్నది 38 ఇ టెనన్సీ యాక్టు. కేవలం రికార్డు ఆఫ్ రైట్సు అన్నీ తీసిన తరువాత ఆ యాక్టు తీసుకొని వచ్చారు. కాని మనం యాక్టు తెచ్చే ముందు మనం ఏమి పొందుపరుస్తున్నామో ఆ విషయాలన్నీ బైటకు తెలుస్తాయి. ఈలోపల భూస్వాములు సర్దుకుంటారు. బినామీ ట్రాన్స్‌ఫర్సు చేసి భూ సంస్కరణల చట్టాలకు నానా రకాల తూట్లు పొడుస్తున్నారు. ఈనాడు భూస్వాముల చేతులలో భూములు ఉన్నాయి, పేర్లు మాత్రం మనవి. అనుభవించేది వారు అన్నట్లు ఉంది. ప్రతి గ్రామంలో ఎన్ని అప్లికేషనులు వచ్చినా వాటిని విచారించే పరిస్థితి లేదు. ఆ విధంగా మన భూసంస్కరణల చట్టం నీరు కారిపోయిందని మనవిచేస్తున్నాము.

ఈనాడు ఎన్ని హౌసు సైట్సు యిచ్చినా తక్కువే అవుతున్నాయి. మీదగ్గర డబ్బు లేదు. జూలైలో మీరు ప్రారంభించారు. మా దగ్గర డబ్బు లేదు. మీరు అడ్వాన్సు పొసెషను తీసుకోవద్దని అధికారులకు ఆర్డర్సు ఇచ్చారు. అయితే శ్రీ కోనేరు రంగారావుగారు మంత్రి పదవి స్వీకరించిన తరువాతవారు స్వయంగా ఆర్డర్సు ఇచ్చారు. డబ్బు ఉన్నా లేకపోయినా అడ్వాన్సు పొసెషను తీసుకోండని ఫిబ్రవరిలో ఆర్డర్సు ఇచ్చారు. ఆ ఆర్డర్సు వారికి ముట్టాయి. అంటే జూలై 7వ తేదికి ఫిబ్రవరికి ఎంత టైము ఉందో చూడండి. దాదాపు 8 మాసాలవరకు ఈ లాండు ఎక్విజిషను ప్రొసీడింగ్సు కాని ఈ లాండు ఎక్విజిషను కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం స్తంభింపజేస్తుందని మనవిచేస్తున్నాను. వారు ఎన్నో స్టేలు వెకేట్ చేసారని మాకు ఇటీవలే తెలిసింది. పెద్దపెద్ద భూస్వాములు వస్తే మంత్రులు స్టేలు ఇస్తే కోనేరు రంగారావుగారు వచ్చిన తరువాత స్టేలు వెకేట్ చేసారట. చాలా సంతోషం. మీరు వారి ఓట్లతో పెట్టారు. కనీసం వారిని అయినా

సంతృప్తి పరచండి. ఈ భూమి పంపిణీ విధానం ఎప్పటికప్పుడు బర్నింగ్ ప్రాబ్లెం అవుతున్నది. ప్రతిసారి ఈ భూసంస్కరణల చట్టం గురించి కాని డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ హౌస్ సైట్స్ గురించి కాని ఈ అసెంబ్లీలో గలాటా జరుగుతున్నది. కాబట్టి మీరు విలేజి వైజు లిస్టు తయారు చేయండి. హౌసు సైట్స్ లేని వారు లిస్టు తయారు చేసి, ఒక ప్లాను తయారుచేసి వారికి ఇచ్చే ఏర్పాటు చేయాలి. కష్టతో నిమిత్తం లేకుండా ఇన్‌కం బేసిస్‌లో ఇవ్వండి. ఆ విధంగా చేయకుండా ఎప్పటి కప్పుడు 4 గ్రామాలకు ఇవ్వడం తరువాత మానివేయడం జరుగుతున్నది. ఇప్పుడు 400 రూపాయలతో ఇళ్లు కట్టే కార్యక్రమం తీసుకున్నారు. మేము మహబూబ్ నగర్ పోయినప్పుడు అక్కడ కట్టిన ఇళ్ళు చూసాము. అవి పశువులకు కూడా పనికి రావు. అందులో మనషులు నిలబడడానికి కూడా లేదు, కూర్చోవాలి వాటికి దర్వాజాలు లేవు వానవస్తే పడిపోయే గోడలు, గాలివస్తే పడిపోయే కప్పులు ఉన్నాయి. ఈ విధంగా కార్యక్రమం తీసుకోవడం బాగుండలేదు, కాబట్టి ఆ 400 రూపాయలను ఇంకా పెంచాలని మనవిచేస్తున్నాను, ఎల్.ఐ.సి తరపున కట్టిన ఇళ్లలో 55% ఉండడం లేదు. ఆ ఇళ్ల సందర్భంలో వేసిన హౌసు కమిటి రిపోర్టులో స్పష్టంగా ఉంది. మీరు ఊరి బైట ఎందుకు కడుతున్నారు? మీరు ఇచ్చే హౌసు సైట్స్ గ్రామం ప్రక్కన ఇవ్వండి. సమాజంలో వారు కలిసేట్లు ఇవ్వండి. గ్రామానికి 2,8 కిలో మీటర్లలో ఇచ్చి దానికి హరిజన కాలనీ అని పేరు పెట్టారు. ఇదవరకు ఉన్నటువంటి మాలపల్లికి బదులు హరిజన కాలనీ అని ఇంగ్లీషులో ముద్దు పేరు పెట్టి ఈ విధంగా చేయవద్దని మనవిచేస్తూ శ్రీ ఓంకార్ గారు పెట్టిన ఈ అనధికార తీర్మానాన్ని ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను.

12-30 p.m. శ్రీమతి మల్లు స్వరాజ్యం :— అధ్యక్షా, ఈ ప్రభుత్వం పేదలను బాగుచేయడానికి ఉన్నదని చెబుతున్నారు. నిజంగా ఈ ప్రభుత్వం ఆ ఉద్దేశ్యంతో వుంటే ఈ తీర్మానాన్ని అధికార పక్షం, అనధికారపక్షం అని కాకుండా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించి దీనిని అమలు చేయడానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ పేదలను బాగుచేయడానికి మేము ఇక్కడ ఉన్నామనే మాటలు చెప్పడం కాకుండా కొన్ని అయినా మనం ఆచరణలో చేయవలసి ఉంది. వారు ఆర్థికంగా బాగుపడడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి, వ్యవసాయం మీద ఆధార పడినటువంటి వ్యవసాయ కూలీలు తమ తల ఎవరికి తాకట్టు పెట్టకుండా, శ్రమను దానం చేయకుండా, శ్రమను ఊరికే పోగొట్టుకొని కూలికి పోయి వచ్చే తక్కువ కూలితో అర్ధాకలితో చావకుండా ఉండాలనిఅంటే వారికి కొంచెముభూవసతి కలుగ చేయడం అవసరం. ఈ భూవసతి ఎక్కడినుంచో తెచ్చి పెట్టవలసిన అవసరంలేదు. పెట్టి పుట్టలేదు ఆ భూస్వాములు. ఏనాటినుంచో భూములు ఆక్రమించి బానిసలుగా వారందరిని తమ చేతిలో చిక్కపెట్టుకొని పనులు చేయించుకుంటున్నారు ఆదుస్థితిని మనం ఎన్ని ఉపదేశాలు ఇచ్చినా, ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఎన్ని పార్టీలుపోయి అక్కడ ఏమి తల బ్రద్దలు కొట్టుకున్నా కూడా మారడంలేదు. మారకపోవడం

అంటే ఎకనామిక్‌గా వ్యవసాయ కూలీలు తమ స్వంత శక్తి మీద ఆధారపడడానికి ఏ ఆధారము లేక పోవడమే కారణం. ముఖ్యంగా ఈ భూ సంస్కరణ చట్టాన్ని సక్రమంగా కనుక అమలు చేసి వాళ్ళకు ఈ భూమిని ఆధారము కలుగుచేసి ఉన్నట్లయితే, భూమిని కొద్దో గొప్పో పంచినట్టయితే తప్పకుండా వారంతట వారు స్వంతంగా నిలబడగలుగుతారు. ఈ నాడు చట్టము ఉంది. వ్యవసాయ కూలీల కనీస వేతనం. ఆ కనీస వేతన చట్టము కూడా ఏ ప్రాంతంలో అమలు జరగడం లేదు సాగరు ఏరియాలలో ఎక్కడో సీజనులో తప్ప అమలు జరగడం లేదు ఈ విషయం నిన్న కార్మిక మంత్రిగారు ఒప్పుకున్నారు కూడాను దీనిని అమలు చేయడం కోసం ఏదో కన్విన్సు చేసి అమలు చేయిస్తాము అని చెబుతున్నారు. కన్విన్సు చేసి అమలు చేయిస్తే అయ్యేది కాదు ఏన్నో విషయాలు చట్టాలలో ఉన్నటువంటి విషయాలు పేదలకు వ్యతిరేకమైనా సరే పోలీసు యంత్రాంగాని ఉపయోగించి అమలు చేస్తున్నాము, భూస్వాములకు అనుకూలమైన చట్టాలు ఉన్నప్పుడు. కాని వ్యవసాయ కూలీల కోసం చేసినటువంటి చట్టాన్ని అమలు చేయడంకోసం ఈ ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేస్తున్నది అంటే ఆ ప్రయత్నం గుండుసున్న అనిమాత్రం చెప్పవలసివస్తుంది. ఏ గ్రామంలో కూడా ఈ నాడు ప్రభుత్వం అనేది మన కోసం ఉన్నదని మనకోసం చట్టము చేయబడిందని ఆ చట్టాన్ని ఇంప్లిమెంటు చేయడం కోసం అక్కడ ఉన్న భూస్వాముల మీద ఒత్తిడి తీసుకువస్తుంది అని ఆశ ఎవరికి లేదు వ్యవసాయ కూలీలకు, అధికావాలి అంటే కార్మిక మినిష్టరు తాను ప్రత్యేకమైన యంత్రాంగాన్ని పెట్టి కనీస వేతనచట్టాన్ని అన్ని సమయాలలో కూడా ఉపయోగింప చేయాలి. నిన్న కార్మిక మంత్రిగారు చెబుతూ చెబుతూ సీజనులో ఇది మాత్రం ఉన్నది. ఎక్కువ కూడా అమలు అవుతుంది అని చెబుతున్నారు. ఏదో సీజనులో అమలు అయినదానిని దేముడు యిచ్చిన వానను ఒప్పుకుంటే కాదు. మనం చేయవలసిన, చేసిన చట్టాన్ని వ్యవసాయ కూలీలకు వాళ్ళకు బాగుపడే విధంగా అమలుచేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది అందుకు ప్రభుత్వం యంత్రాంగాన్ని పెట్టి కనీస వేతనాన్ని యింప్లిమెంటు చేయడంకోసం ప్రత్యేకంగా శ్రద్ధతీసుకొని ప్రభుత్వం పూనుకోవలసి ఉన్నది. అలాగే సీలింగులో కమ్ముకున్నటువంటి భూములు ఇంకా చాలా వందలవేల ఎకరాలు ఉన్నాయి. ప్రభుత్వం తీసుకున్నది చాలా కొద్దిగా. ఆ కొద్దిలో కూడా ఇంప్లిమెంటు చేయలేదు అనే విషయాన్ని వారు ఒప్పుకుంటున్నారు అది చాలా ఉంది ఇప్పటికి నా ఏరియాలో బండరామపురంలో గొట్టిపర్తిలో, జలాపురంలో ఇక్కడ జొన్నారెడ్డి అని పెద్ద భూస్వామి ఉన్నాడు. ఆతడు కొన్ని వేల ఎకరాల భూస్వామి, ఆ భూస్వామియొక్క భూమిని, సీలింగుకి మించినటువంటి భూములన్నిటిని కూడా తప్పక ఆక్రమించుకోవాలని ప్రజలు ఏ నాటినుంచో ఆందోళన చేస్తున్నారు. వీళ్ళు ఎన్ని మాటలు చెప్పినప్పటికి కూడా ఒక్క సెంటు భూమిని కూడా ఆతని నుంచి తీయలేదు. ఈ రోజున రికార్డులలో కనుక ఆయన సర్దుకున్న భూమి అతనిది కనుక చూస్తే, జొన్నారెడ్డి భూస్వామి సర్దుకున్న పద్ధతి చూస్తే 25 ఎకరాలు మాత్రమే జొన్నారెడ్డి శ్యామసుందర్ రెడ్డికి

ఇంకొక 25 ఎకరాలు మాత్రమే జానా రెడ్డి సుధీర రెడ్డికి వీరిద్దరు అన్నదమ్ములకు ఉన్నట్టువాడు వ్రాసుకొని వున్నారు. తతిమ్మావి అన్ని బినామి పట్టాలు చేసుకొని అమ్ముకొని, ఒకసారి కాదు 7 సార్లు అమ్ముకున్నారు ఒక్కొక్క ఎకరాన్ని అది చూపించమన్న వివరాలతోటి లెక్కలతోటి మీకు చూపించగలము. కొన్ని వందల ఎకరాలను ఒకసారి అమ్మి రైతులకు, మళ్ళీ డబ్బులు సరిపోలేదని మళ్ళీ వచ్చి అమ్మి ఏడు సార్లు అమ్ముకున్నారు. ఆ డబ్బులు కట్టకపోతే ఎప్పటికప్పుడు వారి దొడ్లమీద పడి గొడ్లను కట్టుకపోవడం జరిపి వారిపైరునష్టం చేయడం ఇలాంటివి చేసి బలవంతంగా గోళ్ళు ఊడగొట్టి డబ్బులు వసూలు చేసుకున్నారు. కొన్ని లక్షలు అయినా ఈ నాటికి వాళ్ళకు పట్టాలు గాని మరొకటి గాని ఆధారము లేకుండా రైతులనుమిగిల్చారు, కనుక చట్టరీత్యా ఎవరైతే ఆ భూములు కొనుక్కొని ఉన్నారో వారికి కనీసం పట్టా దొరికేటట్లు చేయాలి. సీలింగులో ఈ మధ్య నెలనిదిలో కర్వేపల్లి అనే ఆయన వేరే 25 ఎకరాలు చేసి ఉంటే చివరకు ఆయన కోర్టుకి పోయాడు బినామి పట్టాలిస్తే అనుకూలంగా ఉన్నప్పుడు బినామి పట్టా చేశాడు దానిని ఇంప్లిమెంటు చేసుకోవటం అతను కోర్టుకి పోతే, అతనిని కొట్టి అతని ఇంటిమీద దాడి చేసి చివరకు ఇల్ ట్రీట్ చేసి పారేశాడు. ఇంకా భూస్వాములు ఈ రోజులు కూడా సీలింగ్సు భూములు పెట్టుకొని కూడా దౌర్జన్యాలు కొనసాగించుకుంటూ ఉన్నారు. ఆయన బినామి పేరుతో ఉన్న భూమిని గురించి కేవలం అధికారుల దగ్గరికి చివరికి మినిష్టరుగారికి వచ్చి రెండు సంవత్సరాలనుంచి పరిష్కారం కాలేదు పోనీ సీలింగు భూమిని అట్లా పెట్టండి చివరకు రెండు ఎకరాలు మంచి మాగాణి అతని కబ్జాలో ఉంటే దానికైనా నోటీసు ఇచ్చి దానిని బయటకు తీసి పేదలకు పంచమంటే ఇప్పటికి అధికార వర్గం పూనుకొనలేదు. అలాంటి సంఘటనలు కావాలి అంటే నేను కోకొల్లలుగా ఉదాహరణలు ఇవ్వగలను. కాని జరిగే అశఏమిటి? ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటి? ఈ రోజున మనం ఈ తీర్మానాన్ని కూడా బలపరచలేని పరిస్థితిలో ఉన్నాము అంటే ప్రభుత్వం దీనిని ఇంప్లిమెంటు చేయడానికి ఉద్దేశించబడలేదు అని అనుకోవలసి వస్తుంది. అలాగే వ్యవసాయకూలీలకు ఒక పక్కన భూమిని పంపకం చేస్తూ మరొక ప్రక్కన వారికి ఉండడానికి నివాసం కల్పించాలి. నిజంగా ఈ గుడిసెల పద్ధతి చూస్తే ఎవరికి అయినా చెప్పుకోడానికి కూడా వీలు లేకుండా ఉండే పరిస్థితి ఉంది. పిట్టలదొర అని మా దగ్గర వేషము వేస్తాడు. అతను చెప్పినట్లు గాలికి గల గల వానకు జల జల అనే పరిస్థితిలో ఆ గుడిశలు ఉన్నాయి. ఇది ప్రభుత్వానికి ప్రిస్టేజి తీసుకువచ్చే పద్ధతి కాదు. ప్రభుత్వానికి బదనాము తీసుకువచ్చేటటువంటి సమస్య ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే సమస్య కాబట్టి వ్యవసాయకూలీలకు కనుక మీరు ఈ గుడిశలను ఇంప్లిమెంటు చేస్తే మనం ఈ వ్యవసాయకూలీలను అవమానపరుస్తున్నవారము అవుతాము. అందుకని కనీసం వెయ్యి రూపాయలు అయినా సరే ఇచ్చేదానికి ప్రభుత్వము సిద్ధముగా ఉండాలి. హౌడ్కో స్కీము అని ఒకటి పెట్టాము. ఇల్లు గారంటీ అని

చెబుతున్నారు. ఆ స్కీము మా ఏరియాలో ఇంతవరకు ఒక్క ఊరుని కూడా తీసుకున్న పాపాన పోలేదు. అది కేవలం మనం చెప్పుకోడానికి అంతే సరిపోదు. ప్రభుత్వంగా గాని మనంగాని చేసే పనులు కనీసం ఒక వెయ్యి రూపాయలు అని అయినా వాళ్ళకు ఇచ్చి సరిఅయిన ఇల్లు కట్టించేందుకు సిద్ధముగా ఉండాలి. అంతే గాక కరువుకి అనేకసార్లు గురిఅవుతున్నటువంటి ప్రాంతాలు ఉన్నాయి. ఆ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు తల్లి పిల్ల 11 రోజులు బాలింత కూడా పిల్లను చంకన పెట్టుకొని వలస పోవలసిన దురవస్థ ఉన్నది. ఆ వలస వెళ్ళిన తరువాత అక్కడ కూడా పనులు దొరకక వారు కలరా వంటి జబ్బులకు గురి అయి చావు బ్రతుకుల మధ్యన వారు కూటికోసం పోరాడేటటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది. అందుకనే బెంగాల్ గవర్నమెంటు వారలు చేసినట్టు పని లేని రోజులలో పని దొరకని సమయంలో తప్పకుండా ఈ ప్రభుత్వము వాళ్ళకు బాధ్యత వహించి ఒక కుటుంబానికి కావలసినటువంటి బియ్యాన్ని కనీస డబ్బుని ఇచ్చేటటువంటి బెంగాలు గవర్నమెంటు స్కీము లాంటి స్కీమును ఇక్కడ మనం ఇంప్లిమెంటు చేయడము చాల అవసరం. ఫుడ్ ఫర్ వర్కు స్కీమును దీనికి ఇంప్లిమెంటు చేయడం చాల మంచిది. అది చేసినట్లయితే వ్యవసాయ కూలీలకు వారికి పని లేని రోజులలో గంజి త్రాగడానికి పనికివచ్చే వాళ్లు కాస్త స్వతంత్రంగా నిలబడి ఏ అవస్థలు పడకుండా ఎకనామిక్‌గా బాగు పడడానికి వీలు ఉంటుంది. అందుకని ప్రభుత్వం వెంటనే తప్పక వ్యవసాయ కూలీలకు పేద వర్గాలను బాగు చేయాలనే ఉద్దేశము వారికి ఉన్నట్లయితే ఈ తీర్మానాన్ని బలపరచడమే కాక వాళ్ళకు ఈ స్కీమును కూడా పెట్టి పని లేని రోజులలో జీవన భృతిని కూడా ఇచ్చే ఏర్పాటు చేయమని తమరి ద్వారా నేను మనవి చేస్తున్నాను. పనిపిల్లలకు పాలు, పౌష్టిక ఆహారం అని ఏదో పథకం పెట్టి సమితుల ద్వారా ఏ ఒక్క ఊరిలో కూడా సప్లయి చేయడం లేదు. కనుక ప్రభుత్వమే తానుగా పూనుకొని పిల్లల కేంద్రాన్ని పెట్టించి పాలు ఒక పూట ఉదయం పూట గాని మధ్యాహ్నం పూటగాని వారికి కనీసం పావుసేరు సప్లయి చేసేటటువంటి కేంద్రాలను పెట్టి పసి పిల్లలకు పేద వర్గాల, వ్యవసాయ కూలీల పిల్లలకు పాలు త్రాగించేందుకు అటువంటి ఏర్పాటు చేయాలని కూడా నేను ఆ తీర్మానంలో కూడా దానిని ప్రవేశ పెట్టి దానిని ప్రభుత్వం ఇంప్లిమెంటు చేయాలని కూడా తమరిద్వారా నేను కోరుతున్నాను. అంతేగాక స్త్రీలకు కర్నాటక గవర్నమెంటు మహారాష్ట్ర గవర్నమెంటు అమలు పెట్టినట్లు వ్యవసాయ కూలీ స్త్రీలకు గర్భవతులుగా ఉన్నప్పుడు, కార్మిక స్త్రీలకు, ఫ్యాక్టరీల్లో పని చేస్తున్న వారు ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేస్తున్న వారికి గర్భిణీ శెలవలు వాళ్ళకు కావలసినటువంటి స్టైయిఫెండు ఉంటుంది. కాని వారు ఎవరిని అడగాలో కూడదేపని అడగాలో ఆకాశాన్ని అడగాలో తెలియకుండా ఉన్నది. వారు వ్యవసాయకూలీ చేస్తారు. తప్పకుండా గరిశలు నింపుతారు. ధాన్యం నింపుతారు. ఆ స్త్రీలు పోయి పని చేయని నాడు ఆ పంట వుండదు. ఆ స్త్రీలు పనిచేయని నాడు గ్రామాలు స్థంభించిపోతాయి. గ్రామ జీవితమే కొనసాగదు. ఆ స్త్రీలు నాలుగు గంటలకు లేచి తమ ఇంటిపనులు సర్దుకోవడమే కాక రోజుకి 12 గంటలు

12-40 p.m. పొలాలలో శ్రమపడుతున్నారు. ఆ శ్రమకి వీలైనటువంటి సరిఅయిన సమాన వేతనం పురుషులతోపాటు సమాన వేతన చట్టాలు ఉన్నప్పటికి ఇంప్లిమెంటు చేయబడడంలేదు. దీని విషయంలో ప్రత్యేకంగా స్త్రీలమీద శ్రద్ధ ఉంచి యీ సమాన వేతన చట్టాన్ని కూడా ఇంప్లిమెంటు చేయడానికి ప్రభుత్వం పూనుకోవలసి ఉన్నది. పూనుకోవాలి. ఈ స్త్రీలు కనీసం గర్భిణీ స్త్రీలుగా ఉన్నప్పుడు వారు ఎవరిని అడగాలి? ఎవరిఇళ్ళలో ధాన్యం పోస్తారో వారిని అడిగితే ఇస్తారా? ఇవ్వరు. దానికి చట్టము చేయాలని నేను కోరుకున్నాను. కనీసం ఈ ప్రభుత్వం ఎక్కువ ఇవ్వలేని ప్రభుత్వం కనుక ఏదో పేదరికంగా ఎక్కడా డబ్బులేదని అక్కడక్కడ పంచభక్ష్య పంహారం చేస్తున్నారు కనుక ఎవరికి పెట్టాలో వారిని పెట్టి వారిని బాగు చేసే పద్ధతిలో వీరు బడ్జెటును తీసుక రావడంలేదు కనుక ఈ రోజున కనీసం వారి కోసం, డబ్బు అంటే 200 రూపాయలు చాలవు, అయినప్పటికీ ఒక్కొక్క గర్భిణీ స్త్రీకి 200 రూపాయలు ఇచ్చి ఆమెకు స్టైయిఫెండు ఇచ్చి 10, 11 రోజులు బాలింతగా ఉన్న టైములో ఆమె ఇంటిలో తిండి తినడానికి అవకాశం ఏర్పాటు చేయాలని ఆ రకంగా ఆమె కనీసం ఆరోగ్యకరం అయిన బిడ్డలను కనడానికి తోడ్పడాలని నేను ప్రభుత్వాన్ని కోరుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను ఇక్కడ పార్టీ విభేదాలు లేకుండా ఈ తీర్మానాన్ని బలపరచమని కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని కనుక బలపరచి పాస్ చేయకపోతే నిజంగా ఇందిరా కాంగ్రెసు అధికార పార్టీ మెజారిటీ ఉన్న ఈ హౌసులో పాస్ కాకపోతే మీరు చెప్పు తున్నటువంటి మాటలు ఉట్టివి హుళక్కిఅని హృదయపూర్వకంగా నేను నమ్మడమేకాదు ప్రజలు తప్పకుండా గమనిస్తారు ప్రజలు మీ మీద ఉన్న భ్రమలను పోగొట్టుకుంటారు. ఇందిరా ప్రభుత్వం కనుక దీనిని పాసు చేయకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదలకోసం ఉద్దేశించింది కాదని ప్రజలు అనుకోవలసి వస్తుంది. సమాజంలో సగంగా ఉన్న స్త్రీలకు కనీస సౌకర్యాలు కలుగజేయడానికి పూనుకునేందుకు గానీ ఈ హౌసు యొక్క గౌర వాన్ని కాపాడేందుకోసం గానీ ఈ తీర్మానాన్ని పాసు చేయవలసిందిగా కోరు తున్నాను.

శ్రీ జి. ధనసూర్యావతి :—అధ్యక్షా, శ్రీ ఓంకార్ గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ నేను కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను. ఇళ్ళు కట్టించే విషయంలో 400 రూపాయలు ఇస్తున్నారు. అవి తుఫాను, గాలివానవస్తే కొట్టుకుపోవడానికి ఆస్కారం ఉంది. అవి అలా కొట్టుకుపోకుండా ఉండడానికి, అవి ఆ పేదలకు ఉపయోగపడేలా ఉండడానికి కనీసం వెయ్యి రూపాయలైనా ఇచ్చి ఆ ఇళ్లను కట్టించి, ఈ స్కీమును గట్టిగా అమలు చేయాలని కోరుతున్నాను. పేద వర్గాలకు, బలహీనవర్గాలకు, హరిజనులకు, గిరిజనులకు భూ సంస్కరణలు చేస్తున్నామని చెప్పారు. కానీ చేయడంలేదు. వారు ఏదో కూలీ మీద ఆధార పడి జీవిస్తున్నారు. వ్యవసాయ కూలీలు రోజంతా కష్టంచేసి అయిదో, పదో తెచ్చుకొని తమ జీవితావసరాలకు ఉపయోగించుకుంటున్నారు. జబ్బు వచ్చి

రెండు రోజులు పనికి వెళ్ళకపోతే పస్తులు పడుకోవలసి వస్తున్నది. మళ్ళీ పని దొరకక నానా అవస్థలు పడుతున్నారు. వారికి తప్పనిసరిగా పనిలేని రోజుల్లో ఒక రూపాయి, ఒక కిలో బియ్యం పశ్చిమ బెంగాల్‌లో చేసినట్లుగా ఇవ్వాలని కోరుతున్నాను. బెంగాల్ ప్రభుత్వం ఒక స్కీము ఆరకంగా తయారు చేసింది. మన ప్రభుత్వం కూడా ఆవిధంగా చేసినట్లయితే మన ప్రభుత్వానికి కూడా గౌరవం ఉంటుంది. వ్యవసాయ కూలీలు ఎవరైతే ఈ ప్రభుత్వాన్ని బలపరిచి గద్దె ఎక్కించారో, వారికి ఈ స్కీము అమలుచేయాలని కోరుతున్నాను. పల్లెల్లో హరిజనులు నివశించే ప్రాంతాల్లో మంచినీటికి బోరింగులు లేవు. ఒక రైతు దగ్గరో, ఒక భూస్వామి దగ్గరో వెట్టిచాకిరీ చేసి, పది గంటలకు విడిచిపెట్టినప్పుడు, వారు ఇంటికి రావాలంటే కొన్ని కొన్ని గ్రామాలలో రోడ్లు సరిగ్గాలేవు. వారికి ఎక్కడో దూరంగా గుడిసెలు వేశారు. బావులు లేవు. బోరింగు పంపులలో నీళ్లురావు. కొట్టి కొట్టి నీళ్ళు రాక నానా బాధలు పడుతున్నారు. పేద వర్గాల వారి శ్రేయస్సు కొరకు ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :—అధ్యక్షా, ఓంకార్ గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానం చాలా మంచిదే. గ్రామీణ ప్రజలయొక్క అవసరాలను బట్టి, వారి ఇబ్బందులను బట్టి దీనిని ప్రవేశపెట్టడం జరిగిందని అనుకుంటున్నాను. కానీ ఈ అవసరాలను ప్రభుత్వం ఇదివరకే గమనించి దీనికి సంబంధించిన కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నది అనడంలో సందేహం లేదు. గ్రామాలలో భూముల పంపకం గురించిగాని ఇతర కార్యక్రమాల గురించిగాని ఇప్పటివరకు ల్యాండు ఎసెస్‌మెంట్ ఏర్పాటుచేయడం, దానిద్వారా భూముల పంపకం ఏవిధంగా జరుగుతున్నది తనిఖీచేస్తూ, భూమిలేని పేదలకు ఇది అందేట్లు చూడాలని చెప్పడం జరుగుతున్నది. నాన్ అఫిషియల్ మెంబర్సును వేసి సూపర్‌విజన్ చేయడం జరుగుతున్నది. దాని అమలులో ఏమన్నా లోపాలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి, అది పకడ్బందీగా అమలుచేసి, భూములులేని పేదలకు అందించవలసిన బాధ్యత అందరిమీద ఉన్నదని మనవిచేస్తున్నాను. ల్యాండు సీలింగ్ కేసెస్ చాలాకాలంను చీ పెండింగులో ఉండడం జరుగుతున్నది. అందువల్ల భూముల పంపకం ఆలస్యం అవుతున్నది. ల్యాండు సీలింగ్ కేసెస్ తొందరగా పరిష్కారంచేసి, వాటినికూడా పంపకానికి అనువుగా చేయాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత భూవారోత్సవాలు, పట్టోత్సవాలు చేసి ప్రభుత్వ భూములను పంపకం చేయడం జరిగింది. కానీ ఆ కార్యక్రమం అంతటితో ఆపుచేయక, ముందుకు తీసుకుపోయి, ఇంకా అమలుపరచవలసిన బాధ్యత ఉందని, తప్పకుండా అమలుచేయాలని మనవిచేస్తున్నాను. ఇప్పటికీ గ్రామాలలో భూముల పంపకం జరుగుతున్నప్పటికి, ఇంకా మిగులు భూములు ఉండడంవల్ల ఈ మిగులు భూములు కూడా లేకుండా చేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. కూలీలకు వేతనాలు పెంచడం విషయంలో, స్టాండర్డు ఆఫ్ లివింగ్‌నుబట్టి ఎప్పటికప్పుడు కూలీల వేతనాలు ఫిక్స్‌చేసి, అవి అమలు జరిగేట్లు

బి. డి. ఒ. లకు, తాసిల్దార్లకు ఆదేశాలు ఇచ్చి, దానిని సరిగ్గా అమలు జరిగేట్లు చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను. ఎక్కడైనా అమలు జరగకపోతే ఆ అధికార్లపైన చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. హౌసింగ్ కాలనీల గురించి, ఇళ్ళ స్థలాల పంపకం గురించి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఉన్నాయి. కానీ సైట్స్ ఎలాట్‌మెంట్ విషయంలో చాలా కేసులు కొన్ని సంవత్సరాలనుంచి పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని తొందరగా పరిష్కరించి ఈ ఇళ్ళ స్థలాల పంపకం జరగాలని కోరుతున్నాను. ఈ హౌసింగ్ కాలనీస్ విషయంలో 4_0 రూపాయలు ఇచ్చి గృహ నిర్మాణం చేస్తున్న పథకాన్ని ఇంకా విస్తృతంగా అన్ని గ్రామాలలో, ఇప్పుడు ఇచ్చిన అన్ని స్థలాలలో వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. హడ్కో-ద్వారా చేస్తున్న పక్కా ఇళ్ళ నిర్మాణ పథకం క్రింద ప్రతి తాలూకాలో 3, 4 గ్రామాలైనా తీసుకొని ఆ స్కీము సత్వరంగా అమలుచేయాలని కోరుతున్నాను. వ్యవసాయ కూలీలకు ఇచ్చిన అప్పులకు మారిటోరియం ఇవ్వడంద్వారా ఆ అప్పులను రద్దుచేసి వారికి తగిన సౌకర్యం కల్పించడం జరిగింది. ఇప్పటికీ కొన్ని కేసులు ఉంటే, వాటికి మారిటోరియం అమలుచేసి, వారిని ఇబ్బంది కలిగించేవారిని చట్టంక్రిందికి తీసుకువచ్చి శిక్షించాలని మనవిచేస్తున్నాను. అప్పుల సౌకర్యం కలిగించడంకోసం, ఆస్తిలేని పేదలుకూడా తమ కుల వృత్తులు చేసుకుంటూ జీవించడానికి అనుకూలంగా ఉండేందుకు అవసరమైన రుణ సౌకర్యాలు కలుగజేయాలనే ఉద్దేశంతోనే ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది, కానీ గత రెండున్నర సంవత్సరాలలో కేంద్రంలో జనతా ప్రభుత్వం వచ్చిన తరువాత అది కుంటుపడింది. ఇప్పుడు మళ్ళీ ఇందిరా గాంధీ అధికారంలోకి వచ్చారు కాబట్టి ఈ రుణ సౌకర్యం బాగా జరుగుతుందని విశ్వాసంగా ఉంది. ఈ అప్పులు ఇచ్చే కార్యక్రమాన్ని చాలా ఉదారంగా జరిపించాలని, నిరాశతో బ్రతికే పేదవారికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇచ్చేట్లు ఏర్పాట్లు చేయాలని మనవిచేస్తున్నాను. కూలీలకు పనులు కల్పించడం విషయంలో ఈనాడు రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితుల్లో వారికి తప్పకుండా కరువు పనుల ద్వారా ఉపాధి కల్పించి వారు తమ జీవనోపాధిని పొందగలిగేట్లు చేయాలి. అంతేగాని వారికి కిలో బియ్యం ఇవ్వడం, ఒక రూపాయి ఇవ్వడం చేస్తే వారిని సోమరిపోతులుగా తయారుచేయడం అవుతుంది. అందువల్ల వారికి పనులు కల్పించి, దానిద్వారా ఉపాధి కల్పించాలని కోరుతున్నాను.

12-50 p.m. కాని మనము పని కల్పించకుండా డబ్బులు గాని ఆహారధాన్యాలు గాని ఇచ్చి ఈ కార్యక్రమాన్ని మొదలుపెడితే ప్రతివాడు కూడా పని చేయకుండా సోమరిపోతు అయ్యే అవకాశము ఉంది కనుక గ్రామాలలో ఉండే ప్రజలను దృష్టిలో పెట్టుకొని, ఈ కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారికి సరయిన పని కల్పించి వారికి జీవనోపాధి కల్పించాలే తప్ప ఏదో వారికి వట్టిగా కూలి ఇస్తాము, బియ్యము ఇస్తాము అన్నది సరయినది కాదని మనవి చేస్తూ, ఈనాడు దీనికి సంబంధించిన కార్యక్రమం అంతా కూడా ప్రభుత్వం చేబట్టి, దీనిని ఇంకా ఆదర్శంగా చేబట్టి అమలు జరిగేటట్లు చూడాలని నేను ప్రభుత్వానికి మనవి

చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని బలపరిచి మరి వేరుగా ఒక కొత్త తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవసరము లేదని ఈ సందర్భంగా మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి జనార్ధనరెడ్డి:— అధ్యక్షా, ఇది అనధికార తీర్మానము బిల్లు పెట్టారు. మీరు అధికార బిల్లు పెడితే మాకు ఎంతో సంతోషముగా ఉండేది. చాలా కాంప్రహెన్సివ్‌గా, నిజముగా దేశం అభివృద్ధి పథములో పోవడానికి ఇది ఒక్కటే మార్గమని నాకు తోస్తున్నది. ఇప్పటికైనా పెద్ద మంత్రిగారూ— రెవెన్యూ మంత్రిగారు దీనిని బిల్లుగా టేకప్ చేసుకొని ఈ దేశాన్ని అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను దీనిలో 50 శాతము అన్నారు.

It is not 50% of the village population. When we take up the statistics of Andhra Pradesh it is 96 lakhs consisting of S.Cs., 66 lakhs consisting of STs, 19 lakhs workers, 77 lakhs consisting of agricultural labourers and 72 lakhs of non-agricultural labourers. This is altogether 320 lakhs.

ఇప్పుడు ఓంకార్‌గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు 3,20,00,000 మందికి సంబంధించినది. వీరందరూ బాగు పడ్డారు అంటే దేశము సుభిక్షము అయినట్లే అందుకనే దీనిలో భోజన వసతి, గృహావసతి, ఉద్యోగ వసతి—మనిషికి కావలసిన మూడు. గుడ్డ దాకదే వస్తుంది పెళ్ళి సంబంధము కూడా మంత్రిగారు ఇంట్రడ్యూస్ చేస్తే మేము ఒప్పుకుంటాము. మంత్రిగారు దీనికి సుముఖంగానే కనపడుతున్నారు. ఇంత కాంప్రహెన్సివ్‌గా వారు సమాజమేమూన్ని దృష్టిలో పెట్టుకొని పెట్టినదానికి కాంగ్రెసు పాలకులు ఎందుకు గమనించరో నాకు తెలియదు. అందరూ బాగా మాట్లాడారు సమ్మయ్యగారు బ్రహ్మాండముగా మాట్లాడారు. సంతోషం. సమ్మయ్యగారి మంత్రిగారు ఏమి మాట్లాడుతారో అన్నది నాకు అనుమానంగా ఉంది. ఈ కాంగ్రెసు పరిపాలకులు వచ్చినందువల్ల ఈ 30 సంవత్సరాలలో గ్రామాలలో జరిగినది ఏమిటంటే బీదవారు ఇంకా బీదవారుగా మారిపోతున్నారు. వ్యవసాయ కూలీల సంఖ్య పెరిగిపోతూ ఉన్నది. రైతుల సంఖ్య తగ్గిపోతూ ఉన్నది. కూలీలను ఎక్కువ చేసింది ఈ ప్రభుత్వము అని మనవి చేస్తున్నాను.

ఒక విషయము చెపుతున్నాను—సామాన్యంగా గొల్లలను వెనుకబడిన తరగతి వారు. వారి జీవనోపాధి గొర్రెల పెంపకము, 1972లో మన ఆంధ్రదేశములో 172 లక్షల గొర్రెలు ఉండేవి. 1976 వచ్చేసరికి 114 లక్షలకు తగ్గిపోయాయి. వారి జీవితం అంతా నాశనము చేస్తున్నారు. గ్రామాలలో మేక మేయడానికి కూడా చోటు లేకుండా అయిపోయింది. ఈవేళ వీరందరిని నిరుద్యోగులుగా మారుస్తున్నది ఈ ప్రభుత్వము, అవుసులోళ్ల విషయము చూశాము. గోల్డు కంట్రోలు ఆర్డరు రావడమువల్ల వారి ఉపాధి పోయింది. కొత్తగా వారికి వేరే ఉద్యోగాలు ఇచ్చాము. గ్రామాలలో ఉండే లక్షలాది గొల్లలకు ఉపాధి లేకుండా ఏర్పడింది. వారికి ఏమన్నా కల్పించారా అంటే లేదు. పేదలను మరి పేదలుగా మార్చడానికి ప్రయత్నము చేస్తున్నారు. ఒక బాటా

కంపెనీ, కాంగ్రెసు (ఐ) ఏజెంటు అయిన ఈ బాటా కంపెనీ, వాడు కోటీశ్వరుడు, ఒక్క బటన్ ఒత్తితే కోట్ల కొలది చెప్పులు తయారవుతున్నవి దీనివల్ల గ్రామాలలో ఉండే హరిజనులు నిరుద్యోగులుగా మారిపోతున్నారు. ఇది ఎప్పుడైనా ఆలోచించారా ? గ్రామీణ పరిశ్రమలను దెబ్బతినే విధంగా కాంగ్రెస్ (ఐ) బడ్జెటు ఉంది. గ్రామాలలో చెప్పులు కుట్టుకొని జీవించే వారు. ముఖ్యముగా హరిజనులు నిరుద్యోగులు అయిపోతున్నారు. ఇది ఏమైనా ఆలోచించారా ? లిడ్‌కేప్ అన్నారు. బాటాతో ఏమైనా కంపీట్ చేయగలదా నారాయణ ? చేయలేదు. కాబట్టి నేను మనవి చేసేది దీనిలో ఉన్న మౌలికమైన విషయాలలోకి ఆలోచన చేయకుండా మేము ఇన్ని ఉద్యోగాలు ఇచ్చాము, అన్ని ఉద్యోగాలు ఇచ్చాము, అంటే మేము ఉద్యోగాలు పోతున్నాయని అరుస్తున్నాము. ఈ కాంగ్రెసు (ఐ) హయాములో పెద్ద పెద్దమిల్లర్సు, పెద్ద పెద్ద పారిశ్రామికులు, కోటీశ్వరులు—వీరిని మీరు ఒత్తాను పెట్టుకొని గ్రామీణ జనాన్ని నిరుద్యోగులుగా మారుస్తున్నారు. మరి ఓంకార్ గారు ఏమి శ్రమపడి దీనిని తీసుకువచ్చారో నాకు తెలియదు. ఏదయినా ఒక దైరక్షను ఉండాలి. ఈ పెద్ద పారిశ్రామికులను, కోటీశ్వరులను పెట్టుకొని గ్రామీణ పరిశ్రమలకు దెబ్బతగిలేలా చూస్తున్నారు. ఈ గ్రామాలలో ఉండే బీద జనాన్ని, చిన్న చిన్న పట్టణాలలో ఉండే బీదలను రక్షించడానికి కంకణము కట్టుకున్నామని చెపుతున్న వీరికి ఒక డైరక్షను లేదు ఎవరు డబ్బుఇస్తే వారికి డైరక్షను ఇస్తున్నారు. ఎలక్షన్సులో ఎవరు డబ్బు ఇస్తే వారికి డైరక్షను. ఈ సమాజము ఏ విధంగా బాగుపడుతుంది. ఈ నేతి బీరకాయ సోషలిజమ్ మాటలు ఇకనైనా మానుకోవాలి. సిన్సియర్‌గా ఇప్పటినుంచయినా ప్రయత్నము చేస్తాము, ఈ రెండు మూడు సంవత్సరాలలో మేము చేయగలము అంటే అదీ లేదు ఇదీ లేదు లాండు సీలింగ్ అన్నారు. లాండు సీలింగు ఎక్కడ ఉంది ? ఏ సీలింగూ లేదు. మీరు ప్రాపర్టీ సీలింగు ఎందుకు పెట్టకూడదు ? కేవలం ఓట్లు సంపాదించుకోడానికి మీరు లాండు సీలింగు అన్నారు కాని లాండు డిస్ట్రిబ్యూషన్ అనేది కాదు. 3,20,00,000 మంది ఉంటే 15 లక్షల మందికి మాత్రమే ఇళ్ళకు పెట్టామని రంగారావు గారు చెప్పారు. ఏదో రు. 300 రు. 400 తోటి చేస్తున్నాము అంటే మేము కాదనడం లేదు. అదిచ్చినా లేని వారికి సంతోషమే కాని మనము ఇవన్నీ చేయడానికి బడ్జెటులో ఎక్కువ ప్రొవిజన్సు పెట్టుకోవాలి. దీనికి తోడు ఎడల్టు ఎడ్యుకేషన్ అన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించడానికి మేము ప్రయత్నము చేస్తున్నామన్నారు. సెంటరు నుంచి డబ్బు వస్తే చేస్తారు. వేరే రాష్ట్రాలలో సెంటరు రు. 50 ఇస్తే వారు రు. 50 చొప్పున వేసి చేస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రము సెంటరు నుంచి ఎంత వస్తే అంతే. ఒక్క నయాపైస కూడా దానికి ఏడ్ చేసేది లేదు. బాగారెడ్డిగారు సెంటరు నుంచి బియ్యం బస్తా వస్తే నేను డిస్ట్రిబ్యూట్ చేస్తాను అంటారు. సెంటరు నుంచి వస్తేనే ఈ అవిద్యకు ఖర్చు పెడతాము, మేము ఏడ్ చేసేది ఏమీలేదు అంటే

ఎట్లా ? మీరు ఏమైనా మాచింగు గ్రాంటు ఇచ్చి గ్రామాలలో ఉండే జనానికి విద్య గరపాలి. ఇందిరాగాంధీ హస్తము ఉండి వీరు వచ్చారు కాని ఆలోచనే లేదు. ఒక ప్రోగ్రాము, ఒక పద్ధతిలేదు ఈ బిల్లును బలపరిచే దానికి రెవెన్యూ మంత్రిగారు లీడ్ తీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బి. సిద్దయ్య (పుత్తూరు) :—అధ్యక్షా, మన ప్రతిపక్షంలోని మిత్రులు ఓంకార్ గారు తెచ్చిన ఈ అనధికార తీర్మానం గురించి చాలా మంది మిత్రులు తమ అభిప్రాయాలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంలో హరిజనులకు సంబంధించి, పేదలకు సంబంధించి నేను ఒకటి రెండు సూచనలు మాత్రము చేయదలచుకొన్నాను. మన రెవెన్యూ శాఖామాత్యులు ధైర్యవంతులు, సాహసవంతులే కాకుండా ఏదైనా ఒక మంచి విషయాన్ని చెపితే తప్పకుండా దానిని చేయగల దిట్ట. ఇప్పుడు గ్రామాలు ఉన్నాయి. రాయలసీమలో, చిత్తూరు జిల్లాలో ఉన్న పుత్తూరు తాలూకా గురించి ఒక విషయము చెపుతాను. చిత్తూరు జిల్లాలోని పుత్తూరు తాలూకాలోని గ్రామాల విషయం చెబుతాను. 1-00 p. m. గ్రామాలలో ఉన్న హరిజన వాడలను హరిజన వాడలు అని పిలవవలసిన అవసరం ఏముంది ? ఉదాహరణకు పుత్తూరు తాలూకాలో ఉన్న టయ్యూర్ అనే గ్రామ విషయం తీసుకుంటే ఆ గ్రామంలో 15 లోపలే ఇండ్లు వున్నాయి. అక్కడొక హరిజనవాడ ఉంది. అందులో పందకు పైగా ఇండ్లు ఉంటాయి. కాని దానిని టయ్యూరు హరిజన వాడ అనీ, టయ్యూరు ఆది ఆంధ్ర వాడ అని పిలుస్తున్నారు. అలా పిలవవలసిన అవసరం ఏమిటి ? ఇక ముందు ఈ రకంగా హరిజన వాడలు, హరిజన కాలనీలు అని పిలవకుండా రెవెన్యూ మంత్రిగారు ఆలోచించి వాటికి తగిన పేర్లు పెట్టాలని మనవి చేస్తున్నాను. అసలు టయ్యూరు వేరు టయ్యూరు హరిజనవాడ వేరు. ఆ టయ్యూరుకూ, హరిజనవాడకూ సంబంధంలేదు. అదొక గ్రామం, ఇదొక గ్రామంగా ఉన్నాయి. కాని వాటికి టయ్యూరు అని, టయ్యూరు హరిజనవాడ అనీ పేర్లున్నాయి. అలా కాకుండా ప్రత్యేకమైన పేరుపెట్టండి. నా స్వగ్రామం ఆముదాల విషయం తీసుకుంటే ఆముదాల వేరు, ఆముదాల హరిజన వాడ వేరు. ఆముదాల ఆది ఆంధ్రవాడ ఉంది. ఆముదాలకు, ఆముదాల ఆది ఆంధ్రవాడకు మధ్యదూరం కనీసం ఒక మైలుకు పైగానే ఉంటుంది. ఎందుకు దానిని ప్రత్యేకంగా ఆది ఆంధ్రవాడ అని పిలువవలసిన అవసరం ఉంది ?

శ్రీమతి జి. ధనసూర్యావతి :—అధ్యక్షా ! ఆదిఆంధ్ర అంటె ఆదిమ వాసులు, ఆది నుంచీ ఆంధ్రదేశంలో ఉన్నవారు. ఇక హరిజనవాడలు, గిరిజన వాడలు అంటున్నారు. మానవులందరూ ఒకటే అయినప్పుడు గ్రామం ఒకటి, హరిజనవాడ ఒకటా ? కాబట్టి అలా కాకుండా గౌరవ సభ్యులు చెప్పిన సూచనను ప్రభుత్వం ఆలోచించి దానిని తప్పనిసరిగా ఆచరణలో పెట్టాలచి హృదయ పూర్వకంగా కోరుతున్నాను.

(కోరం బెల్)

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, కోరంలేకపోవడం చాలా బాధాకరంగా వుంది. కాబట్టి ఈ విషయంలో మీరు ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. నాదొక చిన్న సలహా. శాసన సభలో సభ్యులు ఆలస్యం చేస్తున్నారని అనుకొంటున్నారు, ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలు. కాబట్టి ఇక్కడ జరిగే కార్యక్రమం టి.వి. లో చూపించే ఏర్పాటు చేయండి. ఆల్ ఇండియా రేడియోలో ప్రసారం చేయండి. అప్పుడు ప్రజలు చూస్తారు. ఇప్పుడు పైన కూర్చుని చూస్తున్న వారు కూడా బాధపడుతున్నారు.

మిస్టర్ చైర్‌మన్ :—కోరం బెల్ మ్రోగేటప్పుడు గౌరవ సభ్యులు మాట్లాడకూడదని తెలియదా ?

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, ఇవన్నీ తెలియకుండానే రెండేళ్ళు గడచిపోయాయి.

మిస్టర్ చైర్మన్ :—ఇందుచేత తెలుసుకోవాలి.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, మేము ఇక్కడ కూర్చున్నప్పుడు టి. వి. లో చూపండి. ప్రజలు చూస్తారు. ఇలా కోరం లేకపోవడం చాలా బాధాకరమైన విషయం.

శ్రీ కె. బి. సిద్దయ్య :—అధ్యక్షా, ప్రతి గ్రామంలోను ఇలా న్యూనతపరచే విధంగా కాకుండా హరిజన వాడలకు వేరే పేర్లు పెట్టాలని నేను మీద్వారా రెవిన్యూ శాఖా మాత్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఇకపోతే ఇండ్ల స్థలాలు ఇచ్చాం. పుత్తూరులో క్లాస్–4 ఎంప్లాయిస్‌కు ఇండ్ల స్థలాలు ఇచ్చారు. హైద్రాబాదులో ఎ.పి. కోఆపరేటివ్ హౌసింగ్ ఫెడరేషన్ అని వుంది.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :— అధ్యక్షా, ఇది వ్యవసాయ కూలీలకు సంబంధించిన అంశం.

శ్రీ కె. బి. సిద్దయ్య :—అధ్యక్షా, వ్యవసాయ కూలీల్లా వాళ్ళు కూడా కూలీలే. అది బస్తీ కాదు. అది కూడా గ్రామమే. ఈ విధంగా పేదలకు ఇచ్చిన జాగాల్లో సొసైటీ లోన్ తీసుకొని ఇండ్లు కట్టుకుందామంటే ఇవ్వడానికి వీలులేదు. పోనీ దానిని తాకట్టుపెట్టుకుందామంటే తాకట్టుపెట్టుకొనడానికి గాని, అమ్ముకొనడానికి గాని వీలులేదు. నేను రెండు పర్యాయాలు అక్కడకు వెళ్ళికూడా దానిని వాపస్ చేయడం జరిగింది. ఇకపోతే ఈనాడు పండించడానికి అసాధ్యంగావున్న బంజరు భూములను ప్రభుత్వం హరిజనులకు ఇవ్వడం జరుగుతోంది వాటిని సాగులోకి తేవడానికి ప్రభుత్వమైతేనేమి, పేదలుగా ఉన్న వాళ్ళయితేనేమి ఎంతో శ్రమను ఓర్చుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం మరొక ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. మంచి మాగాణీ భూములను ఎవరైనా అమ్మే సందర్భంలో ఆ భూములను హరిజనులు, పేద వారు కొనడానికి వీలుగా ల్యాండ్ డెవలప్‌మెంటు బ్యాంకుద్వారాగాని, ఇతర బ్యాంకులద్వారా గాని వారికి కొంత ఆర్థిక సహాయం ఇప్పించే సౌకర్యం ఏర్పాటుచేస్తే అసలై.

సిసలైన మంచి భూములు పేదలకు వచ్చే అవకాశం దొరుకుతుంది. తద్వారా వారు కొంచెం బాగుపడడానికి అవకాశంవుంటుందని చెప్పి ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:—అధ్యక్షా, ఈ తీర్మానం చాలా ముఖ్యమైనది. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎవరు అట్టడుగున ఉన్నారో, ఎవరు దేశంలో ఉత్పత్తి చేసి సంపదను ప్రోగుచేస్తున్నారో, అలాంటివాళ్ళ సమస్యలను పరిష్కారం చేసే తీర్మానం ఇది. వారి సమస్యలను పరిష్కరించాలి, ఈ సంఘంలో ఉన్న పేదరికాన్ని ఎలా తొలగించాలి? ఈ సంఘంలో అనాదిగా అట్టడుగున పడివున్న పేద ప్రజల ఆర్థిక పరిస్థితులను ఏ విధంగా బాగుచేయాలి అనే విషయంగురించి వివిధ పార్టీల వారు, వివిధ వ్యక్తులు మాట్లాడుతూవుంటారు. సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజలను, హరిజనులను, బలహీనవర్గాలవారిని, వ్యవసాయ కార్మికులను ఉద్ధరించడమే తమ ధ్యేయమని చెప్పుకొంటున్న అధికార పార్టీలవారు ఈ తీర్మానాన్ని బలపరచవలసిన అవసరం. అమలుచేయవలసిన అవసరం ఉందని నేను మనవిచేస్తున్నాను. పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు భూసంస్కరణలు అమలుచేయవలసిన అవసరం వుంది. భూసంస్కరణల గురించి నేను జనరల్ బడ్జెట్‌లో మాట్లాడాను. వివరాలుకూడా చెప్పాను. కాని ఇప్పుడు అన్ని వివరాల్లోకి పోవడంలేదు. గత సమావేశాల్లో రెవెన్యూమంత్రిగారు వాగ్దానం చేసారు. మేము సంతోషపడ్డాం, హౌస్‌కూడా సంతోషపడింది. భూస్వాములు తమ భూములు అన్యాక్రాంతం కాకుండా, భూసంస్కరణలు అమలుకాకుండా తప్పించుకోనడానికి కోర్టులద్వారా ప్రయత్నిస్తే ఎమెండ్‌మెంట్ తెచ్చి ఆ భూములనన్నింటినీకూడా రాబట్టుకొనే ప్రయత్నంచేస్తామని వారు చెప్పారు. వారుపోయిన సమావేశాల్లో చెప్పారు కాని ఇంతవరకూ ఎమెండ్‌మెంట్ తేలేదు. మనం దాని పర్యవసానంగా ఇప్పటికి 2 లక్షల ఎకరాలు మాత్రమే పంపిణీచేసాం. ఆ భూములు ఎట్లా ఉన్నాయో మనందరికీ తెలుసు. అదేకాకుండా 2 లక్షల ఎకరాలు మనకు సరండర్ చేసారు భూస్వాములు. ఆ భూములను అట్లానే పెట్టుకున్నాం. ఈనాడు భూస్వాములు మన భూసంస్కరణల చట్టంలో ఉండేలోపాలను ఆసరాగా తీసుకొని కోర్టులకు వెళ్ళినందున మంచి ఉపయోగకరమైన 9 లక్షల ఎకరాల భూముల విషయం కోర్టులలో పడిపోయింది. మన రెవిన్యూమంత్రిగారు చేసిన వాగ్దానం కూడాపోయింది. పేద ప్రజల అభివృద్ధికి ఈ భూసంస్కరణలు ప్రముఖపాత్ర వహిస్తుంది, కాబట్టి సక్రమమైన భూసంస్కరణలు తీసుకువచ్చి వారికి భూములను పంపవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. ఈ భూ సంస్కరణలు అమలు జరపాలంటే మూడు సూచనలు ఉన్నాయి, దానిని మీరు ఆలోచించవలసిన అవసరం వుంది

Md. Baquer Agha (Yakutpura) :---Sir, there is not quorum.

(Quorum Bell)

1-10 p. m.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—అందుకే భూ సంస్కరణలు అమలు జరిపే టందుకు ఒక అఖిలపక్ష కమిటి వేసి ఇంతవరకు డిస్‌పోజల్ అయిన కేసులను,

పెండింగ్‌లో ఉన్న కేసులను, కోర్టులో ఉన్న కేసులను పున:పరిశీలన చేసినట్లయితే 9 లక్షలు కాదు, మన ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కార్మికుడు ఎవరు ఉన్నారో వారందరికి ఇచ్చేటందుకు భూమి లభిస్తుందని మనవి చేస్తున్నాను.

(కోరంబెల్)

కాని ప్రభుత్వం చిత్త శుద్ధితో చేస్తున్నారా అనే అనుమానం నాకు వున్నది ఇది చేయరు. ప్రతిసారి మాట్లాడుకుంటూ ఉపన్యాసాలు ఇస్తూ ఇంటికి పోవలసిందే భూసంస్కరణలు ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు జరుపుతుందనే నమ్మకం లేదు దీనిని అమలు పరచి వ్యవసాయ కార్మికలకు భూములు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన వేతనాల చట్టం తీసుకు రావలసిన అవసరం వున్నది. ఈనాడు ప్రధానంగా ఆర్థిక సంక్షోభం తీవ్రస్థాయికి వచ్చినది. నేను మీ దృష్టికి తీసుకువస్తాను. ఈనాడు వేతనాల చట్టం ఎంత అవసరం వున్నదో ప్రధానంగా తెలుసుకోవాలి. ఈనాడు రికార్డు స్థాయికి అందినది. భారతదేశంలో ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం ఫిబ్రవరి 23వ తారీఖు లెక్కల ప్రకారం టోకుధర ఎన్నడు లేనంత టోకుధర 238 పాయింట్స్‌కు పెరిగింది. ధరలు బ్రహ్మాండంగా పెరుగుతున్నాయి ఈనాడు మనం ఆలోచించవలసిన అవసరం వున్నది. చక్కెర ధర, పప్పుల ధర, ఏ ధరలు చూసినా గాని బ్రహ్మాండంగా పెరిగిపోతున్నాయి. 7 శాతం ఫిబ్రవరిలో పెరిగింది. దేశంలో ద్రవ్యోల్బణం మనం అనుకోనంత విపరీతంగా పెరిగింది. వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన వేతన చట్టం తీసుకురావలసిన అవసరం వున్నది. ఇదివరకు ఏ చట్టం తీసుకువచ్చామో అది అప్పుడున్న ధరల బట్టి తీసుకువచ్చారు ఇప్పుడు ఈ పార్లమెంట్ ఎన్నికల తరువాత ఈనాడు ఎంత శాతం ద్రవ్యోల్బణం పెరిగింది. 238 పాయింట్స్ పెరిగింది. మనం ఊహించనంతగా ద్రవ్యోల్బణం పెరుగుచున్నది. ధరలు పెరుగుతున్నవి, కాని వ్యవసాయ కార్మికుల పరిస్థితి బాగు చేయాలి గదా? వారి పరిస్థితి ఏమి వున్నది. వారు ఇంకా నికృష్ట జీవితం గడిపే పరిస్థితి ఏర్పడింది. ఈనాడు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి కాబట్టి వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన వేతన చట్టంతీసుకురావలసిన అవసరం వున్నది. ఇది ప్రభుత్వం తీసుకు రావలెనని మనవి చేస్తున్నాను. ఇండ్ల సమస్య. చాల విచిత్రంగావున్నది హౌసింగ్ మంత్రిగారు అంటున్నారు. వారు 20 లక్షలు అంటున్నారు. 10 లక్షలు అంటున్నారు. ఈ సమస్య ఈ విధంగా నస్తే మనం యిండ్ల సమస్య పరిష్కారం చేస్తామా? కానే కాదు. సమగ్రంగా హౌస్ సమస్య ప్రారంభించాలి. 10 వేల యిండ్లు కడతాము అంటున్నారు. 20 వేల యిండ్లు కడతాము అంటున్నారు. ఆ యిండ్ల విలువ చూస్తే 400 రూపాయలు. వ్యవసాయ కార్మికులకు రాయితీలు యిస్తున్నారు. ఏదో విధంగా నచ్చచెప్పి ప్రజా ఉద్యమాన్ని ఆపేటందుకు రాయితీలు యిస్తున్నారు. అవి చాల కాలము ఉండవని మనవి చేస్తున్నాను. ఇండ్ల సమస్య పరిష్కారం చేసేటందుకు విప్లవాత్మకమైన చర్య తీసు

కోవాలని మనవి చేస్తున్నాను. నేను ఈస్ట్ జర్మని వెళ్ళాను. ఇళ్ళ సమస్య వారు పరిష్కారము చేసేది ఆశ్చర్యపడేదిగా వున్నది. ఒక కుటుంబంలో ఒక పిల్లవాడు చదువుకొని వివాహం ఆడేవరకు యిల్లు తయారు ఉంటుంది. మన భారతదేశ పరిస్థితి వేరే ఉండవచ్చు. ఆర్థిక పరిస్థితులు సరిగాలేవు. కాని డబ్బులను వృధాగా ఖర్చు పెడుతున్నారు. నిర్మాణాత్మకమైన కార్యక్రమము తీసుకోండి. నాలుగువేలు, పదివేలు, 50 వేలు యిండ్లు సంవత్సరానికి కట్టండి. ఆ విధంగా ఒక సమస్య పూరాగా పరిష్కారము చేసేటందుకు పూనుకోండి. మిమ్ములను బలపరుస్తాము. 400 రూపాయలు యిస్తున్నాము. కట్టుకోండి అంటే ఇండ్ల సమస్య పరిష్కారం చేస్తారా ? చేయనే చేయరు. ఈ విధంగా పరిపాలన చేసినట్లయితే నూరు సంవత్సరాలు అయినా యిండ్ల సమస్య పరిష్కారం కాదు. ఇండ్లు ఇండ్లుగానే ఉంటాయి పేద ప్రజలు పేదప్రజలుగానే ఉంటారు. వ్యవసాయ కార్మికుడు వ్యవసాయ కార్మికుడ గానే ఉంటారు. పేదరికము యింకా పేదరికము అవుతుందని మనవి చేస్తున్నాను.

వృత్తి గురించి కూడ చెప్పాలి. ఈనాడు వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వృత్తి గురించి ఏమైనా ప్రయత్నము చేస్తున్నారా? వారు స్వయంగా అభివృద్ధి అయ్యేటందుకు, స్వయంగా ఆర్థిక స్థోమత కలిగించేటందుకు ఈ ప్రభుత్వము పూనుకుంటుందా ? అంటే ఏమి లేదు. చిన్న చిన్న పరిశ్రమలు పెట్టి వారికి వృత్తులు కలిగించేటందుకు వారి పేదరికాన్ని నిర్మూలించేటందుకు వృత్తి కల్పిస్తున్నారా? బ్యాంకులు ఏమి అప్పులు యిస్తున్నాయి ? నేషనలైజ్డ్ బ్యాంక్స్ ఉన్నాయి. నేషనలైజ్ చేశాని సంతోషించాము బ్యాంక్స్ నేషనలైజ్ చేసిన తరువాత దేశంలో మార్పు వస్తుందని అనుకున్నాం. నేషనలైజ్డ్ బ్యాంక్స్ ఎన్ని ఉన్నాయి ? ఈనాడు ఏ వర్గానికి అప్పులు యిస్తున్నారు ? పేద వర్గానికి అప్పులు యిస్తున్నారా ? వ్యవసాయ కార్మికులకు అప్పులు యిస్తున్నారా ? వారికి వృత్తులు కల్పిస్తున్నారా అని లెక్క వేసినట్లయితే గుత్తపెట్టుబడిదారులకు అప్పులు యిస్తున్నారు. గుత్తపెట్టుబడిదారులు బ్యాంకుల ద్వారా ఎన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారో అవన్నీ ఈనాడు వ్యవసాయ రంగానికి రావడంలేదు. అదికూడ ప్రధానమైనది. ఈనాడు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా అందరుకూడ బలపరచమని, ఈ తీర్మానాన్ని వ్యతిరేకించవద్దని మనవిచేస్తూ యింతటితో ముగిస్తున్నాను.

శ్రీ సి.వి. శేషారెడ్డి :—అధ్యక్షా, మిత్రులు ఓంకార్ గారు ప్రతిపాదించిన ఈ తీర్మానం మా ప్రభుత్వం ఆశలకు, ఆశయాలకు రూపకల్పనగా వున్నది. ఈ సంస్కరణలు మా ప్రభుత్వం గతంలో చేసిన సంస్కరణలే కాబట్టి చర్వితచరణంగా దీనినిగురించి మరల బిల్లు తీసుకురావలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను. ఇండ్ల నివేశన స్థలాల పట్టాలకు సంబంధించినంతవరకు యిప్పుడున్న రూల్స్ ప్రకారంగా యిండ్ల స్థలం కావాలంటే డి.ఎల్.ఎస్., డి.డి. పబ్లికేషన్స్‌లో కొంత ఆలస్యం జరుగుతున్నది. జిల్లాలలో ఒకే వైఖరి కాకుండా తాలూకాకు ఒక

రకంగా వున్నది. డి.ఎల్.ఎన్. అండ్ డి.డి. అప్రూవల్ అత్యవసరంగా ఎప్పటికప్పుడు ఆ జిల్లా కేంద్రాలలో పబ్లికేషన్స్ యిచ్చి చేసినందువల్ల యిండ్ల నివేశన స్థలాల మంజూరు విషయంలో ఆలస్యం లేకుండా జరిగిపోతుంది. ఈ ఇండ్ల స్థలాలు దూరంగా పెట్టి ప్రత్యేక వాడలు నిర్మిస్తున్నారనే వాదన వున్నది రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌లో హరిజనులకు, గిరిజనులకు ఊరికి దూరంగా యిండ్ల స్థలాలు యివ్వాలని లేదు. వారు కోరుకున్న ప్రదేశంలో, వారికి యింపార్టెన్స్ యివ్వాలని చట్టంలో వున్నది. కాబట్టి దానికి ప్రత్యేకంగా కావాలని చట్టం తీసుకురావలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను. ఈ యిండ్ల స్థలాల పట్టాలగురించి హైకోర్టులో జాప్యం జరుగుతున్నది. ప్రభుత్వ న్యాయవాదులు వారు ప్రత్యేకంగా కలుసుకొని చెకితేతప్ప ఈ కేసులు బైటకురావడం జరగడంలేదు. ఆ విధంగా జాప్యం జరగకుండా ఉండే దానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

భూసంస్కరణలకు సంబంధించి–ఆంధ్రదేశంలో విప్లవాత్మకమైన భూసంస్కరణలు తీసుకువచ్చాము అనేది మనందరకు తెలుసు. అంతేకాకుండా భూస్వాధీన వారోత్సవాలు జరిపి ప్రతి జిల్లాలో పర్యటించి మన రెవెన్యూ శాఖామాత్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కడికక్కడ భూముల విషయంలో ఉన్న లోపాలను పర్యవేక్షించడం జరిగింది. భూసంస్కరణలలో లోటుపాట్లు ఉన్నాయి. కోర్టులలో పెండింగ్‌లో ఉండడం, ట్రిబ్యునల్స్‌లో పెండింగ్‌లో ఉండడం జరుగుతున్నది. వాటిని యుద్ధప్రాతిపదికపైన తక్షణమే పంపక విధానంలో ప్రభుత్వం జోక్యం పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. గృహనిర్మాణమునకు సంబంధించి మన ప్రభుత్వం తీసుకొన్న చర్యలు యిప్పటివరకు ఉదాత్తంగా ఉన్నాయి. 2,50,000 యిళ్ళు ఈ సంవత్సరం నిర్మించడం జరిగింది. ఇళ్ళ నిర్మాణంలో కొన్ని లోపాలు ఉన్నాయని మిత్రులు చెప్పినా మన ఆర్థికవనరులబట్టి, దానిని ఉపయోగించుకొని అక్కడికక్కడ వారికి యిచ్చే యిండ్లనిర్మాణం పని జరుగుతున్నది.

ఇందిరాగాంధి నాయకత్వానఉన్న ప్రభుత్వం గతంలో బ్యాంకులను జాతీయం చేసినది. 3 పర్సెంట్ వడ్డీతో యిప్పుడే వ్యవసాయ కూలీలకు లోన్స్ యిచ్చే అవకాశం వున్నది. కాని రెండున్నర సంవత్సరాల జనతా పాలనలో కొంత కుంటుపడ్డా ఇందిరాగాంధి నాయకత్వాన కేంద్రప్రభుత్వం వచ్చినది. మరల జాతీయ బ్యాంకులలో 3 పర్సెంట్ వడ్డీ యిచ్చే అవకాశం వున్నది. కాబట్టి దానినికూడ కేంద్రప్రభుత్వం అమలు జరుపుతుందనే ఆశ వున్నది. ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ యింతటితో శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు :—ఒక క్లారిఫికేషన్. ఈ జరిగేది అంతా టి.వి. ద్వారా చూపుతారా, లేదా రేడియోలో వచ్చేటట్లు చేస్తారా ?

మిస్టర్ చైర్మన్ :—స్పీకర్‌గారికి తెలుపుతాము. వారు ఆన్సర్ చేస్తారు.

శ్రీ యస్. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా, ఈ అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టి, తరువాత దీని మీద మాట్లాడిన పెద్దల యొక్క ఉపన్యాసాలను వినడము జరిగింది. మొట్టమొదట ప్రవేశపెట్టిన పెద్దలు ఓంకార్ గారు మాట్లాడకపోయినా వారి తరఫున కొరటాల సత్యనారాయణ గారు మాట్లాడడం, వారు చాల విషయాలు చెప్పడము జరిగింది. ఇప్పుడు శేషారెడ్డిగారు చెప్పినట్లు ఓంకార్ గారు తీర్మానం చేశారు గాని ప్రభుత్వం చేతలు చేస్తున్నది. ఈ తీర్మానము ద్వారా కొన్ని విషయాలు చెపుతూ మల్లు స్వరాజ్యం గారు, సూర్యావతి గారు చెప్పినవి వ్యక్తిగతంగా, స్థానికంగా ఆ ప్రాంతాలలో జరుగుతున్న విషయాలు దృష్టికి వచ్చినాయి. వాటి మీద చర్య తీసుకోడానికి యిది ఒక అవకాశము వచ్చినది. సిద్దయ్యగారు యింకా యితర మిత్రులు సలహాలు యిచ్చారు. వాటి నన్నిటిని దృష్టిలో పెట్టుకొని జరుగుతూ ఉండే కార్యక్రమాలలో లోపాలు ఉంటే సవరించుకోడానికి ఈ తీర్మానం మీద జరిగిన చర్చ ఉపయోగపడుతుందనే దానిలో అతిశయోక్తి లేదు. తమకు తెలుసు. ఈ సభకు కూడ తెలుసు. విఠల్ రెడ్డిగారు చెప్పారు, మొట్టమొదట లాండ్ రిఫారమ్స్‌లో కొన్ని లోపాలు ఉన్నాయి. స్థానికంగా ఉండే పెద్దభూస్వాములు దాచిపెట్టి అధికారులను మభ్యపెట్టి యిది చేస్తున్నారు. వీటిని వెలికితీసేదానికి మేము అందరము ప్రయత్నం చేస్తున్నాము అన్నారు. ఏ పార్టీ సభ్యుడు అయినా, ఎవరైనా, పార్టీ సభ్యుడు కాకపోయినా ఈ ప్రభుత్వ దృష్టికి లాండ్ రిఫారమ్స్‌లో జరిగినటువంటి అక్రమాలు తీసుకువస్తే యిప్పుడయినా కూడ వాటిని సరి చేస్తున్నాము. గత పర్యాయము నోటి మాటతో చెప్పినది శాసన సభ్యురాలు మల్లు స్వరాజ్యంగారు. నేను కలెక్టరుగారికి ఫోన్ చేసి దీని విషయం చర్య తీసుకోమన్నాను. ఇప్పుడు మరల అవి కాగితము రూపంలో యిచ్చారు. మార్క్సిస్టు పార్టీవారు కరపత్రం వేసినారు. ఈ భూములు ఉన్నాయని. మేము కలెక్టర్ గారికి పంపించాము ఆదేశాలు యిచ్చి సర్వే చేయించండి అని. వారు యిచ్చినదే కాదు. ఎవరు యిచ్చినది అయినా సరే దానిని గురించి చర్య తీసుకోడానికి ప్రభుత్వం ముందుకు వస్తున్నది. లాండ్ రిఫారమ్స్ తొందరగా పూర్తి చేసి లాండ్ రిఫారమ్స్ తొందరగా పూర్తి అయినాయని అనిపించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. తప్పులు జరిగితే గతంలో యిదే సభలో చెప్పాను. లాండ్ రిఫారమ్స్ సూ్యమోటోగా జరిగిన వాటిని కూడ కలెక్టరుగారు ఓపెన్ చేసి చర్య తీసుకోడానికి, వారిని పరిశీలించడానికి అవసరం అయితే చట్టాన్ని సవరించడానికి కూడ సిద్ధపడుతున్నాము అని చెప్పినారు, సంతోషపడ్డాం కాని ఏమి జరగలేదని విఠల్ రెడ్డిగారు చెప్పినారు. నేను యిక్కడే గత పర్యాయం కూడ సభలో చెప్పడం జరిగింది. విఠల్ రెడ్డి గారు జర్మనీకి పోయి ఉన్నారేమో నాకు తెలియదు గాని ఒక విషయం జరిగింది. మనం ఎమెండ్‌మెంట్స్ చేసిన తరువాత కంకరెన్స్ కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపినాము. ఇంకా రాలేదు. లాండ్ రిఫారమ్స్‌కు కేంద్రములో అనుకూలమైన ప్రభుత్వం వున్నది కాబట్టి త్వరగా కంకరెన్స్ తీసుకువచ్చి దానిని ప్రవేశపెట్టి ఈ సభద్వారా ఆమోదం చేయించి దానిలో ఉన్నలోపాలు సవరించ

డానికి సిద్ధంగా వున్నామని తమ ద్వారా ఈ సభకు, సభ ద్వారా దేశానికి తెలవదలచుకొన్నాను.

బ్యాంకులు జాతీయం చేశారు. వాటి ద్వారా న్యాయం జరగలేదని అన్నారు నేను చెప్తున్నాను. జరిగిన విషయాలు చూస్తే—ఇందిరాగాంధీ గారు ప్రవేశపెట్టిన ప్రొగ్రెసివ్ మెజర్ వల్ల బ్యాంక్ ఎలా ఉంటుందో చూడలేని వాడు కూడ ఈ రోజు బ్యాంక్ వెళ్ళి నాకు ఋణం యివ్వమని అడిగేటటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఎప్పుడైనా గొర్రెలకు బర్రెలకు గతంలో ఋణాలు సేకరించినటువంటిది తెలుసా? విఠల్ రెడ్డి గారికి తెలుసునేమోగాని నేను ఆయన కంటె చిన్నవాడిని నాకు తెలిసిన తరువాత లేదు. ఒక విధమైనటువంటి విప్లవం వున్నది. ఋణం తీసుకుంటాము గొర్రెనో, బర్రెనో తెచ్చుకుందాము, ప్రక్కన ఆదాయం పెంచుకుందాము అనేటటువంటి మాటగా వచ్చి తీసుకుంటున్నారు. ఆ విధంగా కొన్ని కోట్ల రూపాయలు ఈ రోజు ఋణాలు ఇస్తున్నారు. ఇంకా పెరగాలని ఈ ప్రభుత్వం అంటున్నది. గతంలో మాకు ఫిర్యాదులు వచ్చిన మాట నిజమే. గత రెండు సంవత్సరాలలో ఈ బ్యాంకుల వారి దృక్పథంలో మార్పు వచ్చినది. ఇందిరాగాంధి ప్రభుత్వం అక్కడ లేని తరువాత మార్పు వచ్చినదని, సామాన్య ప్రజలు ఫిర్యాదులు ఇచ్చిన మాట నిజమే. అది యదార్థం అని చెప్పలేను గాని యిక మీదట ఈ బ్యాంకుల విషయం చూచే ఉంటారు. వెంకటరామన్ గారు కేంద్ర ఆర్థిక మంత్రి ఈ బ్యాంకుల వారితో సమావేశం జరుపుతున్నారు. బీదలకు అందించేటటువంటి ఈ ఋణ సహాయము విషయంలో యింకా ఏమి చేయాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నది. దాని పర్యవసానంగా సామాన్య మానవుడికి అందించేటటువంటి ఈ ఋణాల పరపతి మార్గం సులభతరం చేస్తారని అనుకుంటున్నాము. గత పర్యాయం ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు మొరార్జీదేశాయ్‌గారు ప్రధాన మంత్రిగా వున్నప్పుడు డిఫరెన్షియల్ రేట్ ఆఫ్ యింటరెస్టుతో యిచ్చేటటువంటి పర్సంటేజ్ పెంచండి. ఆ విధంగా సామాన్య మానవుడికి సహాయం చేసేది యింకా వీలు అవుతుంది, డిఫరెన్షియల్ రేట్‌తో యింకా రెండు పర్సెంట్, మూడు పర్సంట్ చేయండని మనవి చేయడం జరిగింది. అదే స్టాండ్ మీద డిఫరెన్షియల్ రేట్‌తో యిచ్చేటటువంటి పర్సంటేజ్ ఎక్కువ చేయాలనే తత్వంతో సాధిస్తామని కూడ మనవి చేస్తున్నాను. తద్వారా బ్యాంకుల పరపతి సామాన్య మానవునికు అందేటట్లుగా ఉంటుందని మనవి చేస్తున్నాను. లాండ్ రిఫారమ్స్‌లో గతంలో కూడ చెప్పడము జరిగింది. సుమారు 6 లక్షల ఎకరాల వరకు లిటిగేషన్‌లో వున్నది. హైకోర్టును కూడ అడగడం జరిగింది. చర్య తీసుకొని ప్రత్యేకంగా కొంతమంది జడ్జిలను పెట్టి ఈ కేసులన్నీ ప్రాసెస్ చేయండి అని అడగడం జరిగింది. ట్రిబ్యునల్స్‌లో మార్పులు చేయడము జరిగింది, కలెక్టర్స్‌కు ఆదేశాలు యివ్వడము జరిగింది. కొన్ని లిటిగేషన్స్ ఉన్నాయి. వాటిని కూడ పరిష్కారము చేయగలము అనే నమ్మకము ఈ ప్రభుత్వానికి వున్నది.

అగ్రికల్చర్ లేబరర్స్ యొక్క వేజెస్ గురించి చెప్పడము జరిగింది. 1979 లోనే మినిమమ్ వేజెస్ అడ్వయిజరీ బోర్డు ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యా రైతుకు వచ్చే ఆదాయం, ఖర్చులు చూసి అగ్రికల్చర్ లేబర్‌కు యిచ్చే వేజెస్ రివైజ్ చేసే దానికి నోటిఫై చేశారు. దానినుండి రిపోర్టు రాగానే త్వరలోనే కొన్ని నెలలలోనే దీనిని రివైజ్ చేసే దానికి చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. నా స్వానుభవంతో చెపుతున్నాను. గతంలో కాబినెట్‌లో ఒక మంత్రిగారు నెల్లూరు జిల్లాకు వచ్చినప్పుడు అక్కడ ఈకూలి సమస్య వచ్చినప్పుడు మినిమమ్ వేజ్ కంటె ఎక్కువ యిస్తున్నారనే పరిస్థితులు ఉన్నాయి. మినిమమ్ వేజ్ కంటె ఒకటిన్నర రెట్లు యిస్తున్నారని అగ్రికల్చర్ బోర్డు చెప్పినారు. జనార్దనరెడ్డిగారు చెప్పినారు. రైతులు తగ్గినారు. లేబరర్ ఎక్కువైనారు అని. లేబరర్ ఆదాయం ఎక్కువ అవుతున్న దానివల్ల, లేబర్ యొక్క పర్ డే యిన్‌కమ్ ఎక్కువ అవుతున్నందువల్ల చిన్న చిన్న రైతులు కూలికి పనులకు వెడుతున్నారు. కూలి చిక్కనప్పుడు వెస్ట్ బెంగాల్‌లో ఉన్న తీరులో యివ్వమని స్వరాజ్యంగారు చెప్పినారు. దాని సమాధానంగా సమ్మయ్యగారు సలహా యిచ్చారు. ఊరికే పని లేకుండా ఏదో ఒక భృతి యిచ్చే పద్ధతి ఈ ప్రభుత్వము ప్రోత్సహించదు. చదువుకొన్న వారికి నిరుద్యోగ భృతి యివ్వాలని అనుకొన్నప్పుడు ఈ ప్రభుత్వము వారు వారికి ఆ డబ్బుతో పని నేర్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్లు చేయడానికి ప్రయత్నము చేస్తాము గాని శాశ్వతంగా అట్లాగే ఆ భృతి ద్వారా గడుపుకొనే పద్ధతిగా చేయాలి అనే మాటగా ఈ ప్రభుత్వము ఆలోచించలేదు. వ్యవసాయ కూలీలకు కూడా పని ఉండాలి. అవసరమైతే మరొక చోటికి ట్రాన్స్‌పోర్టుచేసి వారికి బ్రతుకు తెరువు చూపించాలే కాని 1-30 p.m.
ఊరికే కూర్చోబెట్టి ఇవ్వడం మంచిది కాదు. వ్యవసాయ కూలీల గురించి వారి శ్రేయస్సు గురించి బెంగాలు ప్రభుత్వం కాని మరే రాష్ట్ర ప్రభుత్వం కాని ఈ ప్రభుత్వానికి ఆదర్శప్రాయంగా ఉంటుందని నేను అనుకోవడం లేదు. వ్యవసాయ కూలీలకు సహాయం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. మరొక ప్రభుత్వం మాకు ఆదర్శప్రాయంగా ఉంటుందని మేము ఒప్పుకోలేకుండా ఉన్నాము. ఎక్కడైనా వ్యవసాయ కూలీలు పని లేకుండా ఉంటే సాధ్యమైనంతవరకు వారికి పని చూపించడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఈ రోజున రాష్ట్రంలో లేబరుకు తగినంత పని ఉంది. ప్రభుత్వం కల్పించే పని రైతులు కల్పించే పని మొత్తం లేబరుకు తగినంత పని ఉంది. ఎక్కడైనా లోపాలు జరిగితే, మినిమం వేజెస్ ఇంప్లిమెంటు కాకుండా ఉంటే ప్రభుత్వం చర్య తీసుకోడానికి అనేక మంది అధికారులకు పవర్సు ఇచ్చింది, లేబరు ఇనస్పెక్టర్లే కాకుండా సమితులలోని ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు, రివెన్యూ ఇన్‌స్పెక్టర్లు కూడా ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫీసర్లుగా పని చేయడానికి వీలుంది, ఇక గృహాల సమస్య గురించి చెప్పారు. నా మిత్రుడు రంగారావుగారు ఈ సభలో పదేపదే చెబుతున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి. రకరకాల పథకాలున్నాయి. తూర్పు జర్మనీ గురించి విఠల్‌రెడ్డిగారు చెప్పారు. సమస్య, సమాధానం కూడా ఆయనే చెప్పారు, పొరుగింటి పుల్లకూర రుచి అనే సామెత

మనకు ఉంది రష్యా డిప్యూటీ ప్రైం మినిస్టర్‌గారు వచ్చి మనం చేస్తున్న కార్యక్రమాలను పొగడి వెళ్ళారు. విఠల్‌రెడ్డిగారు జర్మనీని పొగడుతున్నారు

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :—వారు సమస్యలను ఎట్లా పరిష్కారం చేసుకున్నారో, మనం ఎట్లా చేసుకుంటున్నామో చెప్పాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—మన సమస్య వేరు, వారి సమస్య వేరు మన పద్ధతి వేరు, వారి పద్ధతి వేరు మరొక దేశంతో పోల్చుకోకుండా మనం ఎంత వరకు పరిష్కారం చేసుకుంటున్నాం అనేది చూడాలి. అట్లా చూసినప్పుడు మనం న్యాయం చేస్తున్నాం అనుకోడానికి ఆస్కారం ఉంది. ఈ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇళ్లు కట్టించాలనే నిర్ణయం తీసుకున్నది. అందరిని హడ్కో కింద తీసుకవచ్చి మిద్దెలు కట్టిస్తామని కాదు. స్వల్ప ఆదాయం వారికి సంబంధించి వారు తిరిగి చెల్లించే పద్ధతిలో ఒక పథకం. మరొకటి తుఫానువల్ల నష్టపడిన లక్షలాది నిరాశ్రయులైన వారికి సంబంధించినది వారు తిరిగి చెల్లించే స్థితిలో లేరు కనుక ప్రభుత్వమే పూర్తిగా దఫాలవారీగా కట్టే పథకం. ఆప్‌లాండ్ ఏరియాలో మరొక పథకం—వారు ఇండ్లు కట్టుకునే వసతి, రోడ్లు, త్రాగడానికి నీరు, విద్యుచ్ఛక్తి సౌకర్యం ఏర్పాటుచేసి రు. 200 ల నగదు రు. 200 లు ఆహార ధాన్యాలు ఇస్తే చక్కటి ఇండ్లు కట్టుకుంటారు. కొన్ని జిల్లాలలో రు. 400 ల ఇండ్లు చక్కగా కట్టుకున్నవి ఉన్నాయి ఎంతకాలం ఉంటాయంటే ఈ స్కీము పూర్తికావడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఇంతకుముందుండే పరిస్థితి కన్న కొన్ని సివిక్ ఎమినిటీస్‌తో ఏర్పాటైన ఇండ్లు. ఇంతకుముందుకంటే మార్పు వచ్చింది. భవిష్యత్తులో మరికొంత ముందుకు పోతాము. అందరికి మిద్దెలు కడతాము, అన్ని సమస్యలు అందరికి ఒకేసారి పరిష్కారం చేస్తామని అనుకోవడం పొరపాటు. రు. 400 ల పైన కొంత వేసుకంటే ఇంకా మంచిది కట్టుకోవచ్చు. అట్లా చేసిన సందర్భాలున్నాయి. ఈ విధంగా రైతు కూలీ సమస్యను ఇండ్ల సమస్యను పరిష్కారం చేసుకుంటూ ముందుకు పోతున్నాము. సిద్దయ్యగారు, సూర్యావతిగారు చెప్పారు హరిజనవాడ అని పిలుస్తున్నారని. తయ్యారు హరిజనవాడ అంటున్నారని ఆయనే పిలుస్తున్నారు. ఆయన పిలుస్తుంటే హరిజనవాడ ఐనది, పిలవకుంటే పోయె. అదంతా గ్రామం. దానికి వేరే పేరు ఎందుకు ? అనాదిగా హరిజనవాడ అంటున్నందువల్ల ఇప్పుడు కూడా అంటున్నారేమో. ప్రభుత్వం వేరే హరిజనవాడ అని గుర్తించలేదు. గ్రామానికి దూరంగా పెడుతున్నారనే మాట చెప్పారు. హరిజనులు ఎక్కడ కావాలి అనుకుంటే అక్కడే ప్రాధాన్యత ఇవ్వాలి. సాధ్యమైనంతవరకు ఊరిలోనే పెట్టారు. కొన్ని చోట్ల గ్రామంతో కలిసిపోయిన సందర్భాలున్నాయి. కొన్ని చోట్ల లేకపోవచ్చు. అక్కడ మార్పుతెచ్చి, సాంఘికంగా ఆర్థికంగా చేయూత నిచ్చి పైకి తీసుకువచ్చిననాడు హరిజనవాడ అన్నప్పటికి ఇబ్బంది ఏమిటి ? కొంత

మంది హరిజనులమని పిలిపించుకోడానికి తాపత్రయపడుతున్నారు ఇప్పుడు. ఈ మార్పులు గమనించాలని కోరుతున్నాను.

శ్రీ జి. ధన సూర్యావతి :— ఘంటసాలలో 20 సంవత్సరాలుగా నన్ను ప్రాణాలు తీస్తున్నారు. హరిజనుల ఇండ్లకు సంబంధించి భూస్వాములు స్టే తెచ్చారు. దానిపై చర్య తీసుకుని వారికి ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :— ప్రభుత్వం ఇచ్చిన స్టే అయితే మేము పరిశీలించి వెకేట్ చేయిస్తాను. హైకోర్టు ఇచ్చిన స్టే అయితే లాయరు ద్వారా వేయించవలసి ఉంటుంది. కొరటాల సత్యనారాయణ లాండ్ గ్రాబ్ మూవ్ మెంట్ గురించి మాట్లాడారు. ప్రభుత్వం సర్వ చర్యలు తీసుకుని, కమ్యూనిస్టు అని కాని కమ్యూనిస్టు కాదని కాని ఎటువంటి భేదం పెట్టుకోకుండా, ప్రభుత్వమే సంస్కరణ తేవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పుడు సహకరించండి. అట్లా కాకుండా అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి ఆక్రమించుకోండి అని చెప్పి శాంతి భద్రత సమస్య సృష్టించి పేదలను జైళ్ళపాలు చేయడం, పోలీసు చర్యలకు గురి చేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. సత్యనారాయణగారు ఈ విషయమై చెప్పారు కనుక చెప్పవలసి వచ్చింది. కౌలుదారులను తరిమివేస్తున్నారని చెప్పారు గతంలో చేసిన కౌలుదారీచట్టం ఇంతవరకు నోటిఫై చేయలేదు. భూ సంస్కరణలైన తరువాత నోటిఫై చేస్తే బాగుంటుందని అనుకున్నాము. కాని ఇప్పుడే నోటిఫై చేసి అమలు చేయాలనే ఉద్దేశంతో కేబినెటు నిర్ణయం తీసుకోబడుతుందని మనవిచేస్తున్నాను. సభ్యులు చెప్పిన విషయాలపై ప్రభుత్వ దృక్పథం మనవి చేశాను. తీర్మాన రూపంగా వారు చెబుతుంటే చేతలరూపంగా చేయాలని మేము అనుకుంటున్నాం. అదే మా ప్రభుత్వ ధ్యేయంగా ఉందని మనవిచేస్తూ ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకుని ప్రభుత్వానికి తోడ్పడాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, చాలమంది గౌరవ సభ్యులు ఉభయ పక్షాలనుంచి మాట్లాడినారు. అత్యధికభాగము సభ్యులు బలపరుస్తూ మాట్లాడినందుకు వారికి నా ధన్యవాదాలు. ఒక గౌరవ సభ్యుడు ఇది రాజకీయ స్టంట్ అన్నారు. మరొకరు భూసంస్కరణల సమస్యను తిరిగి లేవనెత్తితే గ్రామాలలో వర్గకలహాలకు దారితీస్తుంది అన్నారు. మా ప్రభుత్వం చేస్తున్నపుడు ఈ తీర్మానము అవసరం ఏమిటి అన్నారు. ఏమన్నా వాస్తవాన్ని యిక్కడ గుర్తించవలసి వుంటుంది. గౌరవనీయులైన మంత్రిగారు చెప్పినతరువాత ఇంకా ఈ సమస్య ప్రాధాన్యతను చెప్పవలసివుంటున్నది వ్యవసాయ కార్మికులు ఎవరు అనేది స్పష్టత వుండాలి. ఒక నిర్దిష్టమైన నిర్వచనము వుంది. భూమి కాని ఇతర ఉపాధి సాధనాలు కాని లేకుండా తన రెక్కలను అమ్ముకొని తన కాళ్ళమీద నిలబడుతూ బ్రతికేవారు వ్యవసాయ కార్మికులు. కొద్దో, గొప్పో భూమి వున్నప్పటికి దానిపైన వచ్చే ఆదాయము తో వారి పోషణ జరగదు. ఎక్కువభాగము కూలి చేసుకొంటూ దీనిపైన ఆధారపడుతూ వుంటారు, ఆ రకముగా భూమిపైన వచ్చే 1-40 p.m.

ఆదాయముకన్నా తన రెక్కల అమ్ముకొని సంపాదించుకొనే ఆదాయం ఎక్కువగా వున్నపుడుకూడ వ్యవసాయ కూలీల లెక్కలోకి వస్తారు. దీనిని దృష్టిలో వుంచుకొని చూసినపుడు వీరి సంఖ్య గ్రామాలలో ఎక్కువ వుంది అని చెప్పాము. ఇందులో హరిజనులు, గిరిజనులు వున్నారు అని మనవిచేశాను. మనదేశ సాంప్రదాయాలననుసరించి పద్ధతులు వున్నాయి అన్నారు. మన సాంప్రదాయము ఏమిటి ? కూడు లేకున్నా, వుండడానికి వసతిలేకున్నా ఊరికే పడివుండడమా ? కట్టుకోడానికి గుడ్డలేకున్నా పడివుండడమా ? ఎండకు ఎండుతూ, వానకుతడుస్తూ వుండడమేనా మన సాంప్రదాయము ? అనేక అవమానాలను పెత్తందారులు భూస్వాములు పెడుతూవుంటే సహిస్తూ పడివుండడమేనా ? అదేననుక సాంప్రదాయమైతే అది సాంప్రదాయమనిపించుకోదు. బానిసత్వము అవుతుంది. నాగరికత గల ప్రభుత్వానికి సిగ్గుచేటు. 30 సంవత్సరాల కాంగ్రెస్ పాలన తరువాత ఈ రోజు వరకు గ్రామీణ ప్రజల పేదరికము పోలేదు. అస్పృశ్యత ఎక్కువ అయినది. వీటిని పరిష్కరించములో ఈ ప్రభుత్వాలు విఫలత చెందాయి అనేదానికి నిదర్శనము అని మనవిచేస్తున్నాను. భూసంస్కరణల చట్టము చూద్దాము. భూస్వాములు సీలింగ్ చట్టాన్ని అతిక్రమించి భూములను దాచుకొన్నారని ఏ లెక్క యిచ్చామో అది అక్రమమని మంత్రిగారు అంటున్నారు. అది వారి దృష్టిలో అక్రమము. వారంతా కలిసి కావాలని చేస్తున్నారు తహాశీల్దారు దగ్గరనుంచి కలెక్టరు వరకు అధికారులను కూడకట్టుకొని రెవిన్యూ రికార్డులను మార్పించుకొని వేల ఎకరాలు వున్నవారు 25 ఎకరాలు కూడ లేకుండా తమ పేర్లను నమోదు చేసుకొని బయటపడుతూ వున్నారు. వరంగల్లు జిల్లా మహబూబాబాదు తాలూకా మరిపెడ గ్రామములోని సర్వే నెంబర్లు యిచ్చి 1120 ఎకరాలను ట్రాన్సఫర్ చేయించుకొన్నారని చెప్పాను.

శ్రీ పి. వెంకటరావు:— భూసంస్కరణల చట్టము వచ్చింది. భూస్వాములతో ప్రభుత్వాధికారులు మిలాఖత్ అయి దీనిని డిఫీట్ చేశారని వారి ఆరోపణ. భూసంస్కరణల చట్టము 1972లో వచ్చింది. 1980లో వున్నాము. ఇది అమలు జరుపుతున్నపుడు సి.పి ఐ. వారుగాని, సి.పి.ఐ.(యం.) వారు గాని ఫలానా చోట ఈ విధంగా జరుగుతోంది, ఫలానా వాడు ఈ విధంగా తప్పించుకొంటున్నారు అని ఒక్క కేసు అయినా తీసుకువచ్చి ప్రభుత్వం ముందు పెట్టారా? వారి పార్టీ వారు ఎక్కడైనా లోయరు లెవెల్ పెట్టారా?

శ్రీ యం. ఓంకార్:— రాష్ట్ర వ్యాప్తంగా క్రింది నుంచి మీది వరకు రిప్రజెంట్ చేయడమే కాదు. అడుగడుగునా ఎదిరించడం మూలముగా పోలీసులు గూండాలను కలిపి మా మీదకు తోలి కొట్టించడం, చంపించడం, కేసులు పెట్టడం జరుగుతున్నది. 1, 2 గ్రామాలలో పెట్టాము. ఎక్కడా ఎటువంటి మినహాయింపు లేదు.

శ్రీ సిహెచ్. విఠలరెడ్డి:— సి.పి.ఐ. కాని సి పి.ఐ యం. కాని భూసంస్కరణల చట్టము అమలులో జరుగుతున్న లోపాలను, జరుగుతున్న అన్యాక్రాంతాలను

ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారా అని వెంకటరావుగారు అన్నారు. నా నరసాపురం నియోజకవర్గములో 50 మంది భూస్వాములు అన్యాక్రాంతము చేసినట్లు, పిల్లలకు 10 సంవత్సరాలు వుంటే 20 సంవత్సరాల వయస్సు వున్నట్లు వేసిన కేసులను పట్టించిన రికార్డు కలెక్టరు దగ్గర వుంది. ఇప్పటికి విచారణ లేదు. ఆ 50 మంది భూస్వాముల పేర్లు ఒక గంట టైము యిస్తే చెబుతాను.

శ్రీ యం. ఓంకార్ :— మా జీవితమంతా అక్రమముగా సీలింగ్ చట్టాన్ని ధిక్కరించి దాచుకొన్న భూములను బయట పెట్టడములోనే జరిగింది. ప్రయత్నాలు జరిగాయి. ఫలితము భూస్వాములకు వస్తున్నది. భూసంస్కరణల చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు జరిపే ఉద్దేశ్యమే ఈ ప్రభుత్వానికి వుంటే అన్ని రాజకీయ పార్టీలతో కూడిన అఖిల పక్ష కమిటీలను తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఏర్పాటుచేయాలి. వాటికి స్టాట్యుటరీ పవర్స్ యివ్వాలి. ఏ భూస్వామి ఈ సీలింగ్ చట్టము వచ్చిన తరువాత నుంచి ఏ రకంగా భూములను అన్యాక్రాంతము, బినామీ ట్రాన్సఫర్స్ చేశారో అక్రమముగా అమ్ముకొన్నారో బయటపెట్టడానికి పవర్స్ యివ్వండి. తరువాత ఆ భూములను తీసి పంచే అధికారం ప్రభుత్వానికి వుంటుంది, బయటపెట్టడానికి పవర్స్ యివ్వాలి. ఇప్పటికైనా దానికి సిద్ధపడతారా? అది కానంతవరకు వారు చెప్పేది బూటకం, దగా తప్ప యింకేమీ కాదు. లాండ్ అసైన్‌మెంట్ కమిటీలు వున్నాయి కదా అంటున్నారు, అవి నామకేవాస్తే. వాటికి అధికారాలు లేవు. వాటిని ఖాతరు చేసే వారు లేరు. అవి భూస్వాములను బలపరచడానికి అనువైన కమిటీలు తప్ప వాటిని అఖిలపక్ష కమిటీలు అని అనడానికి వీలులేదు. రాష్ట్రములో మొట్టమొదటిసారిగా ధైర్యము చేసి వ్యవసాయ కార్మికులు, పేదలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఇదిగో ఈ భూమిని సీలింగ్ చట్టము ప్రకారం పేదవారికి పంచాలి, భూస్వామి దాచుకున్నారని తుపాకి కాల్పులను కూడ లెక్క చేయకుండా నిలబడినందుకు మా పార్టీ గర్విస్తున్నది. వారికి ధన్యవాదాలు తెలుపడానికి బదులు పోలీసుల చేత కాల్పించారు. తుపాకీ కాల్పులకు బలి చేయడమే కాకుండా రాష్ట్రములో 6 వేల మందిపైన వివిధరకాలైన అక్రమమైన కేసులు మిగులు భూములలో జెండా పాతినందుకు, యిళ్ళస్థలాలకోసము భూములలో జెండా పాతినందుకు కేసులను పెట్టారు. వాటిని ఉపసంహరించాలి. ప్రభుత్వ భూముల విషయంలో లావూనీ పట్టాలు చేశారు. పట్టా ఫారమ్ పేదల చేతిలో భూస్వాముల చేతుల్లోను వున్నాయి. భూస్వాములు ఆ భూములను అమ్ముకొంటున్నారు కూడ. అనేక సార్లు పట్టా ఫారమ్స్ ఇక్కడ పెట్టాను. వెంగళరావుగారి ప్రభుత్వం అట్లాగే గడిచి పోయింది. చెన్నారెడ్డిగారి ప్రభుత్వం నడుస్తున్నది. భూస్వాముల జోలికి పోవడానికి ఏ కలెక్టరుకు, ఏ తహశీలుదారుకు దమ్ములు లేవు. ఎవరైనా ధైర్యము చేస్తే 24 గంటలలో ట్రాన్సఫర్ కావడం జరుగుతుంది. లేక జీతము కట్ కావడమో, లేక ఉద్యోగమునుంచి డిస్మిస్ కావడమో జరుగుతుంది. వారికి అనుకూలమైనవారిని వేయడం జరుగుతూవుంటుంది. ఉదాహరణకు మహబూబాబాద్ తాలూకా జన్నారెడ్డిగూడెంకు చెందిన భూస్వామి రెడ్యాల, కంచాలపల్లె,

తాళ్ళపూసపల్లిలోని 6 వేల ఎకరాల రిజర్వు ఫారెస్టు భూమిని ఆక్రమించారు. లక్షల రూపాయల కలపను అమ్ముకొన్నారు. 6 వేల ఎకరాల భూమిని మార్కెట్టురేటుకు అమ్ముకొన్నారు. తరువాత వాటికి లావుణీ పట్టాలు చేశారు. ఇవి ఫారెస్టు డిపార్టుమెంటు ఏమీ పట్టించుకొనలేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వున్నట్లయితే అఖిలపక్ష కమిటీలను వేయాలి. దానిద్వారా వాటన్నింటిని బయటకుతీయవచ్చు. అప్పుడు సహకరిస్తారా లేదా తెలుస్తుంది. చిత్తశుద్ధి వుందా లేదా తెలుస్తుంది ఈ కరవుకాలంలో హరిజనులు, గిరిజనులు వరంగల్లుజిల్లాలోని నర్సంపేట తాలూకాలోని రామన్నపేట పాకాల చెరువుక్రింద లోతట్టు భూమిని సాగుచేసుకుంటున్నారు. చెరువులో పుష్కలంగా నీరు వున్నప్పటికీ వీరిపై కక్షకట్టి సాగు చేసుకోనివ్వకుండా ఎండబెట్టి నాశనం చేస్తున్నారు 144 వ సెక్షన్ పెట్టి నిషేధాజ్ఞలు జారీ చేస్తారా, చెరువులో పోలీస్ క్యాంప్ పెడతారా అని అడుగుతున్నాను నిజాం కాలంనుండి అక్కడ ఒక అనుభవం వుంది. చెరువు లోతట్టు భూములను ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పేదవారు సాగు చేసుకుని అనుభవించే హక్కు వారికి వుండేది. దానిని తరువాత తీసివేశారు. అది మంచిది కాదు కనుక ఆ పేదవారికి ఆ హక్కును పునరుద్ధరించాలని కోరుతున్నాను.

1-50 p.m. అట్లాగే వంకలకొలదీ అడవి బంజరులు పంచకుండా వున్నాయి, వాటిని పంచండి. అట్లాగే బాండెడ్ లేబర్ ఇంకా రాష్ట్రంలో వున్నారు. వారి సంగతి ఆలోచించండి. కట్టు బానిస వ్యతిరేక చట్టాన్ని సక్రమంగా, ఖచ్చితంగా అమలు చేయండి. అమలు జరపటానికి పూనుకున్న శంకరన్‌గారిని ట్రాన్స్‌ఫర్ చేశారు. పెద్ద పెద్ద భూస్వాములు వున్నచోట ఆ చట్టం అమలు కావడంలేదు. భూస్వాములు తమ పాలేర్లచేత బాండెడ్ లేబర్ అని దరఖాస్తులు పెట్టించి, ప్రభుత్వంనుండి వచ్చే డబ్బును తీసుకుని, ఆ డబ్బును తమ పాత బాకీలక్రింద తీసుకొని ఆ పాలేర్లను ఎప్పటిమాదిరి తమక్రింద బానిసలుగా వుంచుకుంటున్నారు. అందుకు అనేక ఉదాహరణలు చెప్పగలను. అస్పృశ్యతా నివారణ అన్నారు. ఎన్ని కేసులు పట్టుకన్నారని అడుగుతున్నాను. వరంగల్లు జిల్లాలో చాకలి మంగలి, ఇతర వెనుకబడిన వర్గాలనుండి వచ్చిన మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలమీద అస్పృశ్యతా కేసులు పెట్టి చంపుతున్నారు. అస్పృశ్యతను పాటిస్తున్న భూస్వాములను పట్టకోకుండా వీరిపై రాజకీయ కక్ష సాధిస్తున్నారు. హరిజనుల పిల్లలను పెళ్ళి చేసుకోవాలని రాత్రింబవళ్లు ప్రచారం చేస్తున్న మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలపై అస్పృశ్యతను పాటిస్తున్నారని కేసులు పెడుతున్నారు. ఇక కూలి రేటు చూస్తే కనీస వేతనాలచట్టం కొన్నిచోట్ల అమలులో వుంది. ఆ చట్టం లోప భూయిష్టంగా వుంది కనుక దానిని సవరించండి అని అడుగుతున్నాము, త్వరగా చేయండని కోరుతున్నాము, కలెక్టరుకు, డెప్యూటీ కలెక్టరుకు, తహసిల్దారుకు, బి. డి. ఒ. కు అధికారాలు వున్నాయని చెబుతున్నారు కాని గత పది సంవత్సరాలలో ఎక్కడైనా ఒక్క అధికారి ఈ చట్టాన్ని అమలు జరిపాడా, తన అధికారాన్ని ఉపయోగించాడా అని అడుగుతున్నాను. అలాంటిది

ఏదైనా రాష్ట్రం మొత్తంమీద ఒక్కటి వున్నా చూపండని ఛాలెంజి చేస్తున్నాను. వరంగల్లు జిల్లా పరిషత్ ఎడ్వైజరీ కమిటీలో కరపత్రాలు వేయండి అని కలెక్టరుకు చెప్పాను. అయినా ఇంతవరకూ వేయలేదు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయించటానికి లేబర్ డిపార్టుమెంటునుండి ఒక లేబర్ ఆఫీసరును వేయండిఅనిచెప్పాము. ఇప్పటికైనా వేస్తారాఅనిఅడుగుతున్నాను. కంజమ్షన్ లోన్స్ అని ఎమర్జన్సీలో ఒక స్కీము తీసుకువచ్చారు. హరిజన, వ్యవసాయ కార్మికునికి వంద రూపాయల చొప్పున ఇస్తామని చెప్పారు. ఈ రోజు వరకూ ఎవరికీఇవ్వలేదు. గ్రామీణ రుణ నివారణచట్టంచేశారు. అది నామ్కేవాస్తే తప్ప ఆచరణలో లేదు మా ప్రాంతంలో వేడునాగు, సరినాగు అంటారు. 50 పర్సెంటు.100 పర్సెంటు వడ్డీరేటుమాదిరిగా ఇవ్వాలి. అంటే ఒకబస్తా తెచ్చుకుంటే కళ్లంలో పంట పండించిన తరువాత ఆ బస్తాకు బస్తాన్నర కాని, రెండు బస్తాలు కాని ఇవ్వాలి, ఇది ఈ రోజు అమలులో వున్న పద్ధతి. అట్లాగే, నూటికి నెలకు అయిదు రూపాయలనుండి పదిరూపాయలవరకూ కూడా రూపాయలు తీసుకున్నప్పుడు వడ్డీ రేటు వుంది. ఇదివరకు ధర్మవడ్డీ రూపాయి వుంటే ఇప్పుడు మూడు రూపాయలు అయినది. రైతులను ఋణ బాధ నుండి విముక్తి కలిగించాలి. ఇక, ఇండ్ల విషయం చూస్తే 400 రూపాయలకు బ్రహ్మాండంగా ఇళ్లు కట్టుకున్నారన్నారు. ఆవిధంగా మంత్రిగారు సంబర పడితే వారిని పడనివ్వండి. వారికి సరిపోయే ఇళ్ళు కట్టించండి, 90 పర్సెంటు నుంచి ఇంకా గృహావసతి లేక ఇబ్బందిపడుతున్నారు. ఇండ్ల స్థలాల విషయం చూస్తే 7, 8 సంవత్సరాల క్రితం ఎక్వైర్ చేసిన భూములను ఇంతవరకూ పే చేసే స్థితిలో ప్రభుత్వం లేదు కంబర్సమ్ ప్రొసీజర్ తీసేసి కలెక్టరుకు, సబ్ కలెక్టరుకు, డెప్యూటి కలెక్టరుకు. తహసిల్దారుకు అధికారాలు ఇవ్వండి, స్పాట్ కు వెళ్ళి ధనవంతుల స్థలం సెలక్టు చేసి ఇండ్లకు అనుకూలంగా వుంటే దానికి అక్కడి కక్కడే మార్కెట్ రేటు నిర్ణయించి పే చేసే అధికారం ఇవ్వండి. నిరుద్యోగులకు ఉద్యోగాలు చూపండి అని మేము కోరుతున్నాము. పని చూపవలసిన బాధ్యత మీ మీద వుంది. మన రాజ్యాంగ చట్టము ఆదేశిక సూత్రాల్లో వుంది. Right to work. You have to provide. It is your responsibility. When they are not provided with sufficient employment, it is the bounded duty of the Government to see that they must be alive and they should not die. We are demanding that each family must be provided with one rupee in cash and one k.g. of rice in kind at least. It is a minimum demand. ఈ రోజు గ్రామాలలో పనులు బ్రహ్మాండంగా దొరుకుతున్నాయని చెప్పారు. డెల్టా ఏరియాలలో, పండ్లతోటలు వున్న ప్రదేశాల సంగతి నేను చెప్పలేను కాని ఆంధ్రరాష్ట్రంలో నూటికి 80 మందిని సంవత్సరంలో నాలుగు నెలలు మాత్రమే పని దొరుకుతున్నది. మిగిలిన 8 నెలలు ఈ నాలుగు నెలల్లో సంపాదించినదే తింటూ గడుపుతున్నారు. 8 నెలలూ ఖాళీగా వుండే పరిస్థితి వుంటున్నది. వారికి వృత్తి కల్పించటానికి మేము అనేక సూచనలు చేశాము. అగ్రో బేస్డు ఇండస్ట్రీస్ డెవలప్ చేయండి. ఫారెస్టు బేస్డు ఇండస్ట్రీస్ డెవలప్ చేయండి. ఏజన్సీ ఏరియాలో, ఫారెస్టు ఏరియాలో తునికాకు వుంది.

అదంతా గుత్తేదార్లకు ఇస్తున్నారు. ఎస్టిమేట్స్ కమిటి తీర్మానం చేసిన ప్రకారం వంద ఆకులు గల కట్టకు 10 పైసలు ఇవ్వాలి అంటే దానిని ఎందుకు అమలు చేయరు? తునికాకు వున్న చోట బీడి పరిశ్రమను ఎందుకు అభివృద్ధి చేయరు? అక్కడ దొరికే కలపను ఉపయోగించే కలపకు సంబంధించిన పరిశ్రమను ఎందుకు అభివృద్ధి చేయరు? అడవి సంపదలు అనేక రకాలుగా వున్నాయి. వాటిని వినియోగించుకోవచ్చు ఖనిజ సంపద వుంది. దానిని వినియోగించవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే వ్యవసాయ కార్మికులకు, హరిజనులకు వ్యతిరేకమైన వైఖరి ప్రభుత్వం తీసుకున్నది. భూస్వాములకు, ధనవంతులకు, దోపిడిదార్లకు అనుకూలమైన వైఖరిని అవలంబిస్తున్నది. దానిని కప్పిపుచ్చుకోటానికి తేనే పూసిన కత్తిలా తీయనిమాటలు చెబుతున్నది. అధికారంచేతిలో వుంది కదా అని పోలీసులను, గుండాలను ఉపయోగించుకుంటున్నారు. అది ఎంతో కాలం సాగదు. వ్యక్తులు, పదవులు శాశ్వతం కావు. ప్రజలు, ప్రజా ఉద్యమాలు, చరిత్ర శాశ్వతము. ప్రజలు ఈ నాడు మీకు లొంగినట్లు వున్నా ఇంకొనాడు తలెత్తుతారు. మీ వాడు, మా వాడు అని కాదు. ఆకలిమంటకు కుల మత భేదాలు లేవు. అందరూ ఒకటౌతారు. ఇది మీ పాలసీకి అనుగుణంగా వుందని మీరు అనుకొంటే దీనిని అంగీకరిస్తే ఆ గౌరవం మీకే దక్కుతుంది కనుక ఈ తీర్మానాన్ని అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

2-00 p. m. శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :— అధ్యక్షా, నేను తిరిగి చెప్పవలసిన అవసరం లేదు. కాని ఓంకార్ గారు తమ మామూలు భాషలో ఈ ప్రభుత్వం చేసే మంచి పనులను కండ్లు వుండి కూడ చూడలేకపోతున్నారనేది బాధ. పలుమార్లు ప్రజలు ప్రజలు అన్నారు, ఈ తీర్మానాన్ని ఆమోదిస్తే ప్రజల బాధలు పోతాయా? తీర్మానాల ఆమోదముతో జరగదు. మేము కార్యక్రమాలు చేసి చూపిస్తాము. ప్రజలు ప్రజలు అంటున్నారు ప్రజలు ఎవరి వైపు వున్నారో గత ఎన్నికలలో చూపినారు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— మీ వెనుకాల మెజారిటీ ఓటర్లు లేరు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— ప్రజలు ఎవరి వెనుకాల వున్నారో అందరికి తెలుసు. మా వెనుకాల వున్నారు గాబట్టి మేము ప్రభుత్వములోకి రాగలిగాము. ఎప్పుడైనా అధికారులలో లంచగొండితనం వుందని చెప్పడం వారికి అలవాటు. ఏ కలక్టరు గాని ఏ అధికారి గాని ఏమి లంచగొండి తనం చేశారో ఒక్కటి చెప్పమనండి. ఎక్కడా జరగలేదు.

శ్రీ యం. ఓంకార్ :— నేను చెప్పడానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— ప్రజల కొరకు పని చేసే అధికారులను మేము ప్రోత్సహిస్తాము. ప్రజలకొరకు పని చేస్తున్న సమయములో ఎక్కడైనా తప్పు చేసినా గో ఎహెడ్, అని అంటాము. అట్లాంటి వారి మీద లేనిపోని అభాండాలు వేసినా నేను అంగీకరించను. ప్రజలకు సేవ చేసే పేదవారికి సహాయం చేసే

కలెక్టర్లను ప్రోత్సహించి రెండవసారి అక్కడికే పంపించిన సాదృశ్యాలు వున్నాయి అందువల్ల అట్లా చెప్పడం సరైనది కాదు. చెప్పేది చేస్తున్న ప్రభుత్వం యిది అని మనవి చేస్తున్నాను, ల్యాండు రిఫార్మ్సుకు సంబంధించి పోడగు వెంకటరావుగారు చెప్పింది వారు అపార్థం చేసుకున్నారు. యాక్టు ప్రకారం ట్రిబ్యునల్ వద్ద వున్నప్పుడు ఎవరైనా థర్డ్ పార్టీ వెళ్ళి ఫైలు చేయడానికి వుంది అన్నారు. అలా చేయలేదని వెంకటరావుగారు అన్నారు.

శ్రీ యం. ఓంకార్ :—చేశామని చెబుతున్నాను. అడిగితే దిక్కు లేదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ప్రభుత్వం వద్ద కాగితాలు ఇవ్వవచ్చు ల్యాండు ట్రిబ్యునల్ వద్దకు వెళ్ళి చేయడానికి వుంది. ఏదో సాంప్రదాయం అన్నారు. సమస్యల పరిష్కారానికి సాంప్రదాయాల అభ్యున్నతి వుంది. కాని ప్రజలను రెచ్చగొట్టి బజార్లోకి తెచ్చే సాంప్రదాయం లేదని మనవి చేస్తున్నాను. నేను చెప్పే సాంప్రదాయం సమస్యలను సమస్యలుగా చూచి పరిష్కారం చేసుకునే సాంప్రదాయం. ఓంకార్ గారి మాటల్లో జనాన్ని బజార్లోకి తెచ్చి పోలీసులతో లాఠిచార్జి చేయించే సాంప్రదాయం కాదు. అటువంటి సాంప్రదాయం మంచిది కాదని చెబుతున్నాను. సాంప్రదాయానికి ఒక తీరు వుందని చెబుతున్నాను శాంతియుతంగా పరిష్కారం చేసుకునేవాటి కొరకు నిలబడుతున్నాము. పలుమార్లు అఖిలపక్ష కమిటీలు అని అంటారు. ఇదేదో సర్వరోగ నివారిణి అనే విధంగా చెబుతారు. అఖిలపక్ష మీటింగుల సంగతి ఆ బెంగాల్లో చెప్పండి అక్కడ ఎన్ని అఖిలపక్ష కమిటీలను వేశారు. తుఫాను వచ్చినప్పుడు ఎట్లా వేశారో వెళ్ళి చూడండి. మా జాగారెడ్డిగారు వెళ్ళి చూచి వచ్చారు. మార్కిస్టు కార్యకర్తలు తప్ప మరొకరు ఎవరు రావడానికి లేదు అన్నారు. ఈ రోజు యిక్కడ ఎసైన్‌మెంటు కమిటీలలో అన్ని పార్టీలకు రిప్రజంటేషను యిచ్చాము. సైక్లోను వచ్చినప్పుడు అన్ని పార్టీల వారిని సంప్రదించాము. అటువంటి సాంప్రదాయం లేనటువంటి పార్టీ నాయకులు అఖిలపక్ష కమిటీలు అని రాజకీయ ప్రయోజనాల కొరకు చెబుతూవుంటారు.

శ్రీ యం. ఓంకార్ :—ఆంధ్ర రాష్ట్రం గురించి చెప్పండి.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—ఆంధ్ర రాష్ట్రం గురించే చెబుతున్నాను, మీరు బెంగాలు గురించి నీతులు చెబితే నేను చెబుతున్నాను. ఈ ప్రభుత్వం చేసిన సాదృశ్యాలు చాలా వున్నవి. వెస్ట్ బెంగాల్ ఆదర్శప్రాయంగా వుందని మీరు చెప్పారు. అందుకని ఇటువంటి సహృదయముతో కమిట్‌మెంటుతో పని చేసే యీ ప్రభుత్వాన్ని, కార్యక్రమాలను ప్రోత్సహించండి. తప్పులు వుంటే ఎత్తి చూపండి. తీర్మానం గురించి మనవి చేశాను. వారి తీర్మానంలో వుండే స్పిరిట్‌ను తు. చ. తప్పకుండా ఆచరిస్తాము ఆచరణలో లోపాలు వుంటే స్వపక్షీయులు అయినా చెప్పవచ్చు, మీరు అయినా చెప్పవచ్చు. దానికి స్వీకరిస్తాము. అందుకని యీ తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకోమని చెబుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—స్పిరిట్ ఏకీభవిస్తున్నామన్నారు. సంతోషం. కాకపోతే మాకు కావలసింది ఆచరణలో చూడాలన్నారు. ఆచరణలో మీకు యిచ్చిన కేసులు ఎన్నో వున్నవి. ఒక నెలలో వాటిని పరిష్కారం చేస్తారా? భూమికి సంబంధించిన కేసులను, రెండవది, యిండ్ల స్థలం కొరకు భూమి మీదకు జనం పోయినవాటికి సంబంధించి ఆరు వేల మంది మీద కేసులు వున్నవి. వాటిని ఉపసంహరించుకోవాలి. ఆ హామీ అయినా యిస్తారా?

శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి :— వయలెంట్ యాక్టివిటీస్‌తో కూడిన కేసులను విత్‌డ్రా చేసుకునేది లేదు పోతే వారు యిచ్చినటువంటి కేసులే కావు, చాలా మంది యిచ్చారు. మా పార్టీవారు ఇచ్చారు. వాటి అన్నింటిని పరిశీలించి చర్య తీసుకుంటాము.

శ్రీ యం. ఓంకార్ :—ఇద్దరి ముగ్గురి మీద అంటే వయలెంటు కేసులు అనవచ్చు. 6 వేల మంది వ్యవసాయ కార్మికుల మీద కేసులా?

చైర్మన్ :— మెరిట్స్‌ననుబట్టి చర్య తీసుకుంటారు.

శ్రీ యం. ఓంకార్ :—ఎవరి మీదనైనా ప్రత్యేకమైనటువంటి నిర్దుష్టమైనటువంటి ఆరోపణలు వుంటే అది వేరే సంగతి, ఇండ్లస్థలాలు ఆక్రమించారనే చట్టాలు ధిక్కరించారనే కేసులు - అవి ఉపసంహరించుకుంటారా? దానికి ఏస్యూరెన్స్ యిస్తారా? ఏ వ్యక్తి అయినా ప్రత్యేకంగా ఏదైనా చేస్తే దాని గురించి పరిశీలించవచ్చు. దీని గురించి అయినా హామీ యిస్తారా, స్పిరిట్‌తో ఏకీభవిస్తున్నామన్నారు.

శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి:—నేను మనవి చేశాను. మనకు సాంప్రదాయం వుంది. కాని ఏక్కడైనా వయలెంటు యాక్టివిటీస్ వున్నప్పుడు ఏమి చర్య తీసుకోవాలో నాకు తెలియదు. కాని తప్పకుండా చర్య తీసుకుంటాము. మీరు ఒక వైపు భూస్వాములను బలపరుస్తారు, మరో వైపు వద్దు అంటారు. అందుకని చిత్తశుద్ధితో పని చేస్తు ఈ ప్రభుత్వంతో సహకరించండి. జనతా పార్టీతో ఎందుకు సహకరిస్తున్నారు. జగజ్జీవన్‌రాం గారు కూడా జనతా పార్టీకి రాజీనామా యిచ్చారు. మీరు ఎందుకు వారితో చేతులు కలుపుతారు?

శ్రీ యం. ఓంకార్ :—వారు ఏ పార్టీలో చేరినా మాకు ఏమి సంబంధం లేదు. ఎవరు ముఖ్యమంత్రి అయితే మాకేమిటి, యింకొకటి అయితే మాకేమిటి? తీర్మానములో వున్న స్పిరిట్‌ను ఆమోదించామన్నారు. అలాంటప్పుడు కనీసం అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేయడములో అభ్యంతరం వుండకూడదు, కేసులు వుపసంహరించుకోవడములో అభ్యంతరం వుండకూడదు. అన్ని పార్టీల నాయకులను ప్రత్యేకంగా సమావేశపరిచి భూముల కేసులు ఏమి చేద్దాం అని పరిశీలన చేస్తామని హామీ యివ్వండి. అఖిలపక్ష కమిటీల విషయములో హామీ యివ్వండి. అన్ని పార్టీల నాయకులతో కూర్చుని యీ రెండు విషయాలమీద ఆలోచన చేస్తామని చెప్పమనండి. మంత్రిగారు ఏమంటారు? కల్లం కొట్టిన రాయిలాగా వుంటే ఎట్లా?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :—వయలెంటు యాక్టివిటీస్ ను ప్రోత్సహించేది లేదు. కేసులు విత్ డ్రా చేయము.

శ్రీ యం. ఓంకార్ —అంటే ప్రభుత్వం ప్రజావ్యతిరేక, దౌర్జన్య దుర్మార్గ కార్యక్రమాలను చేపట్టి పౌర వాక్కులను కాలరాస్తున్నది ఇంత కంటే ఏమీ లేదు. స్పిరిట్ తో ఏకీభవిస్తున్నామనే మాటలు కేవలం బూటకమని తెలుస్తున్నది.

Chairman:—Now I am putting the resolution along with the amendment moved by Sri Poola Subbaiah..…

శ్రీ యం. ఓంకార్ :—ఆ అమెండుమెంటు మేము అంగీకరించలేదు, అందులో మార్జినల్ ఫార్మర్సును కలుపుతున్నారు.

Chairman :–The question is :

"After the words 'Agricultural labohrers' in the first paragraph of the Resolution insert the words and the marginal farmer'.

The Amendment was negatived

(Pause)

The question is :

"This House recommends to the Government to take the following steps to improve the living conditions of the Agricultural Labouers who form 50% of the village population, most of whom consist of Harijans and Girijans who are living in miserably poor conditions :

(1) Land must be distributed to the poor by bringing about necessary amendments to the existing land ceiling Act which is proved to be useless in practice;

(2) Wages of Agricultural Labourers should be revised and implemented by taking the present prices into consideration ;

(3) Housing facilities must be provided quickly to the Agricultural Labourers by giving them loans without interest;

(4) Employment facilities must be provided to the Agricultural Labourers by advancing them loans without interest ;

(5) Agricultural Labourers must be provided with work or else they must be given one kilogram of Rice and an amount of Re. 1/- per day per family as famine allowance when there is no work".

Sri M. Omkar pressed for division and the House then divided)

Ayes : 6 Noes : 33

The Resolution was negatived·

2-15 p.m. Chairman:--The House now stands adjourned till 8-30 a.m. on Monday, the 10th March 1980,

(The House adjourned to meet again at 8-30 a.m. on Monday, the 10th March, 1980.